16-6Pg1exHMNWJQE.qxd:16-6Pg1exHMNWJQE.qxd 1/1/02 7:34 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
16-6-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 137 పేజీలు: 12 వెల: 8.00

ఇరాన్‌కు జి-7 కూటమి దేశాల హెచ్చరిక

కేంద్రంలోని ఎన్డీయె సర్కార్ ఎప్పుడైనా కూలిపోవచ్చు : ఖర్గే

5లో

# ఇక ప్రక్షాళన మొదలు



- అధికారులపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపించి చర్యలు
- పథకాలు, కట్టడాల అవినీతిపై విచారణ జరుపుతాం
- ప్రతిరోజు ఛాంబర్‌లో సాయంత్రం 6దాకా అందుబాటులో ఉంటా
- సిఎస్, డిజిపితో సిఎం చంద్రబాబు చర్చలు

**విజయవాడ, జూన్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** నిబంధనలకు విరుద్ధంగా గత ప్రభుత్వంలో వ్యవహరించిన ఐఎఎస్, ఐపిఎస్ అధికారులపై చర్యలు ఉంటాయని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఏ ఒక్క అధికారిపైన ఉద్దేశ పూర్వక కక్షసాధింపు చర్యల ఉండవన్నారు. ఏ అధికారులపై అభియోగాలు, ఆరోపణలున్న వారిపై విచారణానంతరమే చర్యలు తీసుకుంటామన్నారు. ఉన్నత అధికార యంత్రాంగం ప్రక్షాళన తప్పని సరి అన్నారు. గత ప్రభుత్వంలో వివిధ పథకాలు అమలు, కట్టడాలు విషయంలో జరిగిన అవినీతి. అవకతవకలపై దృష్టి పెడతామన్నారు. ఈ వ్యవహారాల్లో ఉన్నతాధికారుల పాత్రపైన విచారణ జరగాలన్నారు. ఏపీలో పాలనా బాధ్యతలను స్వీకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు గత ప్రభుత్వ హయాంలో పలు ఆరోపణలను ఎదుర్కొన్న ఐఎఎస్, ఐపిఎస్ అధికారులపై దృష్టించారు. పరిపాలనలో ప్రక్షాళన చర్యలు చేపట్టారు. దాదాపు తామే ప్రభుత్వం అన్నట్లుగా వ్యవహరిస్తూ విపక్షాలను అవమాన పరిచిన అధికారులపై ఏ దిశలో చర్యలు తీసుకోవాలనే అంశంపై చంద్రబాబు ఆలోచన చేస్తున్నట్లు కీలక సమాచారం.

శనివారం ఉండవల్లిలోని తన నివాస గృహంలోను శనివారం సిఎం చంద్రబాబు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్, డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఇతర సిఎంవో అధికారులతో చంద్రబాబు భేటీ అయ్యారు. ఐఎఎస్. ఐపిఎస్ అధికారుల బదలీలపై కసరత్తు చేపట్టారు. గత ప్రభుత్వంలో నియమ నిబంధనలకు విరుద్ధంగ వ్యవహరించిన అధికారుల జాబితాను ఇప్పటికే సిద్ధం చేసింది. సమర్థులైన అధికారులకు, నిబంధనల ప్రకారం పనిచేసే వారికి కీలకపోస్టింగ్‌లు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన ఐఎఎస్ అధికారులు ప్రవీణ్ ప్రకాశ్, శశి భూషణ్, అజయ్‌జైన్, వై. శ్రీలక్ష్మీ, గోపాలకృష్ణ ద్వివేది, మురళీధర్‌రెడ్డి వంటి వారిని సాధారణ పరిపాలనా విభాగం(జిఎడి)కి రిపోర్టు చేసేలా ఆదేశాలిస్తారని చర్చ జరుగుతుంది. సీనియర్ ఐపిఎస్‌లు రాజేంద్రనాథ్‌రెడ్డి, పీఎస్సార్ ఆంజనేయులు, కొల్లి రఘురామిరెడ్డి, ఎన్. సంజయ్, సునీల్‌కుమార్ వంటి వారిపై బదిలీ వేటు పడే అవకాశం ఉన్నట్లు సమాచారం. గత ప్రభుత్వంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనే ఆలోచనలు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.

చంద్రబాబు చేసిన 5 సంతకాలు అమలుపై ప్రణాళికతో, వేగంగా పనిచేయాలని ఉన్నతాధికారులకు సీఎంవో నుంచి ఆదేశాలు వెళ్ళాయి. నిర్ణయం వెలువడిన తరువాత జాప్యం ఉండకూడదని అధికారులకు స్పష్టం చేసారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రక్షాళనతో పనిమొదలు పెట్టిన చంద్రబాబు అక్కడి కార్యనిర్వాహణాధికారిని తప్పించి ఆ స్థానంలో ఐఎస్ అధికారి శ్యామలరావుకు పోస్టింగ్ ఇచ్చారు. అన్ని విభాగాల్లో మార్పులు, చేర్పులకు సిఎం చంద్రబాబు కసరత్తు కొనసాగిస్తున్నారు. గత ప్రభుత్వంలో అతిగా వ్యవహరించిన అధికారులపై ఆయా చట్టాల పరిధిలో చర్యలు తీసుకోవాలని, మిగిలిన వారిని అంతగా ప్రాధా

>>2



సమస్యల పరిష్కారానికి

## 'ప్రజా దర్బార్'

మంత్రి లోకేష్ నిర్ణయం

ఉండవల్లి నివాసంలో స్థానికులతో భేటీ

**మంగళగిరి, జూన్ 15, ప్రభాతవార్త :** గత ఐదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్నా సేవా కార్యక్రమాలతో మంగళగిరి ప్రజల మనస్సు గెలిచిన యువనేత నారా లోకేష్ ఇటీవల ఎన్నికల్లో రికార్డుస్థాయి మెజార్టీతో ఘనవిజయం సాధించాక శాసనసభ్యుడిగా సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. ఎన్నికల ప్రచారంలో మంగళగిరి ప్రజలకోసం తమ ఇంటి ద్వారాలు తెరిచే ఉంటాయని చెప్పిన లోకేష్... నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు "ప్రజాదర్బార్"ను నిర్వహించారు. శనివారం ఉదయం 8 గంటల నుంచి ఉండవల్లిలోని తన నివాసంలో యువనేత లోకేష్ స్థానిక ప్రజలను కలుసుకొని వారి సమస్యలు తెలుసుకున్నారు. నియోజకవర్గ ప్రజలు తమ దృష్టికితెచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి వీలుగా ప్రత్యేక యంత్రాంగాన్ని సైతం ఏర్పాటుచేశారు. 2019ఎన్నికల సమయంలో లోకేష్ ప్రజలకు అందుబాటులో ఉండరని వైఎస్సార్సీ నేతలు తప్పుడు ప్రచారం చేశారు. వాస్తవానికి గతంలో ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి పత్తా లేకుండా పోగా, యువనేత లోకేష్ నిత్యం ప్రజల్లో ఉంటూ నియోజకవర్గ ప్రజలకు చేదోడువాదోడుగా నిలిచారు. సొంత నిధులతో 29సంక్షేమ కార్యక్రమాలను అమలుచేసి మంగళగిరి ప్రజల మనస్సు గెలిచారు. ప్రజలకు మరింత చేరువగా వెళ్లేందుకు ప్రజాదర్బార్ నిర్వహించాలని నిర్ణయించారు. స్థానికేతర కార్యక్రమాలకు వెళ్లినప్పుడు మినహా ఉండవల్లిలో ఉన్నప్పుడు ప్రతిరోజు ఉదయం లోకేష్ స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండాలని నిర్ణయించారు. ప్రజానేతగా లోకేష్ వేసిన ఈ తొలిఅడుగు రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులకు మార్గదర్శకం కానుంది. శనివారం జరిగిన కార్యక్రమంలో మంగళగిరి ప్రజలు పలు సమస్యలు నారా లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని లోకేష్ వారికి హామీ ఇచ్చారు. తక్షణమే సమస్యల పరిష్కారానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

అమరావతి భూముల్లో ఇంత

## అరాచకమా?

ఐదేళ్ల విధ్వంసకర పాలనకు ప్రతీక.. ప్రజావేదిక కూల్చివేత

ప్రజల నుంచి నేరుగా వినతులు తీసుకుంటా

దానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నా

రాజధానిలో ప్రజలకు అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు: సిఎం చంద్రబాబు

**అమరావతి, జూన్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి కేంద్ర కార్యాలయంలో శనివారం సాయంత్రం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మీడియా చిట్‌చాట్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా పలు అంశాలపై తమ ప్రభుత్వ ఆలోచలనలను వెల్లడించారు. తమ ప్రభుత్వంలో సిఎం, సామాన్య ప్రజలను కలిసేందుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ప్రజల నుంచి తానే నేరుగా వినతులు తీసుకునేందుకు ఒక ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వ పెద్దలతో చెప్పుకునే అవకాశం కల్పిస్తామని అన్నారు. దీని కోసం ఏ పద్ధతి అనుసరించారు?... ఎలా చేయాలి? అనే విషయాన్ని చర్చిస్తున్నామని సిఎం అన్నారు. సచివాలయంలోనే వినతులు స్వీకరణ కార్యక్రమం పెట్టవచ్చా? లేక ప్రజా వినతుల స్వీకరణకు మరేదైనా వేదికను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. వినతులు స్వీకరించే ప్రాంతంలో కనీస సౌకర్యాలు ఉంటేనే అక్కడికి సమస్యలపై వచ్చే వారికి ఇబ్బంది లేకుండా ఉంటుందని చంద్రబాబు తెలిపారు. నాడు ఉన్న ప్రజావేదిక ఉండి ఉంటే వినతులు స్వీకరణకు అనువుగా ఉంటుందన్నారు. కానీ గత ప్రభుత్వం ప్రజా వేదికను కూల్చి వేసిందన్నారు. ప్రజావేదిక ప్రాంతాన్ని ఏం చేశారని అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర సచివాలయంలో రాజధాని ప్రాంతంలో యాక్టివిటీ బాగా పెరుగుతోందని అన్నారు. ఇకపై రానున్న రోజుల్లో రాష్ట్ర సచివాలయంలో రాజధాని ప్రాంతంలో యాక్టివిటీ ప్రారంభానికి చర్యలు తీసుకుంటామన్నారు.

# నాకు నచ్చిన శాఖలే..

అవి జనసేన పార్టీ మూల సిద్ధాంతాలకు అనుగుణమైన మంత్రిత్వ శాఖలే

రాష్ట్ర ప్రజలకు మేలైన సేవలు అందించే భాగ్యం కలిగింది

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, మంచినీటి సౌకర్యంపై దృష్టి పెడతా: డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ, జూన్15, ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన పార్టీ మూల సిద్దాంతాలకు అనుగుణంగా తనకు మంత్రిత్వశాఖలు లభించాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల స్పష్టం చేసారు. ఇందుకు తాను సిఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలుపుతున్నా అన్నారు. మొదటి నుంచి గ్రామీణ స్థాయి ప్రజలతో సన్నిహితంగా ఉండాలని, క్షేత్ర స్థాయిలో అభివృద్ధి సాధించే దిశలో వ్యవహరించాలని ఆశించినట్లు తెలిపారు. శనివారం జనసేన రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తనకు కేటాయించిన మంత్రిత్వశాఖల పట్ల పూర్తి సంతృప్తితో ఉన్నానన్నారు.

తనకు కేటాయించే శాఖలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. మంత్రిగా ప్రజల దగ్గరగా వెళ్లి సేవలు చేసే అదృష్టం తనకు దక్కిందన్నారు. ఉపాధి హామీ నిధుల సద్వినియోగం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పవన్ వెల్లడించారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు మంచినీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రీన్ ఎనర్జీని ఉపయోగించుకునేలా పరిశ్రమలను ప్రోత్సహిస్తామన్నారు. అటవీ సంపదను కాపాడి, పచ్చదనాన్ని పెంచుతామని చెప్పారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.

తీర ప్రాంతాల్లో మడ అడవుల సంరక్షణకు ప్రత్యేకంగా దృష్టి సారిస్తామన్నారు. నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్‌కు ప్రజా ప్రయోజన శాఖల బాధ్యతలు అప్పగించడం పట్ల డిప్యూటీ సిఎం పవన్ సంతృప్తి వ్యక్తం చేస్తామన్నారు. చలనచిత్ర రంగానికి రాష్ట్రంలో స్నేహపూరిత వాతావరణం నెలకొల్పుతామని వివరించారు. సిని పరిశ్రమకు కావాల్సిన మౌలిక వసతులను కల్పించడంతో పాటు, ఆ రంగంలో యువత ఉపాధి అవకాశాలు దక్కేలా చూస్తానని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ హామీని ఇచ్చారు. విశాఖ ఎజెన్సీలో



మంచి నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మంచి నీటి కొరత ఎక్కడా లేకుండా చర్యలు తీసుకుటామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తామన్నారు. గ్రామీణ రహదారి వ్యవస్థకు మహార్దశను కల్పిస్తామన్నారు.

సిఎంఒలోకి

## రాజమౌళి, కార్తికేయ మిశ్రా!

వారిద్దరిని పంపాలని కేంద్రానికి రాష్ట్రం లేఖ

**విజయవాడ జూన్ 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి కార్యాలయం (సిఎంఒ)లోకి సీనియర్ ఐఎఎస్ అధికారులు ఎ.వి.రాజమౌళి, కార్తికేయ మిశ్రాలను తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎ.వి.రాజమౌళి 2003 బ్యాచ్ ఉత్తర ప్రదేశ్ క్యాడర్ ఐఎఎస్ అధికారి. ఉత్తర్‌ప్రదేశ్ హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇంటర్‌స్టేట్ క్యాడర్ డిప్యుటేషన్‌పై ఆయన్ను ఎపికి పంపించాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. కార్తికేయ మిశ్రా 2009 బ్యాచ్ ఎపి క్యాడర్ ఐఎఎస్ అధికారి. ప్రస్తుతం డిప్యుటేషన్‌పై కేంద్ర ఆర్థిక సేవల శాఖలో డిప్యూటీ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన్ను రిలీవ్‌చేసి ఎపికి పంపించాలని కేంద్రాన్ని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది.

పలువురు అధికారుల

## బదలీలకు రంగం సిద్ధం

**విజయవాడ జూన్ 15 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో భారీగా ఐఎఎస్‌ల బదిలీలకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తాత్కాలిక బదిలీలు జరిపింది. గత ప్రభుత్వ హయాంలో పలు స్థానాల్లో ఉన్నవారిని మార్చింది. అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడంతో బదిలీలు నిలిచిపోయాయి. ఎన్నికలు ముగియడంతో ప్రభుత్వం పాలనపరమైన ప్రక్షాళనలో భాగంగా పెద్దఎత్తున మార్పులు చేసేందుకు సన్నద్ధమయింది. వారం రోజుల్లో జిల్లా కలెక్టర్ల నుంచి సీనియర్ ఐఎఎస్‌ల వరకు స్థాన చలనాలు జరగనున్నాయి. పోలీసు శాఖలోనూ ఐపిఎస్‌ల బదిలీలకు ప్రభుత్వం సన్నాహాలు చేపట్టింది. ఐఎఎస్, ఐపిఎస్ లకు

>>2

'కూటమి' విజయం

# కార్యకర్తలకు అంకితం

- 20 యేళ్లలో గెలవని సీట్లు కూడా ఈసారి గెలిచాం
- 100 రోజుల్లో అన్నాక్యాంటీన్ల ఏర్పాటు
- ఐదేళ్లుగా మీరు పడ్డ కష్టాలు ఎప్పుడూ గుర్తుంటాయి
- తరచూ పార్టీ కేంద్రకార్యాలయానికి వస్తా

నాయకులు, కార్యకర్తల టెలికాన్ఫరెన్స్‌లో సిఎం చంద్రబాబు



**అమరావతి, జూన్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 'కూటమి' విజయం వెనుక నాయకులు, కార్యకర్తల కష్టం, కృషి ఎంతో ఉందని టిడిపి జాతీయ అధ్యక్షుడు, సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. 20 ఏళ్లలో గెలవని సీట్లు కూడా ఈసారి మనం గెలిచామని అన్నారు. శనివారం సాయంత్రం సిఎం హోదాలో తొలిసారిగా పార్టీ కేంద్ర కార్యాలయానికి విచ్చేసిన చంద్రబాబుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా పలువురు చంద్రబాబును కలిసి పలకరించి ఆయనతో ఫొటోలు దిగారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తల నుద్దేశించి ధన్యవాదాలు తెలుపుతూ చంద్రబాబు టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.

ఈ విజయం కార్యకర్తలకు అంకితం చేస్తున్నానని అన్నారు. 'కూటమి' విజయం సాధారణమైంది కాదని, గాలివాటంగా వచ్చిన గెలుపు కాదన్నారు. ప్రజలు నమ్మకంతో చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని తెలిపారు. 'కూటమి' 90శాతం స్ట్రైక్‌రేట్‌తో 57 శాతం ఓట్ షేర్‌ను సాధించిందని తెలిపారు. 8 ఉమ్మడి జిల్లాల్లో 'కూటమి' క్లీన్ స్వీప్ చేసిందన్నారు. ఈ విజయం వెనుక నేతలు, కార్యకర్తలు నిలబడినతీరు, ఐదేళ్ల పడ్డకష్టం ఉందని అన్నారు. కార్యర్తలు, నేతలు పోటీ పడి పనిచేయటం వల్లే ఈ ఫలితాలు వచ్చాయని

>>2

రెండున్నరేళ్లలో

# అమరావతి పూర్తి

- మంత్రి పి. నారాయణ



**విజయవాడ జూన్ 15 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతి నిర్మాణ రెండున్నరేళ్లలో పూర్తయ్యేలా చూస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతుల త్యాగాల గొప్పవని..వారికి తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం వద్ద శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రస్తుతం అమరావతి పరిస్థితిని అధ్యయనం చేయడానికి ఓ కమిటీని వేస్తామని, ఆ నివేదిక రావడానికి రెండు, మూడు నెలలు పడుతుందని తెలిపారు. "రాజధాని పరిధిలోని ప్రతి గ్రామంతో నాకు అనుబంధం ఉంది. 34 వేల ఎకరాల్ని కేవలం 58 రోజుల్లో రాజధాని నిర్మాణానికి రైతులు ఇచ్చారు. రూ.9వేల కోట్లు ఖర్చుపెట్టి రహదారుల నిర్మాణం తదితర మౌలిక వసతులు కల్పించాం. ఐఎఎస్‌లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, నాలుగో తరగతి ఉద్యోగుల వసతి భవనాలు..గత టిడిపి ప్రభుత్వంలోనే 70-90% పూర్తయ్యాయి. అభివృద్ధి పనుల్ని వైఎస్సార్సీ ప్రభుత్వం కొనసా

>>2

ఇటలీనుంచి

## తిరిగి వచ్చిన ప్రధాని

జి-7లో విస్తృత చర్చలు

**న్యూఢిల్లీ, జూన్ 15:** ఇటలీలో జరిగిన జి7 శిఖరాగ్ర సమావేశానికి హాజరయిన భారత ప్రధాని నరేంద్రమోడీ తన పర్యటన ముగించుకుని ఢిల్లీకి చేరుకున్నారు. ఇటలీపర్యటనలో జి7 దేశాల ఔట్‌రీచ్ సదస్సుకు హాజరయిన మోడీ వివిధ దేశాధినేతలతో భేటీ అయ్యారు. ద్వైపాక్షిక చర్చలుజరిపారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, బ్రిటన్‌ప్రధాని రిషిసునక్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, కెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడో, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ తదితరులతో అనేక అంశాలపై చర్చలుజరిపారు. జీ7 శిఖరాగ్ర సమావేశానికి ప్రధానిమోడీని ఆహ్వానించడం వేగంగా ఎదుగుతున్న

>>2



లోయలో పడిన టెంపో

# లోయలోపడిన టెంపో

14 మంది మృతి, మరికొందరికి గాయాలు

**డెహ్రాడూన్, జూన్ 15:** ప్రయాణీకులను తీసుకువెళుతున్న టెంపోట్రావెలర్ అదుపు తప్పి లోయ దిగువన ఉన్న అలకనందా నదిలో పడిపోవడంతో కనీసం 14 మంది మృతిచెందగా మరో12మంది తీవ్ర గాయాల పాలయ్యారు. ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్ జిల్లా రైతోలి గ్రామం వద్ద రిషీకేష్ బద్రీనాథ్ హైవేపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అలకనందా నదిలో మినిబస్సు లాంటి ట్రావెలర్ పడిపోవడంతో రాష్ట్ర ఉపద్రవ నివారణ ఫోర్స్, పోలీసులు వెంటనే ఆప్రాంతానికి చేరు

>>2

విజయవాడ-ముంబయి

# విమానసర్వీసు ప్రారంభం

**గన్నవరం, జూన్ 15, ప్రభాతవార్త :** విజయాడ-ముంబాయి మధ్య ఎయిరిండియా విమానసర్వీసు ప్రారంభమైంది. శనివారం సాయంత్రం గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో జరిగిన కార్యక్రమంలో బందరు యంపి వల్లభనేని బాలశౌరి, విజయవాడ యంపి కేశినేని చిన్నిలు జెండా ఊపి నూతన విమానసర్వీసును ప్రారంభించారు. ఈసందర్భంగా కేకుకోసి వేడుకలు నిర్వహించి, ప్రయాణికులకు బోర్డింగ్‌పాస్‌లు అందచేసారు. 180 సీట్ల సామర్థ్యం కల ఎయిరిండియా విమాన సర్వీసు ప్రతిరోజూ సాయంత్రం 5.45గంటలకు ఇక్కడకు చేరుకుని రాత్రి 7.10 గంటలకు ఇక్కడి నుండి బయలుదేరి రాత్రి 9గంటలకు ముంబాయి చేరుకుంటుందని విమానాశ్రయ అధికారులు తెలిపారు.

ఈసందర్భంగా విమానాశ్రయంలో యంపి బాలశౌరి మీడియాతో మాట్లాడుతూ ఈవిమాన సర్వీసు అందుబాటులోకి రావటం వల్ల వ్యాపారస్తులకు అనువుగా ఉంటుందన్నారు. దేశ ఆర్థికరాజధానికి ఇక్కడి నుండి కేవలం రెండుగంటల్లో చేరుకునే సౌలభ్యం కలుగుతుందన్నారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి రావటంతో

>>2



శనివారం సచివాలయంలో సిఎం చంద్రబాబును కలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్రజానీకం

# అందరికి న్యాయం చేస్తా

## -సిఎం చంద్రబాబు

**అమరావతి, జూన్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి, బాధ్యతలు స్వీకరించాక మొదటిసారి సిఎం చంద్రబాబునాయుడు టిడిపి కేంద్ర కార్యాలయానికి శనివారం సాయంత్రం విచ్చేశారు. చంద్రబాబుకు పార్టీ నేతలు, కార్యకర్తలు పార్టీ కార్యాలయం వద్ద ఘన స్వాగతం పలికారు. తనను కలవటానికి వచ్చిన సామాన్యులతో చంద్రబాబు ఫొటోలు దిగి ఆప్యాయంగా పలకరించారు. సమస్యలపై వలువురు వినతిపత్రాలు అందించారు. వాటిని స్వయంగా తానే స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని చంద్రబాబు హామీనిచ్చారు. ప్రజలు నేరుగా తనను కలిసే అవకాశం ఇవ్వాలని, బారికేడ్లు కట్టవద్దని సెక్యూరిటీ సిబ్బందికి సిఎం చంద్రబాబు సూచించారు.. అనంతరం అందుబాటులో ఉన్ననేతలతో సిఎం చంద్రబాబు సమావేశమయ్యారు.. 5 హామీలపై సంతకాలు పెట్టిన అంశంలో ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని నేతలు సిఎంకు వివరించారు. తర్వాత టిడిపి పార్టీ కేంద్ర కార్యాలయం సిబ్బందితో చంద్రబాబు భేటీ అయ్యారు. పార్టీ కార్యాలయంలో విభాగాల వారీగా వారి పనితీరును తెలుసుకుని 5ఏళ్ల ప్రతిపక్షంలో ఉన్న సమయంలో బాగా పనిచేశారని అభినందించారు. నాటి ప్రభుత్వం అరాచకాలను, అక్రమాలను వెలికి తీయడంలో వాటిని ఎక్స్ పోజ్ చేయడంలో పార్టీ కార్యక్రమాల నిర్వహణలో పార్టీ కార్యాలయంలో ఉన్న వివిధ విభాగాల పనితీరు మంచి ఫలితాన్ని ఇచ్చిందని ప్రశంసించారు. అయితే విజయంతో పని అయి పోయినట్లుకాదని, మరింత ఎక్కువగా పనిచేయాలని చంద్రబాబుసూచించారు. పార్టీ పరంగా అందరికీ న్యాయంచేస్తానని, తాను అందు బాటులో ఉంటానని చంద్రబాబు తెలిపారు.

**దివ్యాంగునికి సిఎం చంద్రబాబు రూ.3లక్షల ఆర్థికసాయం**

కడప పట్టణం.. రాజారెడ్డి వీధికి చెందిన కనపర్తి మనోజ్ కుమార్ అనే దివ్యాంగునికి సిఎం చంద్ర బాబు రూ.3లక్షల ఆర్థికసాయం ప్రకటించారు. తాను తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నానని, వైద్యం కోసం సాయం చేయాలని మనోజ్‌కుమార్ సిఎంకు విన్నవించారు. శనివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో సిఎం చంద్రబాబును కలిసి మనోజ్ తన సమస్యను వివరించారు. వీల్‌చైర్‌కే పరిమితమైన మనోజ్‌కుమార్‌కు సిఎం చంద్రబాబు రూ.3లక్షల సాయాన్ని ప్రకటించారు. తాను తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్నానని, వైద్యం కోసం సాయం చేయా లని మనోజ్‌కుమార్ ఇబ్బందని సిఎంకు విన్నవించారు. వీల్‌చైర్‌కే పరిమితమైన మనోజ్‌కు రూ.3లక్షల సాయం ప్రకటించారు.

# ఇక ప్రక్షాళన మొదలు

>> నత లేని లూప్ లైన్లలో పోస్టింగ్ ఇవ్వాలని సిఎం చంద్రబాబు నాయుడు ఆలోచిస్తున్నట్లు సమాచారం. చంద్రబాబు అరెస్ట్‌లోను,అనంతర పరిణామాల్లో వారి విధి బాధ్యతలను విస్మరించి అతిగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తప్పని సరిగా ఉంటాయంటున్నారు. వారికి పోస్టింగ్‌కూడా లభించని పరిస్థితి ఉండవచ్చు నంటున్నారు. ఆయుటవలే అధికారులు తనకు ఎదో అన్యాయం జరిగిందని నేను ఆలోచించలేదు. వారు ప్రజాస్వామ్యాన్ని కించపరిచే రీతిలో వ్యవహరించారు. పరిధికి మించి ప్రవర్తించారు. సామాన్యులు వారిని కలవడం ఎంతో కష్టంగా ఉండేది. ఈ పరిస్థితి ఇకపై ఉండకూడదన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపి, సిఎంఒ, అధికారులతో సమావేశ అనంతరం ఈ రాత్రికాని సోమవారం లోపు పలువురు అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశం ఉందంటున్నారు. ఇక చంద్రబాబు రాష్ట్ర సచివాలయంలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు అందుబాటులో ఉంటామని వెల్లడించారు. ప్రతి ఒక్కరు తమను కలుసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రతి సమస్యను వివరంగా వింటాం,.సాధ్యమైనంత వరకు వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.

ఈ సమావేశం అనంతరం సిఎం చంద్రబాబు మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవనం చేరుకున్నారు. అక్కడ ఆయనకు భారీగా తెలుగుదేశం శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మహిళలు ఆయనకు మంగళహారతులు పట్టారు. ప్రతి కార్యకర్తను ఆయన పలకరించారు. వారి నుంచి స్వయంగా వినతి పత్రాలు స్వీకరించారు. ఇకపై తాను,మంత్రులు ప్రతి శనివారం పార్టీ కార్యాలయానికి వస్తామని తెలిపారు. సిఎంగా బాధ్యతలు చేపట్టిన తరువాత చంద్రబాబు పార్టీ ఆ హోదాలో టిడిపి కార్యాలయానికి వెళ్లడం ఇదే మొదటిసారి.

# వాయువీరుల కదనోత్సాహం

## నీలాకాశంలో వాయు విహంగాల గర్జన

**హైదరాబాద్, జూన్ 15 ప్రభాతవార్త** :రేపటి భద్రతలను నిన్నటి మనస్తత్వంతో గెలవలేమని వాయుసేన సాంప్రదాయాలను కాపాడుతూనే సైబర్ టెక్నాలజీ, డాటా ఎనాలిసిస్‌పై యువ అధికారులు మరింత లోతుగా దృష్టి సారించాలని ఎయిర్ చీఫ్ మార్షల్ వివేక్ చౌదరి పిలుపు నిచ్చారు. శనివారం నగర శివారు దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమిలో గ్రాడ్యుయేషన్ పరేడ్ అట్టహాసంగా జరిగింది. పరేడ్‌కు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన యువ అధికారుల నుంచి గౌరవ వందనం స్వీకరించడంతో పాటుగా వింగ్స్‌ను ప్రదానం చేశారు. 235 మంది ఫ్లైయింగ్ క్యాడెట్స్ శిక్షణ పూర్తి చేసుకోగా వారిలో 22 మంది మహిళలు ఉన్నారు. ఎయిర్ ఫోర్స్‌తో పాటుగా నేవీ, కోస్ట్ గార్డులు నుంచి 18 మంది వియత్నాం దేశానికి ఒక అధికారి ఉండడం విశేషం. శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి స్వోర్డ్ ఆఫ్ హానర్, ప్రెసిడెంట్ ప్లాగ్‌తో సత్కరించారు. గ్రాడ్యుయేషన్ పరడ్ సందర్భంగా భారతీయ వాయుసేనకు చెందిన యుద్ధ విమానాలు, హెలికాప్టర్‌లు నిర్వహించిన ఎయిర్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పరెడ్ నందు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఎయిర్ చీఫ్ మార్షల్ వివేక్ చౌదరి ముఖ్య ఉపన్యాసం ఇచ్చారు. 2024 సంవత్సరాన్ని నైపుణ్య పరివర్తన సంవత్సరంగా ప్రకటించిన విషయాన్ని యువ అధికారులు గుర్తించాలని కోరారు. బహుళ సాధక నాయకులుగా ఎదగడానికి విభిన్న నైపుణ్యాలను అలవరచుకోవాలన్నారు. రేపటి యుద్ధాలు, సంఘర్షణలు నేటి మనస్తత్వంతో గెలవలేమని స్పష్టం చేశారు. ఆధునిక వార్‌ఫేర్ దిశగా అడుగులు వేయాల్సి ఉందే అని తెలిపారు. సంక్లిష్ట డేటా నెట్‌వర్క్‌లు, సైబర్ టెక్నాలజీలు ప్రభావంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించిన నాడే నాయకులుగా విజయం సాధిస్తారని చెప్పారు. భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ముందస్తు వ్యూహాలు అవసరమని ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఆధునిక యుద్ధతంత్రం పూర్తిగా సాంకేతికతే వైపు మళ్లిన నేపథ్యంలో అందుకు తగ్గ విధంగా సంసిద్ధం కావాలని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా జరిగిన కొంత కాలంగా జరుగుతున్న యుద్ధాలు దీనికే నిదర్శనమన్నారు వివరించారు. సాంప్రదాయకమైన విధులను నిర్వహిస్తూనే వృత్తి నేపుణ్యాన్ని మెరుగు పరుచుకోవాలని పేర్కొన్నారు.



ప్రయాణికులకు బోర్డింగ్‌పాస్‌లు అందచేస్తున్న యంపిలు చిన్ని, బాలశౌరి

# విమానసర్వీసు ప్రారంభం

>> అమరావతి అభివృద్ధి శరవేగంగా అభివృద్ధి చెందుతుందని రాజధానికి విమానసర్వీసులు పెంచాల్సి ఉందన్నారు. విజయవాడ విమానాశ్రయానికి అంతర్జాతీయ సర్వీసులు పెంచేందుకు కేంద్రరాష్ట్రప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. కేంద్రపౌరవిమానయానశాఖ మంత్రిగా మన రాష్ట్రానికి చెందిన రామ్మోహన్ నాయుడు బాధ్యతలు తీసుకోవటం ఆనందదాయకమని, మన రాష్ట్రంలోని విమానాశ్రయాల అభివృద్ధికి ఆయన శ్రీవంచన లేకుండా కృషిచేస్తారని బాలశౌరి ధీమా వ్యక్తం చేశారు. గన్నవరం విమానాశ్రయంలో నూతన టెర్మినల్ నిర్మాణానికి గత ప్రభుత్వం తొమ్మిదినెలల్లో నిర్మాణం పూర్తిచేస్తామని విజయ వాడ యంపి కేశినేనిచిన్ని తెలిపారు.

**ప్రోటోకాల్ వివాదం :** గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో నూతన సర్వీసు ప్రారంభోత్సవానికి గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్‌ను ఆహ్వానించకపోవటంతో ప్రోటోకాల్ వివాదం తలెత్తింది. ఆహ్వానపత్రాల్లో సైతం బందరు, విజయవాడ యంపిల పేర్లు వేసిన అధికారులు స్థానిక ఎమ్మెల్యే పేరు వేయకుండా విస్మరించటం కొసమెరుపు. దీనిపై యార్లగడ్డ వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ పాటించని అధికారులపై ఫిర్యాదు చేసేందుకు సిద్ధం అవుతున్నట్లు సమాచారం.

# ఇటలీనుంచి తిరిగి వచ్చిన ప్రధాని

>> చైనాను ఎదుర్కొనడానికి పశ్చిమదేశాల ప్రణాళికల్లో భారత్‌ ప్రముఖ స్థానం లభిస్తున్నదనడానికి సూచనగా ఉంది. భారత్‌తోపాటు 11 అభివృద్ధిచెందుతున్న దేశాధినేతలను కూడా జీ7 కూటమి సదస్సుకు ఆహ్వానించారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానిమోదీచేపట్టిన మొదటి విదేశీ పర్యటనగా ఇటలీపర్యటనను ప్రధానిగా బాధ్యతలుచేపట్టిన మొదటివిదేశీ పర్యటన కావడంతో ప్రపంచ దేశాల అధినేతలు అభినందించారు. అపులియాలో జరి గిన జీ7 శిఖరాగ్రసమావేశం చాలా ఉపయోగక రంగా ఉంది. ప్రపంచనేతలతో కలిసి మాట్లాడే చాలా అంశాలపై చర్చలు జరిపాం. గ్లోబల్ కమ్యూనిటీకిప్రయోజనం చేకూర్చే ప్రభావవంత మైన పరిష్కారాలు రూపొందించుకోవడం, భవి ష్యత్తు తరాలకు మెరుగైన ప్రపంచాన్ని నిర్మించడం మా లక్ష్యం అన్నారు. ఇటలీ ప్రజలు ప్రభుత్వం సాదర ఆతిథ్యానికి ధన్యవాదాలు అన్నారు.

# లోయలోపడిన టెంపో

>> కుని సహాయక చర్యలు ముమ్మరంచేశారు. రోడ్డుపక్కన నిలుచుని ఉన్నవారికి కూడా ఈ ప్రమాదంలో గాయాలయినట్లు పోలీసులు తెలి పారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి మాట్లాడుతూ ఇది అత్యంత విచారకరమని, జిల్లామేజిస్ట్రేట్‌ను విచారణకు ఆదేశించామన్నారు.

# అమరావతి పూర్తి

>> గిస్తే అమరావతి పూర్తయ్యేది. రీ టెండర్లు పిలవడమా..ఉన్నవాటిని కొనసాగించడమా అనే దాని గురించి ఆలోచిస్తున్నాం అరేడు నెల్లో పనులన్నీ పూర్తిచేస్తాం. అమరావతి పనుల ప్రారంభం పై పదిరోజుల్లో స్పష్టత రానుంది అని నారాయణ తెలిపారు. "సిఎం చంద్రబాబుతో మాట్లాడి త్వరలోనే చెత్తపన్ను రద్దుపై నిర్ణయం తీసుకుంటా మన్నారు.

# బోరుబావి నుంచి ఎగిసిపడుతున్న నీటితో కూడిన గ్యాస్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 15, ప్రభాతవార్త :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం ములికిపల్లి గ్రామంలో ఆక్వా చెరువుల వద్ద గతంలో వేసిన బోరు బావి నుంచి నీటితో కూడిన గ్యాస్ ఎగసి పడుతోంది. సుమారు 15 మీటర్ల ఎత్తున గ్యాస్ ఎగజిమ్ము తుండటంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది అగ్నిమాపక వాహనాలతో సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

## SINGAM KUIL WHITE SATURDAY

DrawDate on:15/06/24

**DAY - SINGAM SERIES Dr No:243**

1st Prize Rs.100000/- 491701
2nd Prize Rs.7000/- 99798
3rd Prize Rs.3500/-
00684 12504 22348 24511 25602
54824 71313 76122 78397 89902
4th Prize Rs.200/-
0186 0386 1547 1637 2978 3030 3109
7519 8847 9443
5th Prize Rs.100/-
0361 3710 3731 4746 4891 6000 6283
6314 6445 8905
6th Prize Rs.50/-
0415 1761 3170 5055 6105 7497 8997
0441 1853 3396 5088 6192 7536 9041
0530 1890 3400 5099 6218 7567 9095
0585 1910 3408 5120 6279 7569 9099
0607 1960 3454 5347 6305 7586 9191
0720 2080 3767 5362 6421 7946 9395
0876 2243 3836 5381 6524 8198 9516
1114 2560 4232 5645 6553 8404 9768
1265 2608 4348 5699 6571 8634 9786
1358 2618 4502 5764 6654 8652 9840
1389 2926 4518 5820 6790 8773
1561 2927 4599 5943 6905 8846
1605 2969 4689 5958 6917 8850
1627 3127 4833 5993 7165 8852
1664 3143 4994 6022 7218 8958

**DAY - KUIL SERIES Dr No:243**

1st Prize Rs.100000/- 454205
2nd Prize Rs.7000/- 18076
3rd Prize Rs.3500/-
02439 27446 32648 43002 44012
46800 53571 73672 76957 99713
4th Prize Rs.200/-
0145 2292 4396 6685 6872 7143 7833
8078 9754 9825
5th Prize Rs.100/-
0083 1557 2722 5628 6560 6924 7785
8728 9094 9380
6th Prize Rs.50/-
0023 1376 2673 4164 5571 6689 8562
0124 1607 2725 4166 5603 6827 8581
0178 1635 2811 4352 5657 6895 8892
0269 1788 2968 4391 5688 7083 8947
0372 1888 2979 4400 5729 7113 8951
0395 1890 3010 4449 5733 7134 9006
0587 1924 3028 4683 5826 7273 9106
0625 2079 3266 4704 5896 7339 9240
0657 2089 3310 4735 5980 7615 9275
0749 2191 3501 4795 6076 7663 9983
0765 2194 3559 4894 6167 7947
0864 2272 3603 4984 6250 8044
0906 2471 3646 5251 6254 8112
1172 2479 3716 5332 6342 8328
1290 2599 3918 5549 6561 8516

## ROSA DEAR DIAMOND SATURDAY

DrawDate on:15/06/24

**DAY - ROSA SERIES Dr No:243**

1st Prize Rs.100000/- 136929
2nd Prize Rs.7000/- 23118
3rd Prize Rs.3500/-
05510 15258 20350 22051 43540
58250 68763 72522 78052 89393
4th Prize Rs.200/-
0627 1274 3089 3513 4938 5163 7365
7664 8364 8469
5th Prize Rs.100/-
1516 1966 2681 3099 4919 5246 6193
7001 7846 7954
6th Prize Rs.50/-
0272 1263 2538 4378 6214 7853 9207
0338 1292 2619 4437 6368 7927 9224
0345 1303 2958 4443 6729 8101 9306
0407 1416 3067 4459 6752 8195 9328
0409 1476 3182 4594 6877 8221 9394
0439 1520 3228 4662 7017 8283 9490
0467 1688 3305 5159 7143 8462 9613
0531 1818 3395 5284 7205 8637 9735
0587 1836 3446 5356 7232 8652 9750
0626 2106 3465 5384 7292 8660 9893
0859 2146 3575 5502 7391 8770
0871 2213 3750 5919 7394 8866
1055 2433 3826 6006 7572 8886
1213 2441 3897 6156 7575 9019
1241 2530 4052 6200 7713 9183

**DAY - DEAR SERIES Dr No:243**

1st Prize Rs.100000/- 169493
2nd Prize Rs.7000/- 11683
3rd Prize Rs.3500/-
17175 21602 24711 29846 40237
51679 61278 87357 89983 99097
4th Prize Rs.200/-
0738 0743 1029 3518 6437 7244 7640
8003 8097 8282
5th Prize Rs.100/-
4638 6006 6047 6443 7326 7724 8349
9273 9583 9819
6th Prize Rs.50/-
0115 0974 2735 4518 6111 7638 9049
0173 0990 2884 4521 6116 7717 9087
0350 1294 3060 4568 6157 7903 9094
0396 1541 3445 4579 6455 8016 9166
0437 1790 3450 4668 6539 8058 9198
0438 1814 3499 4978 6737 8143 9458
0473 1816 3707 4980 6792 8227 9477
0511 1912 3896 5092 6867 8256 9667
0517 1997 3931 5321 6947 8262 9759
0599 2125 3991 5393 6993 8267 9905
0652 2174 4020 5439 7004 8552
0673 2353 4185 5444 7256 8722
0742 2405 4375 5921 7334 8842
0760 2511 4390 5951 7380 8983
0957 2624 4406 6021 7610 9031

## THANGAM VAIRAM SKILL SATURDAY

DrawDate on:15/06/24

**DAY - THANGAM SERIES Dr No:243**

1st Prize Rs.100000/- 242136
2nd Prize Rs.7000/- 74113
3rd Prize Rs.3500/-
06543 11572 17249 17480 38953
47796 64395 66650 67636 83832
4th Prize Rs.200/-
0512 0599 0610 1480 2649 2735 4305
4721 6116 6968
5th Prize Rs.100/-
0845 1495 1680 1687 1767 2312 2397
6271 8519 9138
6th Prize Rs.50/-
0097 1150 2476 3813 6263 7564 8807
0127 1362 2613 4261 6404 7590 9064
0240 1450 2823 4370 6507 7694 9116
0285 1563 2849 4434 6508 7704 9131
0598 1610 2862 4518 6594 7840 9212
0649 1619 2865 4534 6612 7991 9259
0673 1746 2879 4543 6647 8199 9373
0685 1830 2981 4700 6774 8314 9427
0777 1834 3247 4734 6789 8337 9476
0902 1918 3390 4827 7023 8412 9656
0923 1937 3435 4839 7118 8567
0943 2070 3475 4983 7272 8580
0970 2224 3480 5078 7398 8597
1061 2233 3516 5081 7508 8607
1096 2280 3677 5594 7527 8699

**DAY - VAIRAM SERIES Dr No:102**

1st Prize Rs.50000/- 351857
2nd Prize Rs.7000/- 56766
3rd Prize Rs.3500/-
18966 37326 37796 60400 71382
72852 78672 81540 96009 99695
4th Prize Rs.200/-
0283 3566 3645 4256 5085 6316 6950
6979 7820 8048
5th Prize Rs.100/-
1360 4012 4319 4573 5261 6042 6283
7264 8522 9148
6th Prize Rs.50/-
0040 2142 3292 5118 6104 7428 8789
0053 2218 3308 5218 6133 7607 8827
0113 2305 3316 5236 6189 7729 8911
0199 2338 3429 5281 6210 7788 9026
0517 2351 3495 5467 6213 7879 9058
0690 2415 3580 5637 6294 7931 9162
1096 2721 3671 5659 6486 7962 9191
1116 2792 3697 5771 6570 7970 9590
1560 2823 4342 5829 6658 8045 9639
1588 2924 4432 5842 6688 8221 9729
1612 2938 4551 5896 6936 8409
1692 2963 4584 5904 7048 8412
1699 3026 4630 5911 7056 8476
1826 3037 4707 5969 7062 8576
1829 3108 4967 6073 7122 8758

## NALLANERAM MANI SKILL SATURDAY

DrawDate on:15/06/24

**DAY - NALLANERAM SERIES Dr No:243**

1st Prize Rs.50000/- 898242
2nd Prize Rs.7000/- 49746
3rd Prize Rs.3500/-
04636 05400 11394 28740 28867
36203 71611 89466 90122 97057
4th Prize Rs.200/-
0497 1615 3694 5188 6252 7112 8032
8171 8245 9881
5th Prize Rs.100/-
0862 1610 1842 4657 8244 8987 9173
9360 9809 9849
6th Prize Rs.50/-
0007 1796 2915 4271 5747 7355 8811
0092 1896 2976 4298 5835 7376 8906
0186 1945 3063 4339 5912 7405 9120
0423 1975 3134 4422 5956 7700 9167
0456 1980 3163 4446 5959 7707 9183
0766 2034 3173 4519 6140 7907 9193
0867 2200 3204 4587 6145 7965 9398
0877 2223 3240 5030 6243 8067 9531
0959 2361 3460 5051 6245 8167 9589
0967 2421 3464 5062 6692 8399 9600
0977 2531 3545 5304 6820 8414
1047 2680 3591 5313 6865 8428
1342 2751 3646 5335 6923 8624
1357 2754 3917 5477 6977 8631
1385 2901 3936 5603 7347 8771

**DAY - MANI SERIES Dr No:102**

1st Prize Rs.50000/- 527945
2nd Prize Rs.7000/- 09315
3rd Prize Rs.3500/-
28911 39602 46641 48860 50765
67385 75025 77837 83139 90989
4th Prize Rs.200/-
0273 0461 0803 1251 2131 2419 4882
7672 8700 9660
5th Prize Rs.100/-
2568 4069 5105 5290 5507 5750 7791
8224 8260 8976
6th Prize Rs.50/-
0344 1198 2687 4415 6496 7733 9359
0360 1334 3202 4443 6525 7952 9360
0464 1545 3475 4975 6568 8045 9563
0491 1561 3561 5037 6619 8096 9645
0565 1652 3615 5044 6621 8319 9668
0609 1682 3622 5135 6721 8334 9670
0614 1690 3637 5276 6883 8424 9769
0640 2095 3884 5528 6900 8490 9834
0751 2099 3907 5742 7402 8507 9841
0754 2132 3917 5937 7425 8666 9950
0969 2200 3975 6100 7463 8670
0979 2444 3986 6190 7505 8798
1133 2534 4037 6206 7550 8895
1156 2538 4133 6334 7645 8945
1183 2652 4362 6450 7667 9336

## KUMARAN VISHNU WAVE SATURDAY

DrawDate on:15/06/24

**DAY - KUMARAN SERIES Dr No:243**

1st Prize Rs.50000/- 639939
2nd Prize Rs.7000/- 75912
3rd Prize Rs.3500/-
03102 19073 23587 28168 34295
34386 58380 61912 66174 81469
4th Prize Rs.200/-
0026 1850 2230 2423 4422 6516 6712
7712 8973 9911
5th Prize Rs.100/-
0737 2663 3011 4689 5212 9036 9277
9487 9570 9746
6th Prize Rs.50/-
0049 1738 3351 4744 6214 8134 9501
0112 1782 3404 4757 6366 8336 9525
0227 1830 3471 5104 6459 8343 9696
0346 1887 3512 5107 6519 8364 9774
0468 2007 3521 5201 6598 8509 9833
0494 2086 3564 5251 6708 8624 9849
0593 2278 3857 5299 6848 8869 9858
0601 2453 3908 5373 7116 8994 9885
0618 2497 4136 5605 7170 9111 9961
1035 2636 4139 5624 7348 9118 9984
1168 2660 4407 5653 7378 9121
1233 2670 4460 5833 7824 9208
1236 2808 4489 5868 7892 9215
1381 3039 4591 5954 8047 9240
1448 3260 4702 5973 8093 9262

**DAY - VISHNU SERIES Dr No:243**

1st Prize Rs.50000/- 336844
2nd Prize Rs.7000/- 67571
3rd Prize Rs.3500/-
03194 07292 28371 30684 32720
34972 56653 69475 92829 94621
4th Prize Rs.200/-
0010 0666 3275 4466 5046 6541 9346
9664 9719 9845
5th Prize Rs.100/-
0468 0942 1353 1786 1812 3516 6831
7386 9201 9508
6th Prize Rs.50/-
0634 1861 3608 5326 7038 7747 9035
0636 1874 3645 5352 7117 7874 9149
0644 1929 3688 5364 7154 7953 9283
0760 1973 3829 5389 7186 7980 9299
0795 1995 4040 5505 7298 8064 9323
0860 2017 4100 5524 7429 8318 9454
0998 2116 4188 5579 7448 8358 9490
1042 2168 4412 5758 7493 8494 9748
1223 2357 4445 5760 7603 8740 9944
1492 2473 4646 6044 7607 8759 9958
1512 2551 5178 6103 7609 8831
1599 2619 5223 6633 7626 8841
1631 2896 5261 6753 7645 8886
1663 3068 5370 6860 7659 8953
1692 3210 5322 6992 7746 8975

## SWARNALAXMI LION GOLD SATURDAY

DrawDate on:15/06/24

**SWARNALAXMI SERIES Dr No:243**

1st Prize Rs.50000/- 574533
2nd Prize Rs.7000/- 96213
3rd Prize Rs.3500/-
17273 28284 39358 39574 41875
52996 63212 74887 85593 96825
4th Prize Rs.200/-
0121 1543 4967 5282 5404 5467 5843
5989 6718 9952
5th Prize Rs.100/-
0192 0707 2058 3116 4182 4491 5834
6917 8263 9654
6th Prize Rs.50/-
0075 1469 2658 4422 5924 7335 9071
0190 1542 2711 4453 6262 7342 9159
0198 1585 2750 4625 6350 7406 9195
0213 1604 2849 4644 6415 7492 9243
0316 1721 2945 4696 6500 7606 9457
0361 1729 3063 4834 6592 7800 9515
0386 1764 3104 4907 6614 7968 9572
0776 1770 3065 5193 6615 8438 9616
0848 1811 3182 5223 6645 8449 9792
0866 2046 3191 5259 6911 8492 9821
0905 2278 3386 5265 7049 8662
1050 2376 3402 5716 7101 8668
1226 2398 3415 5786 7133 8751
1276 2399 3593 5820 7158 8839
1425 2642 3865 5832 7326 8848

**DAY - LION SERIES Dr No:102**

1st Prize Rs.50000/- 449632
2nd Prize Rs.7000/- 84324
3rd Prize Rs.3500/-
16385 27105 38482 49515 49821
51129 62809 73431 84861 95968
4th Prize Rs.200/-
0039 1225 2537 5117 5177 7045 7289
7312 8677 8763
5th Prize Rs.100/-
0288 0934 1165 1858 4126 4193 6269
7302 7583 9813
6th Prize Rs.50/-
0090 1342 3092 4417 5823 7397 9004
0112 1446 3159 4703 5990 7530 9071
0320 1478 3269 4746 5995 7531 9093
0357 1579 3490 5024 6029 7532 9245
0368 1652 3494 5047 6344 7534 9355
0380 1772 3552 5063 6400 7603 9526
0429 1875 3632 5069 6508 7606 9947
0453 2136 3680 5127 6510 7812 9963
0789 2167 3853 5167 6541 7855 9983
0859 2475 3878 5168 6896 8000 9995
0967 2545 3987 5219 6976 8201
1182 2642 4049 5339 7145 8503
1232 2791 4113 5394 7187 8516
1239 2931 4396 5486 7259 8833
1272 3033 4402 5752 7379 8922

# బదలీలకు రంగం సిద్ధం

>> ధించి కీలక స్థానాల్లో దీర్ఘకాలికంగా ఉన్నవారిని మార్చే అవకాశం ఉంది. పరితీరు ప్రాతిపదికన పలువురిపై బదిలీ వేటు పడనున్నట్లు సమాచారం. మరోవైపు అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ ప్రక్షాళనకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఎన్నికలకు ముందు బదిలీ అయిన వారిని పాత ప్రాంతాలకు బదలీ చేయడంతో పాటు శాఖా పరంగా పనితీరు ఆధారంగా మార్పులు చేపట్టాలని నిర్దేశించింది.

సచివాలయంలో ఆరుగురికి పదోన్నతులు రాష్ట్ర సచివాలయంలో ఆరుగురు సహాయ కార్యదర్శులకు (అసిస్టెంట్ సెక్రటరీలకు) ఉప కార్యదర్శకులు (డిఎస్‌లు)గా పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. వారిని పురపాలక, విద్య, గిరిజన సంక్షేమం, రోడ్లు, భవనాలు, స్త్రీశిశు సంక్షేమ శాఖల్లో నియమించారు. పశు సంవర్ధక శాఖా పరమైన పదోన్నతుల కమిటీ సమావేశం నిర్వహించి డైరెక్టర్ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయనున్నారు. ప్రస్తుతం ఈ శాఖలో డైరెక్టర్‌గా శాఖ ముఖ్య కార్యదర్శి సబ్యసాచి ఘోష్ ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

ఇద్దరు అదనపు సంచాలకులు సుబ్బరాయుడు, మల్లేశ్వరి గొర్రెలు, మేకల అభివృద్ధి సమాఖ్య ఎండీ, పశు గణాభివృద్ధి సంస్థ సిఇఒ పోస్టులకు ఇన్‌చార్జులుగా ఉన్నారు. ఈ ఇద్దరికీ పదోన్నతులు కల్పించి డైరెక్టర్ల స్థాయిలో మూడు పోస్టుల బాధ్యతలు అప్పగించనున్నారు.

# కార్యకర్తలకు అంకితం

>> అన్నారు.

**ఐదేళ్లుగా మీరు పడ్డ కష్టాలు గుర్తుంటాయి:**

గత ఐదేళ్ల మీరు పడ్డ కష్టాలునాకు ఎపుడూ గుర్తుంటాయని, ఎన్నికల్లో కార్యకర్తల పాత్ర మర్చిపోలేనని చంద్రబాబు అన్నారు. పసుపుజెండా పట్టుకుంటే చెయ్యి విరగొట్టారని, జై తెలుగుదేశం అంటే గొంతు కోశారని అన్నారు. అయినా కార్య కర్తలు ప్రాణాలు త్యాగం చేసి పార్టీ కోసం పనిచేశారని అన్నారు. కొందరు ప్రాణాలు కోల్పో యారని, మరికొందరు ఆస్తులు కోల్పోయారని, ఇంకొందరు జైలుపాలయ్యారని అన్నారు. కార్యకర్తల కష్టాలు నాపై వేధింపులు, అక్రమ కేసులు, హత్యలు, అరెస్టులు చూసి నిద్రలేని రాత్రులు గడిపానని అన్నారు. క్రిందిస్థాయి నుంచి ఎవరు.. ఎక్కడ పనిచేశారో..అధ్యయనం చేస్తున్నా మని అన్నారు. నాయకులు, కార్యకర్తలు సాధికారత సాధిస్తే, పార్టీ పునాదులు కూడా బలంగా ఉంటాయన్నారు. ఎలా చేయాలి?..వారికి ఏం చేయాలి? అనే విషయంలోఆలోచనలు చేస్తున్నామని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన మెజారిటీని మనం కాపాడుకోవాలని, రాష్ట్రచరిత్రలోఎపుడూ ఇంత పొలిటికల్ వేవ్ లేదన్నారు. కూటమి విజయానికి సహకరించిన ప్రజలను మనం ఆదుకోవాలన్నారు.

**ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తాం:**

ఎన్నికల ముందు 'సూపర్ 6', 'ప్రజాగళం', మేనిఫెస్టో ప్రకటించామని, ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. ఇటీవల మెగాడిఎస్సీ ఫైలుపై సంతకం చేసి 16,347 ఉద్యోగాల భర్తీకి ఆదేశాలు ఇచ్చామన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం, పెన్షన్ రూ.4వేలకు పెంపుపై మూడో సంతకం, స్కిల్ గణనపై నాలుగో సంతకం , అన్నా క్యాంటీన్ పునరుద్ధరణపై ఐదో సంతకం చేశామని తెలిపారు. యువతలో నైపుణ్యం ఏ మేరకు ఉందో గణన చేసి అవసరమైన అవకాశాలు కల్పిస్తామని చంద్రబాబు వెల్లడించారు. నైపుణ్య గణనతో జీవన ప్రమాణాలను మార్చటానికి కూడా అవకాశం ఉంటుందని అన్నారు.

**100 రోజుల్లో అన్నాక్యాంటీన్ల ఏర్పాటు:**

2014-2019 మధ్య ఎక్కడెక్కడ అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేశామో.. వాటన్నింటినీ వందరోజుల్లోనే ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మార్చేలా పథకాలు అమలు చేస్తామని సిఎం చంద్రబాబు తెలిపారు. 2047 నాటికి మన దేశం ఉన్నతస్థాయిలో ఉండాలని, అందులో తెలుగువారు నెంబర్ 1గా ఉండాలనేద నా ఆకాంక్ష అని, దాని కోసం కష్టపడతానని చంద్రబాబు వెల్లడించారు. పార్టీ కార్యర్తలకు గౌరవం, ప్రాధాన్యత ఉండేలా నేతలు నడుచుకోవాలని అన్నారు. కష్టపడి పనిచేసినవారికి నామినేటెడ్ పోస్టులు కూడా త్వరలో భర్తీ చేస్తామని చెప్పారు.

**తరచూ పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్తా:**

తాను తరచూ పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళతానని, జిల్లాలకు వెళ్లినపుడు కూడా జిల్లా పార్టీ కార్యాలయాలకు వెళతానని అన్నారు. నేతలు కూడా జిల్లాలో పార్టీ కార్యాలయానికి వెళ్లాలని అన్నారు. ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడపటంతోపాటు పార్టీని బలోపేతం చేస్తామన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి ఇబ్బందులు పరిష్కరిస్తేనే వారిలో మనోబలం పెరుగుందన్నారు. గతంలోనే కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి సాయం అందించామని, ఇకముందు కూడా ఆదుకుంటామని అన్నారు. ఇప్పటికే ప్రజాపాలనకు శ్రీకారం చుట్టామని, పాజిటివ్ గవర్నెన్స్‌ను తీసుకొస్తున్నామని చెప్పారు. పవన్‌కళ్యాణ్ కూడా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఉండేందుకు ప్రయత్నం చేశారన్నారు. అందరం కలిసి పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని బిజెపి కూడా ముందుకు వచ్చిందన్నారు. మూడు పార్టీల కార్యకర్తలు అద్భుతమైన సమన్వయంతో పనిచేశారని చంద్రబాబు ప్రశంసించారు. 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే కృషిచేయాలని, ప్రజలతో మమేకమైతే ఇదే ఫలితాలు 2029లో వస్తాయన్నారు. అహంకారానికి దూరంగా, బాధ్యతగా , చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజలు ఆదరిస్తామని చంద్రబాబు అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు తీసుకెళ్తామని, మన విజయానికి కారణమైన కార్యకర్తలను మర్చిపోనని అన్నారు. ప్రతి ఒక్కరి రుణం తీర్చుకుంటా ..అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. టెలీకాన్ఫరెన్స్‌లో పార్టీ ఎంపిలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, బూత్‌స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 16-06-2024, ఆదివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
దశమి తె.4.44,
హస్త ఉ.11.12,
వర్జ్యం రా.8.04-9.51.
దు.సా.5.01-5.54,
శుభ సమయం : ఉ.8.00-8.30,
సా.7.00-7.40
రాహుకాలం - సా.4.30-6.00

## వారాఫలం

**మేషం** : ఋణవత్తిడులు తొలగి ప్రశాంతత పొందుతారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

**వృషభం** : బంధువులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం పొందుతారు.

**మిథునం**: నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**కర్కాటకం** : ముఖ్యమైన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. ఆరోగ్య సమస్యలు చికాకు పరుస్తాయి.

**సింహం**: పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వివాహ, ఉద్యోగ యత్నాలు అనుకూలిస్తాయి.

**కన్య** : బంధువుల నుండి ధనలాభం పొందుతారు. నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

**తుల** : భాగస్వామ్య వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సహాయం అందుతుంది.

**వృశ్చికం**: భూవివాదాలు తీరి లబ్ది పొందుతారు. శ్రమధికం. మానసిక ప్రశాంతత పొందుతారు.

**ధనుస్సు**: వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం**: ఉద్యోగులకు పదోన్నతులు పొందు తారు. దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది.

**కుంభం**: ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**మీనం** : ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## పోలీసుల దుర్మార్గం మరువలేను..

### అప్పుడు అడ్డగించి, ఇప్పుడు ప్రోటోకాల్‌తో ఆహ్వానించారు : హోంమంత్రి అనిత

**విజయవాడ,జూన్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీసులు గత ప్రభుత్వ హయంలో రాజ్యాంగ విలువలు కొల్పోయి వ్యవహరించారని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. ఒక మహిళా నేత,అకాడమిషన్‌గా తాను డీజీపీ కార్యాలయానికి వెళ్ళితే కనీస అనుమతి లభించలేదన్నారు.'మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై డీజీపీకి వినతిపత్రం ఇద్దామని వెళ్తే కార్యాలయం గేటు లోపలకు కూడా అనుమతించకుండా రోడ్డుపైనే అడ్డగించారు. హెడ్‌కానిస్టేబుల్‌కకు ఇచ్చి వెళ్లిపోవాలంటూ జులుం చూపారు. ఇదే డిజిపి కార్యాలయం లోపలకు ప్రోటోకాల్‌తో నన్ను తీసుకెళ్లే రోజు ఒకటి వస్తుందని అప్పుడే వారికి చెప్పా. చంద్రబాబు ఆశీర్వాదంతో ఇప్పుడు అదే జరిగింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నన్ను అవమానించిన చోట.నన్ను అధికారిక మర్యాదలతో తీసుకెళ్లే రోజు వచ్చింది" అని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు హోంమంత్రిగా నియమితులైన సందర్భంగా మీడియాతో మాట్లాడారు .గత ఐదేళ్లగా వైకాపాతో అంటకాగిన పోలీసులు..తీరు మార్చుకోకపోతే వారినే మర్చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. నేరాల రేటు తగ్గిస్తామని, గంజాయి, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని చెప్పారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడాలనే ఆలోచన చేయాలంటేనే భయపడే పరిస్థితి తీసుకొస్తామని వివరించారు. "వైకాపా ప్రభుత్వ అక్రమాలు, అరాచకాలపై పోరాడుతన్నందుకు సామాజిక మాధ్యమాల్లో అత్యంత హేయమైన భాషలో నాపై ట్రోలింగ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసు పెట్టారు. వాటన్నింటినీ తట్టుకుని నిలబడ్డా జై తెలుగుదేశం, జై చంద్రబాబు అన్నందుకు తోట చంద్రయ్యను హత్య చేశారు. అలాంటి వారందరికీ శిక్షలు పడేలా చేస్తాం. మహిళలపై జరిగిన అఘాయిత్యాల్లో నిందితులకు శిక్ష పడేలా చేస్తాం. పోలీసులకు ఉన్న బకాయిలను చెల్లిస్తాం" అని చెప్పారు.

## పాఠశాలలోకి ప్రవేశించిన చిరుత

### - బంధించిన అటవీ సిబ్బంది - కుప్పం సరిహద్దు తిరుపత్తూరులో ఘటన

**కుప్పం, జూన్ 15 ప్రభాతవార్త** పట్టపగలే ఓ పాఠశాలలోకి ఓ చిరుతపులి ప్రవేశించి హాల్‌చల్ చేసిన సంఘటన కుప్పం సరిహద్దుల్లోని తిరుపత్తూరులో చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. తిరుపత్తూరు పట్టణంలోని సిఎస్ఐ హయ్యర్ సెకండరీ స్కూల్‌లోకి శుక్రవారం ఓ చిరుతపులి ప్రవేశించింది. అక్కడున్న ఇద్దరు వ్యక్తులపై దాడికి దిగగా వారు బ్రతుకుజీవుడా అంటూ ప్రాణాలు కాపాడుకుని పరుగులు తీశారు. తీవ్రంగా గాయపడ్డ ఇద్దరు వ్యక్తులను చికిత్స నిమిత్తం కృష్ణగిరి ఆస్పత్రికి తరలించారు. ఇదిలా ఉండగా పాఠశాలలో చిరుతను చూసిన బాలికలు పరుగులు తీశారు. అనంతరం చిరుత పులి పాఠశాల నుంచి పక్కనే ఉన్న కాలనీలోని జనావాసాల్లో ప్రవేశించింది. దీంతో కాలనీ వాసులు హడలెత్తిపోయారు. విషయాన్ని తమిళనాడు అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం కాలనీలో దాక్కుని ఉన్న చిరుతను ఎట్టకేలకు అటవీ సిబ్బంది బంధించారు. దీంతో అక్కడి ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# నాపై నమ్మకంతో కీలక శాఖలు కేటాయించిన సిఎంకు కృతజ్ఞతలు: మంత్రి నారా లోకేష్

**విజయవాడ జూన్ 15 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్‌టీజీ శాఖలను నాపై నమ్మకం ఉంచి కేటాయించిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు అంటూ సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ పెట్టారు ఏపీ మంత్రి నారా లోకేష్ అయితే, తాను మంద్రిగా 2019లో పనిని ఎక్కడ ఆపానో,అక్కడి నుండే తిరిగా ప్రారంభిస్తాను అన్నారు. వచ్చే 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న వాగ్దానాన్ని నెరవేర్చడానికి ప్రతి అవకాశాన్ని చేజిక్కించుకుంటా..ఈసారి, ఆంధ్రప్రదేశ ఉద్యోగాల కల్పనలో ఇతర రాష్ట్రాలకు తీవ్రమైన పోటీ ఇస్తుందన్నారు. ఐటీ ఎలక్ట్రానిక్ కంపెనీలను ఆకర్షించడానికి, రాష్ట్రం నుంచి వలస వెళ్లాల్సి వచ్చిన మన యువతకు ఉద్యోగాలు కల్పించడానికి నేను 2019లో వదిలిపెట్టిన చోటు నుండే పనిని తిరిగి పునఃప్రారంభిస్తాను..నాపై నమ్మకం ఉంచి విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్‌టీజీ శాఖలు



కేటాయించిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు అని పేర్కొన్నారు లోకేష్. పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగా చేసిన నా గత అనుభవం ఇప్పుడు జీవనోపాధి విద్యను రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళ్లడానికి ఉపయోగపడుతుందని నమ్ముతున్నాను అని పేర్కొన్నారు మంత్రి లోకేష్..మన యువతకు అభివృద్ధి చెందుతున్న పరిశ్రమల్లో ఉద్యోగాలు నైపుణ్యం కల్పించడానికి నా తాజా ప్రయాణాన్ని ప్రారంభిస్తా..నాడు పల్లె సేవే పరమాత్ముడి సేవ అని భావించి పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగా గ్రామాల రూపురేఖలు మార్చాను. ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రిగా అనేక కంపెనీలు తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాను. గత అనుభవం నేర్పిన పాఠాలతో ఇప్పుడు మరింత సమర్థవంతంగా పని చేస్తాను. యువగళం పాదయాత్రలో కేజీ నుండి పీజీ వరకూ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తానని హామి ఇచ్చాను. స్టాన్‌ఫోర్డ్ లో చదువుకున్న నాకు గ్రామీణ విద్యా వ్యవస్థను బలోపేతం చేసే అవకాశాన్ని ఒక పవిత్రమైన బాధ్యతగా స్వీకరిస్తున్నాను. రాష్ట్రానికి ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు తెచ్చి పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పని చేస్తాను అని మంత్రి నారా లోకేష్.ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## పుంగనూరులో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి, ఎంపి మిథున్‌లకు నిరసన సెగ

**పుంగనూరు,జూన్ 15 ప్రభాతవార్త** రాష్ట్రంలో గత ప్రభుత్వంలో సిఎం తరువాత అంతా తనే అయి నడిపించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఆయన స్వంత నియోజకవర్గ కేంద్రంలో శనివారం నిరసన సెగ తగిలింది. వేలాదిగా చేరిన తెలుగుదేశం శ్రేణులు పెద్దిరెడ్డి గో బ్యాక్ అంటూ రోడ్లపైకి రావడంతో పట్టణంలో ఉద్రిక్తత నెలకొంది. ఈవిషయం తెలుసుకున్న ఎమ్మెలే య్ర పెద్దిరెడ్డి తిరుపతి నుంచినే తన పుంగనూరు పర యటనను రద్దుచేసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. రాష్ట్రంలో ఎన్నికలలో చాలా తక్కువ తేడాతో పుంగనూరు ఎమ్మెల్యేగా గెలుపొందిన పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి శనివారం తన కుమారుడు, రాజంపేట ఎంపి మిధున్‌రెడ్డితో పాటూ పుంగనూరు పర్యటన ఖరారుచేసుకున్నారు. ఈమేరకు శనివారం ఉదయం పట్టణంలో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించడానికి నిర్ణయించుకున్నారు. అయితే, ఈవిషయం తెలియడంతో తెలుగుదేశం పార్టీశ్రేణులు పెద్దఎత్తున పట్టణానికి చేరుకున్నాయి. గతంలో తమ నాయకుడు చంద్రబాబునాయుడు ప్రతిపక్ష నాయకుడి హోదాలో పుంగనూరు బైపాస్‌లో వెడుతుండగా రాళ్ళతో కొట్టించారని,కుప్పంలో ఆయన నియోజకవర్గంలోనే రానివ్వలేదనే ఆగ్రహంతో పెద్దిరెడ్డి గోబ్యాక్ అంటూ పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్‌లో బైటాయించి ఆందోళనకు దిగారు. ఇదే క్రమంలో పిఎంకే ఉడా మాజీ ఛైర్మన్ వెంకటరెడ్డియాదవ్ ఇంటి వద్ద కూడా ఆందోళనాకారులు గుమికూడారు. వేలాదిగా తెలుగుదేశం కార్యకర్తలు ఆగ్రహావేశాలతో రగలిపోయాయి. పిఎంకే మాజీ ఛైర్మన్ వెంకటరెడ్డి ఇంటి వద్ద ఆందోళనా కారుల గుంపును పోలీసులు చెదరగొట్టారు. ఈసందర్భంగా తెలుగుదేశం నాయకులు శ్రీకాంత్,సివిరెడ్డిలు మాట్లాడుతూ వైకాపా నేతల అనుచరులు అంబేద్కర్ విగ్రహం వద్దచేరుకుని మా పెద్దాయన వస్తున్నాడు, మీ అంతు చూస్తాడని రెచ్చగొట్టేలా చర్యలు చేపట్టారని,దీని పర్యవసనంగానే తెలుగుదేశం కార్యకర్తలు రోడ్డుపైకి రావాల్సి వచ్చిందన్నారు. పుంగనూరు పట్టణంలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,మిధున్‌రెడ్డిలు తమ పర్యటనలను వాయిదా వేసుకున్నారు. ఈవిషయం తెలియడంతో ఆందోళనాకారులు వెనక్కు తగ్గారు.



### కువైట్ అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా

**శ్రీకాకుళం, జూన్ 15 ప్రభాతవార్త ప్రతినిధి:** కువైట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం జింకిభద్రకు చెందిన తామాడ లోకనాథం (31) మృతి చెందారు. నెల రోజుల క్రితం స్వగ్రామానికి వచ్చి గత నెల 11న కువైట్ వెళ్లారు. ఎన్‌బిపిసి కంపెనీ అపార్ట్‌మెంట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో రాష్ట్రానికి చెందిన ముగ్గురు మృత్యువాత పడ్డారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరి 5లక్షల రూపాయలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. శనివారం ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, పలాస ఆర్‌డిఓ భరత్‌నాయక్ జింకిభద్ర వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి 5లక్షల రూపాయల చెక్కును ఆ కుటుంబానికి అందజేశారు. మృతుడికి తల్లిదండ్రులు చిరంజీవి, నారాయణమ్మ ఉన్నారు.

## శ్రీకృష్ణతేజ సేవలు ఉద్యోగులు, యువతకు స్ఫూర్తి

### - డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ అభినందన



**అమరావతి, జూన్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ బాలల హక్కుల కమిషన్ పురస్కారానికి ఎంపికైన ఐఎఎస్ అధికారి ఎంవిఆర్ శ్రీకృష్ణ తేజకు అభిందనలు అని రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. మన రాష్ట్రానికి చెందిన శ్రీకృష్ణతేజ కేరళ రాష్ట్రంలోబాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రజా సంక్షేమం, పేదల అభ్యున్నతికి కృషిచేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం త్రిసూర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతల్లో ఉన్న ఆయన ఆ జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణకు ఉత్తమ విధానాలు అనుసరించారని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో కేరళ వరదల విపత్తు సమయంలో శ్రీకృష్ణతేజ విధి నిర్వహణలోచూపిన అంకితభావాన్ని ఆ రాష్ట్ర ప్రజలు మరిచిపోలేదన్నారు. ఆయన మరింతగా సేవలు అందిస్తూ, ఉద్యోగులకు, యువతకు స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షిస్తున్నట్టు డిప్యూటీ సిఎం పవన్ పేర్కొన్నారు.



### కిషన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన 'పెమ్మసాని'

**అమరావతి, జూన్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కిషన్‌రెడ్డి నిబద్ధత, అనుభవం కలిగిన నాయకుడు..అలాంటి నాయకుడితో కలిసి పనిచేయటం గర్వంగా ఉంది..అంటూ పెమ్మసాని పేర్కొన్నారు. కాగా తెలంగాణ నుంచి కిషన్‌రెడ్డి, ఎపి నుంచి పెమ్మసాని చంద్రశేఖర్‌లకు కేంద్ర కేబినేట్‌లో చోటు దక్కిన సంగతి విదితమే.

## దుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి శ్రీనివాస్

**ఇంద్రకీలాద్రి, జూన్ 15, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను శనివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి శ్రీనివాస్ తమ కుటుంబసభ్యులతో కలిసి దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయ ఇఒ కెఎస్ రామారావు దుర్గమ్మ దర్శన ఏరా ్పట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఏలూరుకు చెందిన నక్కా వరప్రసాద్, ఆయనకుటుంబ సభ్యులు రు.1,00,116ల విరాళాన్ని శనివారం విరాళంగా ఇఒ కెఎస్ రామారావుకు అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శన ఏరా ్పట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేద పండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ ఆలయంలో జరిగే ధర్మపథంలో భాగంగా శనివారం బెంగుళూరుకి చెందిన నాట్యాచారిణి స్మితా శ్రీపతి నేతృత్వంలో ఆమె శిష్యబృందం భరతనాట్య ప్రదర్శనతో భక్తులను అలరించారు. తీర్థ, షాహాలియా, గేయామృత, చాందిని, కష్వి, భవ్య, నిర్విఘ్న, లాలిత్య, అదితి, లోచన, శ్రద్ధ తదితర కళాకారులు నవదుర్గావైభవం, పుష్పాంజలి, నాగపథం, దేవిస్తుతి (గిరిజాకళ్యాణం) బ్రహ్మామొక్కటే, తిరుతిరు, త్రిమాత స్తుతి తదితర కీర్తనలకనుగుణంగా భరతనాట్య ప్రదర్శనతో భక్తులను సమ్మోహితులను చేశారు.



నిత్యాన్నదాన పథకానికి దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేత

# తిరుమల సమాచారం

## వరుస సెలవులు.. - వెంకన్న భక్తులకు దర్శన కష్టాలు



**తిరుమల,జూన్ 15 ప్రభాతవార్తప్రతినిధి:** వరుసగా మూడురోజులు సెలవులు రావడం...వారాంతం కావడంతో శనివారం ఉదయానికి తిరుమలలో భక్తులు భారీగా పెరిగారు. ఉదయం 5గంటలకే వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్ లోని కంపార్టుమెంట్లు అన్నీ నిండిపోయి భక్తుల లైన్లు రెండుకిలోమీటర్లు వెలుపలకు చేరాయి. భక్తుల రద్దీ విపరీతంగా కొనసాగుతోంది. సామాన్య భక్తులు తిరుమలలో స్వామివారి దర్శనానికి 24గంటలుపాటు నిరీక్షించాల్సిన అవసరం ఏర్పడింది. తిరుమలకు చేరుకున్న భక్తులకు వెలుపల క్యూలైన్లలోనే దేవుడు కనిపిస్తున్నాడని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంపార్టుమెంట్లలోనికి చేరుకున్న భక్తులకు 18గంటలు సమయం పడుతుండటంతో ఇబ్బందులకు గురవుతున్నారు. శనివారం స్వామివారిని దర్శించుకుంటే అంతా మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం. శనివారం సాయంత్రానికి సర్వదర్శనం కోసం భక్తులు కల్యాణ వేదిక వద్దకు బారులుతీరారు. తిరుమలలో వున్నభక్తులకు క్యూలైన్లలో అన్నప్రసాదాలు, టీ,మజ్జిగ పంపిణీచేస్తున్నారు. సాయంత్రంవరకు 50వేలమంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు. ఈ రద్దీ 17వతేదీ సోమవారం వరకు కొనసాగుతుంది. భక్తుల రద్దీ క్యూలైన్లను ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, పిఆర్ఓ నీలిమ, ఇతర అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

## కూటమిలో పవన్ నాయకత్వం కీలకం

### - ఉపముఖ్యమంత్రిగా ఉన్నతమైన సేవలందించాలి - తిరుమలలో నటుడు ధరమ్‌తేజ్

**తిరుమల,జూన్ 15 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్నీ మంచి చేస్తుందని, పవన్ నాయకత్వంలో ప్రభుత్వం మరింత హుందాగా ఉంటూ సుపరిపాలన సాగిస్తుందని సినీనటుడు, పవన్‌కల్యాణ్ మేనల్లుడు ధరమ్‌తేజ్ తెలిపారు. ఎంతో అనుభవం ఉన్న ,పరిపాలన దక్షత కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పవన్ కల్యాణ్ పనిచేయడం ప్రజలకు మంచిజరుగుతుందన్నారు. ఇటీవల ఎన్నికల్లో పవన్‌కల్యాణ్ గెలుపుకు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని మొక్కుకున్నానని, మేనమామ గెలవడంతో తన కోరిక తీరిందని, మొక్కులు తీర్చుకున్నానన్నారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ధరమ్‌తేజ్ అనుచరులతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. కాగా పవన్‌కల్యాన్ గెలుపుతో ఆయన శుక్రవారం రాత్రి కాలినడకన అలిపిరి మెట్ల మార్గంలో తిరుమలకు చేరుకున్నారు.



## అమరావతి కాస్మోపాలిటిన్ సిటీగా రూపుదిద్దుకుంటుంది

### - కూటమి విజయంతో ఆంధ్రప్రదేశ వేగంగా అభివృద్ధి చెందుతుంది :సినీనటుడు సుమన్



**తిరుమల,జూన్ 15 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రప్రజలు ఇచ్చిన మంచి తీర్పుతో రాజధానిగా అమరావతిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే అవకాశం కలిగిందని, రాబోయే రోజుల్లో అమరావతి కాస్మోపాలిటిన్ సిటీగా రూపుదిద్దుకుంటుందని సినీనటుడు సుమన్ తెలిపారు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా అనుభవంతో అమరావతి వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రావడం సంతోషకరమన్నారు. అన్ని వర్గాలకు మంచి చేసేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో సుమన్ ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో మంచులక్ష్మి, ప్రగ్యాజైస్వాల్

**తిరుమల,జూన్ 15 ప్రభాతవార్తప్రతినిధి :** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు సినీనటులు మంచులక్ష్మి, ప్రగ్నాజైస్వాల్ తెలిపారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# వైకుంఠంలో భక్తుల మొర వినేవారేరి?

## - కనిపించని ఉచిత టెలిఫోన్‌లు, ఫిర్యాదు బాక్సులు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సామాన్యభక్తులకు త్వరితగతిన సంతృప్తికర దర్శనమ్ చేయించడమే ధ్యేయమని చెబుతున్న తిరుమల తిరుపతి దేవస్థానమ్ అధికారులు ఆచరణలో విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సాధారణరోజుల్లోనేగాక వారాంతం, ప్రత్యేక పర్వదినాలు వంటి రద్దీరోజుల్లో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనికి చేరుకున్న భక్తుల సౌకర్యాలు, కష్టాలు వినేనాధుడే కనిపించడు. ఇదేమని అడిగినా భక్తులకు సరైన సమాధానం మాత్రం దొరకదు. ఇదీ గత కొంతకాలంగా తిరుమలలో సామాన్యభక్తులు ఎదుర్కొంటున్న వెంకన్న దర్శన కష్టాలు. పైకి మాత్రం అధికారులు అంతా బాగానే ఉందని ప్రకటనలు చేస్తున్నా ప్రత్యక్షంగా భక్తులు పడతున్న ఇబ్బందులు మాత్రం వినేవాడే లేకపోతున్నాడు. తిరుమలలో వైకుంఠమ్ 1, వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లలో 62కంపార్టుమెంట్లు ఉన్నాయి. ఒక్కోకంపార్టుమెంట్ సామర్థ్యం 400మంది భక్తులు. ప్రతినెలా శుక్రవారం టిటిడి నిర్వహించే "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమంలోనూ భక్తులు తమకు ఎదురైన కష్టాలు మొరపెట్టుకుంటుండటం విశేషం. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం గత రెండేళ్ళుగా తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అశేషంగా రెట్టింపవుతోంది. ప్రతిరోజూ లక్షమందివరకు భక్తులు తిరుమలకు చేరుకుంటున్నారు. సరాసరి రోజుకు సాధారణ రోజుల్లో 80వేలమంది నుండి 90వేలమంది వరకు భక్తులకు స్వామివారి దర్శనం చేయిస్తున్నారు.ఇంతమంది భక్తులు గంటల తరబడి నిరీక్షించి ,అసహనం వ్యక్తం చేయడం తప్ప మార్పు లేకపోతోందని ఆవేదన వెలిబుచ్చిన సందర్భాలు అనేకం. కొన్నినెలల క్రిందట తిరుమలలో వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో వేచివుండే భక్తులకు అన్నప్రసాదాలు కూడా సక్రమంగా పంపిణీచేయడంలేదని పలువురు భక్తులు టిటిడి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అంతేగాక తిరుమలేశుని దర్శనం కోసం ఎన్నో వ్యయప్రయాసలకోర్చి వస్తున్న సామాన్యభక్తులకు దర్శనం,కంపార్టుమెంట్లలో సదుపాయాలు గురించి ఫిర్యాదు చేయడానికి వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కంపార్టుమెంట్లలో వేచివుండే సమయంలో భక్తులకు కలిగే అసౌకర్యంపై పరిష్కారానికి సూచనలు, సలహాలతో బాటు ఫిర్యాదు చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. గంటల తరబడి వేచిఉండే భక్తులను కలసి సమస్యలు తెలుసుకునేందుకు వీలుగా సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటుచేయాలని సూచించారు.అయితే ఇదీ ఇంతవరకు అమలుకాలేదు. పైగా నిరీక్షిస్తున్న భక్తులకు దర్శనం కోసం వదిలే సమయం కూడా చెప్పేవారు లేకపోతున్నారనేది పలువురు భక్తులు వ్యక్తం చేసే ఆవేదన. -టైమ్‌స్లాట్, ఆన్‌లైన్ భక్తులకూ తిప్పలే!: కలియుగవైకుంఠవాసుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాలు పలు రకాలుగా తిరుమల తిరుపతి దేవస్థానమ్ అమలుచేస్తోంది. ఇందులో ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనాల టిక్కెట్లతో బాటు ఆర్జితసేవలకు సంబంధించిన టిక్కెట్లు 90రోజుల ముందుగానే విడుదల చేసి ,అందుకున్న భక్తులు తమకు ఇష్టమైన రోజు తిరుమలకు వస్తుంటారు. వీరితోబాటు తిరుపతిలో ఏరోజుకారోజు జారీ అవుతున్న ఉచిత సర్వదర్శనమ్ టైమ్‌స్లాట్ టోకెన్లు, కాలినడక భక్తులకు దివ్యదర్శనం టోకెన్లు అందుకున్న భక్తులు తిరుమలకు చేరుకుంటే వీరికి క్యూలైన్లలోనికి ప్రవేశించే సమయంలోనే కష్టాలు చవిచూస్తున్నారు. నిర్దేశించిన సమయంలో క్యూలైన్లలోనికి చేరుకుంటే అక్కడ విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది ఈ భక్తుల పట్ల వ్యవహరిస్తున్న తీరు ఆవేదనగా మారింది. తీరా కిలోమీటర్లుకు దూరం ఉన్న క్యూలైన్ల నుండి వైకుంఠమ్ కంపార్టుమెంట్లలోనికి చేరుకుంటే అక్కడ భక్తుల సహనాన్ని పరీక్షిస్తుంటారు. రద్దీరోజుల్లో ఆన్‌లైన్ భక్తులకు గంటలుగంటలు సమయం నిరీక్షణ తప్పడంలేదు.

## చంద్రబాబు, లోకేష్‌లపై తప్పుడు వ్యాఖ్యలు చేసిన 'పొన్నవోలు'పై కేసు నమోదుచేయాలి

### - టిడిపి పరిశోధన, సమాచార కమిటీ సభ్యుడు తోపూరి గంగాధర్ డిమాండ్, పోలీసులకు ఫిర్యాదు

**అమరావతి, జూన్15, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌లపై పొన్నవోలు సుధాకర్‌రెడ్డి యూట్యూబ్‌లో విడుదల చేసిన వీడియోల్లోఅనుచిత వ్యాఖ్యలు చేశారంటూ, పొన్నవోలుపై కేసు నమోదుచేసి తగు చర్యలు చేపట్టాలని మంగళగిరి రూరల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకే టిడిపి పరిశోధన, సమాచార కమిటీ సభ్యుడు తోపూరి గంగాధర్ ఫిర్యాదు చేశారు. జనన్నను వేటాడారని, జగన్‌ను చంపేస్తే ఏందని చంద్రబాబు అన్నట్టు 'పొన్నవోలు' తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని గంగాధర్‌ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని రైతులు ఇచ్చిన 33 వేల ఎకరాల్లో 35 ఇంచులు కూడా తను, అప్పటి మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి టిడిపి నాయకులను టచ్ కూడా చేయనీయలేదని గప్పాలు కొట్టుకున్నారని అన్నారు. పొన్నవోలుకు, ఆర్కేకు రూ.150 కోట్లు ఆఫర్ ఇచ్చారని 'పొన్నవోలు' చెప్పారని, రూ.150 కోట్లు ఆఫర్ ఎవరిస్తానన్నారో, అందుకు ఆధారాలేంటో పొన్నవోలు బయటపెట్టాలన్నారు. పొన్నవోలు అదనపు అడ్వకేట్ జనరల్‌గా వైఎస్సార్సీ కార్యకర్తలా జగన్‌రెడ్డికి కొమ్ముకాశారన్నారు.

RailTel Corporation of India Limited
(A Govt. of India Undertaking)
CIN No. L64202DL2000GOI107905
VACANCY NOTICE
No. RCIL/2024/P&A/02/SR Dt:14.06.2024
RailTel, Southern Region invites applications from eligible candidates for "Engagement on Contractual Basis for Signaling & Ground Infra work for 4G-LTE Projects of RailTel". Detailed "Eligibility Criteria for Each Post given at Vacancy Notice" published at RailTel Website www.railtelindia.com. Addition/ Modification of Posts, Eligibility, If any will be updated at RailTel website only. Further, applicants are requested to check regular updates against this vacancy at RailTel website only.
Regional Office:1-10-39 to 44, 6A, 6th Floor, Gumidelli Towers, Begumpet Airport Road, Begumpet, Hyderabad – 500016

ఫోన్ ట్యాపింగ్, గొర్రెల స్కాం విషయం అలావుంచితే కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు బిఆర్ఎస్ హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోళ్లు, పవర్‌ప్లాంట్ల నిర్మాణాలలోనూ భారీగా అక్రమాలు జరిగాయని ఫిర్యాదులు రావడంతో వాటిపైనా సర్కారు విచారణకు ఆదేశించింది. ఇందులో కాళేశ్వరం ప్రాజెక్టుపై జుడిషియల్ విచారణసాగుతోంది. ఈ విచారణలో భాగంగా అప్పట్లో ఈప్రాజెక్టులో పనిచేసిన ఇంజినీర్లందరిని విచారణ కమిషన్ వరుసగా విచారిస్తోంది. ఈ క్రమంలోనే అనేకమంది ఇంజినీర్లు గతప్రభుత్వం ఒత్తిడిమేరకు తాము అనేక తప్పిదాలకు పాల్పడినట్లుఅంగీకరించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజ్‌లోని కొన్ని పిల్లర్లుకుంగిపోవడం, మరి కొన్ని కూలేందుకు సిద్ధంగావుండడం జరిగిందని ఈప్రాజెక్టు నిర్మాణంలో పాలుపంచుకున్న ఇంజినీర్లు వెల్లడించడం గమనార్హం. దీంతో ఈ కేసులోనూ కొందరు నాయకులు, ఇంకొందరు అధికారులను విచారణ కమిషన్ దోషిగా తేల్చేపనిలో వుందనితెలుస్తోంది. కేసులో విచారణ కమిషన్ మాజీ సిఎం కెసిఆర్‌ను విచారించే వీలుందని సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టు విషయం ఇలావుంటే నాటి బిఆర్ఎస్‌హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోళ్లతో పాటు పవర్‌ప్లాంట్ల నిర్మాణంలోనూ అక్రమాలు జరిగాయనికాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తుండగా ఇప్పుడు ఇందులోని నిజనిజాలను వెలికితీసే పనిలోవుంది. అప్పట్లో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంనుంచి అధికధరకు అవసరం లేకున్నా విద్యుత్ కొనడంవల్ల రాష్ట్రంపై రూ.వేలకోట్ల భారంపడిందని దీనిపై విచారణ జరుపుతున్న ఉన్నతాధికారుల బృందం ఇప్పటికే నిర్ధారణకు వచ్చింది. ఈ విషయంలో అప్పట్లోకీలకంగా వ్యవహరించిన విద్యుత్ అధికారుల వాంగ్మూలాలను కూడా వారు తీసుకున్నారు. ఇక చివరగా పవర్‌ప్లాంట్ల నిర్మాణంలో జరిగిన అక్రమాలు. యాదాద్రి మొత్తంమీద రాష్ట్రంలో అధికారంలో వున్న కాంగ్రెస్‌పార్టీ నాటి బిఆర్ఎస్ పాలనలో జరిగిన అక్రమాలపై విచారణ చేస్తామని చెప్పినట్లుగానే చేయడం గమనార్హం.

# గోల్‌మాల్ వ్యవహారాలపై కాంగ్రెస్ సర్కారు విచారణ

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

గత బిఆర్ఎస్ సర్కారు ఏలుబడిలో జరిగిన గోల్‌మాల్ వ్యవహారాలపై కాంగ్రెస్ సర్కారు ముందుగా ప్రకటించినట్లుగానే విచారణలు మొదలు పెట్టింది. ఫోన్ ట్యాపింగ్ మొదలుకొని గొర్రెల స్కాం, కాళేశ్వరం ప్రాజెక్టు, విద్యుత్ కొనుగోలు, పవర్ ప్లాంట్ల నిర్మాణాల వరకు అప్పట్లో జరిగిన అవకతవకలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం విచారణకు ఆదేశించగా దీనికి సంబంధించి దర్యాప్తు సంస్థలు, విచారణ కమిషన్ వేగంగా దర్యాప్తు చేయసాగాయి. ఇందులో ఫోన్‌ట్యాపింగ్, గొర్రెల స్కాంలో నిందితుల అరెస్టు జరగగా కాళేశ్వరం ప్రాజెక్టు, విద్యుత్ కొనుగోళ్లు, పవర్ ప్లాంట్ల నిర్మాణాలకు సంబంధించి త్వరలో అరెస్టులు జరిగే అవకాశాలున్నాయి. ఇక నాటి సర్కారు హయాంలో జరిగిన అక్రమాలకు సంబంధించి గొర్రెల స్కాంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగడం సంచలనం రేపింది. ఈ స్కాంకు సంబంధించి కొందరు నాయకులు, ఇంకొందరు అధికారులను ఈడీ విచారించనుందని తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు, విద్యుత్ కొనుగోలు, పవర్ ప్లాంట్ల నిర్మాణాల విషయంలోనూ ఇదే తరహాలో జరగనుందని సమాచారం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక తొలిసారి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ సర్కారు నాటి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై నిగ్గు తేల్చేందుకు సిద్ధమయ్యింది. ఇందులో మొదటగా చెప్పుకోవాల్సింది ఫోన్ ట్యాపింగ్ గురించి. అప్పట్లో పిసిసి అధ్యక్షుడుగా వున్న ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి ఫోన్ తమ పార్టీ అధికారంలోకి రాగానే దీనిపై కచ్చితంగా విచారణ చేస్తామని దోషులను కఠినంగా శిక్షిస్తామని చెప్పడం తెలిసిందే. రేవంత్ రెడ్డి చెప్పినట్లుగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రేవంత్ రెడ్డి సిఎం అయ్యారు. అయితే రేవంత్ రెడ్డి సిఎం కాగానే ఫోన్ ట్యాపింగ్‌పై విచారణకు ఆదేశించలేదు. ఈ వ్యవహారం యాధృచ్ఛికంగా వెలుగు చూడడం గమనార్హం. డిసెంబర్ నెలలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరగా మార్చి నెల మొదటి వారంలో అంటే నాలుగు నెలలు ఆలస్యంగా ఫోన్ ట్యాపింగ్ వెలుగు చూసింది. మార్చి నెలలో జరిగిన పోలీసు అధికారుల బదిలీలలో ఎస్ఐబిలో ఫోన్ ట్యాపింగ్ విభాగం డిఎస్‌పిగా పనిచేసిన దుగ్యాల ప్రణీత్ రావు అక్కడినుంచి సిరిసిల్లా జిల్లాకు బదిలీ కాగా ఆయన స్థానంలో వచ్చిన మరో అధికారి ఈ విభాగంలో కంప్యూటర్లు, ఇతర ఉపకరణాలన్నీ చిందర వందరగా పడివుండడం, కొన్ని వస్తువులు కాలిపోయిన స్థితిలో వుండడాన్ని గమనించి దీనిపై పై అధికారులకు సమాచారం అందించారు. నిఘా విభాగం పరిధిలో వుండే ఎస్ఐబిలోని ఫోన్ ట్యాపింగ్ విభాగంలో గతంలో ఏనాడు ఇటువంటి పరిస్థితులు జరగలేదు. దీంతో వెంటనే అప్రమత్తమైన ఉన్నతాధికారులు ఇక్కడి నుంచి బదిలీ అయిన డిఎస్‌పి ప్రణీత్




రావును విచారించగా ఫోన్ ట్యాపింగ్ విభాగంలో జరిగిన అక్రమాలు రట్టయ్యాయి. ఒకవేళ ఫోన్ ట్యాపింగ్ విభాగంలోని కంప్యూటర్లు, ఇతర ఉపకరణాలు అన్నీ సవ్యంగా వుండివుంటే, ఎలాంటి వస్తువులు కాలిపోకుండా వుంటే ఫోన్ ట్యాపింగ్ విభాగంలో జరిగిన అక్రమాలు శాశ్వతంగా సమాధి అయి వుండేవని దీనిపై విచారిస్తున్న అధికారులు చెబుతున్నారు. గత బిఆర్ఎస్ హయాంలో ఫోన్ ట్యాపింగ్ విభాగంలో అనేక అక్రమాలు జరిగాయని ప్రణీత్‌రావు చెప్పడంతో దీనిపై ఈ విభాగం అదనపు ఎస్‌పి రమేష్ దీనిపై వెంటనే పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అక్కడ కేసు నమోదయ్యింది. ఈ కేసులో నిందితుడుగా డిఎస్‌పి ప్రణీత్‌రావు సహా మరికొందరిని చేర్చారు. వెంటనే ఈ కేసులో ప్రణీత్‌రావును అరెస్టు చేయడం, కస్టడీలోకి తీసుకుని విచారించడం జరిగాయి. అనంతరం అతడిచ్చిన సమాచారం మేరకు భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్‌పి భుజంగరావు, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ వింగ్ అదనపు డిసిపి తిరుపతన్నలను అరెస్టు చేశారు. దీని తరువాత వారిచ్చిన వాంగ్మూలం ఆధారంగా హైదరాబాద్ సిటీ టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావును అరెస్టు చేశారు. ఇలా ఈ కేసులో నలుగురిని అరెస్టు చేయడం, వారిని కస్టడీలోకి తీసుకుని విచారించడం జరిగాయి. వీరంతా ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో వున్నారు. కాగా ఈ నలుగురు ఇచ్చిన వాంగ్మూలం పోలీసు శాఖలో ప్రకంపనలు రేపాయి. నాటి ఎస్ఐ బి బాస్ ప్రభాకర్ రావుతో పాటు మీడియా అధినేత శ్రవణ్ రావుల ఆదేశాల మేరకే తాము ఈ తప్పుడు పనులకు పాల్పడినట్లు నలుగురు అధికారులు వెల్లడించారు. బిఆర్ఎస్ హయాంలో ప్రతిపక్షాలను టార్గెట్ చేయడంతో పాటు వారి ఫోన్‌లను విచ్చలవిడిగా ట్యాపింగ్ చేశామని, ఉప ఎన్నికలతో పాటు సాధారణ ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేతలకు డబ్బులు చేరకుండా చూడడంతో పాటు అధికార పార్టీ అభ్యర్థులకు పోలీసు వాహనాలలోనే డబ్బులను తరలించామని వారు చెప్పడం సంచలనం రేపింది. దీంతో ఈ కేసులో నిందితులుగా వుండి అమెరికాకు పారిపోయిన ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావుతో పాటు మీడియా అధినేత శ్రవణ్ రావులను అరెస్టు చేసేందుకు పోలీసు శాఖ ఇంటర్ పోల్ సహాయాన్ని అర్థించింది. వీరిపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసేందుకు సంబంధించిన ప్రక్రియ వేగంగా సాగుతోంది. ఇక గొర్రెల స్కాం విషయానికి వస్తే గత ఏడాది నవంబర్‌లో ఈ గోల్‌మాల్ వెలుగు చూసింది. ఎపిలోని కొందరు రైతుల వద్ద గొర్రెలు ఖరీదు చేసి వారికి రెండు కోట్ల పదిలక్షల రూపాయలను ఎగ్గొట్టినందుకు నమోదైన చీటింగ్ కేసు ఆ తరువాత భారీ స్కాంగా మారడంతో పాటు ఏకంగా నాటి పాలకులతో పాటు అప్పట్లో కీలకంగా వ్యవహరించిన అధికారుల మెడకు చుట్టుకునేలా వుంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పథకం వాస్తవంలో గొర్రెలు, మేకల పెంపకం దారులకు ఎంత గానో ప్రయోజనకరంగా వుంటుందని భావించగా చివరకు ఏకంగా వెయ్యి కోట్ల రూపాయల భారీ కుంభకోణానికి దారితీయడం గమనార్హం. ఈ స్కాంలో మొదట గచ్చిబౌలి, నాంపల్లి పోలీసు స్టేషన్‌లలో వేరు వేరుగా కేసులు నమోదయ్యాయి. తెలంగాణలో మంచి బ్రీడ్ గొర్రెలను రైతులకు అందించేందుకు ఈ పథకం ప్రవేశపెట్టగా ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు పశు సంవర్ధక శాఖ అధికారులు వెళ్లి మేలు రకంగా వున్న గొర్రెలను కొని ఇక్కడి రైతులకు సబ్సిడీగా అందించాల్సి వుండగా దానికి విరుద్ధంగా పశు సంవర్ధక శాఖ అధికారులు మధ్యవర్తులు, దళారులతో మాట్లాడి వారిని గొర్రెల రిసైక్లింగ్‌కు ముందుగానే ఒప్పించి వారికి కమీషన్ ఇచ్చి, వారి ద్వారా తమకు నచ్చిన జీవాలను కొన్నట్లు ఎసిబి విచారణలో తేలింది. ఇందులో మేలురకం జీవాలు ఎన్ని? మేలు రకంకానివి ఎన్ని?అనేదానిపై లెక్కలు లేవని ఎసిబి అధికారుల విచారణలో తేలింది. దీని తరువాత వీటిని తెలంగాణలో తాము ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇచ్చి ఫోటోలు దిగిన తరువాత వాటిని మరో బృందం లబ్ధిదారులకు, ఆ తరువాత ఇంకో బృందం లబ్ధిదారులకు ఇలా పది అంతకు ఎక్కువసంఖ్యలో లబ్ధిదారులకు ఇవ్వడం ద్వారా పశుసంవర్ధక శాఖ అధికారులు స్కాంకు పాల్పడినట్లు ఎసిబి అధికారులు తేల్చారు. ఈ క్రమంలో లబ్ధిదారులకు కొంత మేర నగదు ఇచ్చి వారు ఎక్కడ ఎవరికీ చెప్పకుండా చూసినట్లు తేలింది. గొర్రెల కోసం గట్టిగా కోరిన కొందరు లబ్ధిదారులకు మాత్రమే గొర్రెలు, మేకలకు ఇచ్చారని, నగదుకు ఒకే అన్నవారికి కొంత మేర డబ్బులు ఇచ్చేసి ఎవరు మాట్లాడకుండా చేయగలిగారని, ఈ క్రమంలోనే దళారులు, మధ్యవర్తులతో పశు సంవర్ధక శాఖ అధికారులు కుమ్మక్కయ్యారని ఎసిబి గుర్తించింది. ఇందుకోసం సర్కారుకు ఇచ్చిన బిల్లులన్నీ నకిలీవని, వాహనాల నంబర్లు కూడా నకిలీవని ఎసిబి విచారణలో తేలింది. ఈ పథకం కోసం సర్కారు అప్పట్లో నాలుగు వేల కోట్ల రూపాయలకు పైగా వెచ్చించగా ఇందులో వెయ్యి కోట్ల రూపాయలు దారి మళ్లినట్లు ఎసిబి తేల్చింది. ఈ స్కాంలో ఇప్పటి వరకు ఆరుగురు అరెస్టయ్యారు. ఇందులో తాజాగా అరెస్టయిన పశు సంవర్ధక శాఖ మాజీ సీఈఓ సభావత్ రాంచందర్ నాయక్, ఓఎస్‌డి కల్యాణ్ కుమార్‌లు ఈస్కాంలో కీలక భూమిక వహించినట్లు తేలింది. ఈ స్కాం వెయ్యి కోట్ల రూపాయల వరకు వుండడంతో దీనిపై విచారించేందుకు ఈడీ అధికారులు రంగంలో దిగి పూర్తి వివరాలు ఇవ్వాలని ఎసిబితో పాటు పశు సంవర్ధక శాఖ అధికారులకు లేఖలు రాశారు. ●

ఒడిశా

నవీన్ పట్నాయక్ పార్టీ ఓడిపోవడం ఎంత ఆశ్చర్యకరమో, ఒడిశాలో బిజెపి అధికారంలోకి రావడం కూడా అంతే ఆశ్చర్యకరం. ఐదు సార్లు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన పట్నాయక్ దేశంలోని అతిరథ రాజకీయ నాయకుల్లో ఒకరు. ఆయన పార్టీ అయిన బిజూజనతాదళ్ (బిజెడి)నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించి ఒడిశాను అనేక రంగాలలో అగ్రగామిగా నిలిపింది. దేశంలో అత్యధికకాలం ముఖ్యమంత్రులుగా ఉన్న ముగ్గురిలో ఆయన ఒకరు. 2000 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపితో పొత్తు కుదుర్చుకొని అధికారంలోకి వచ్చిన నవీన్ తాజాగా జరిగిన ఎన్నికల్లో ఓడిపోయి బిజెపికే అధికారాన్ని అప్పగించారు. గత పాతికేళ్లలో ఎదురుకాని ఓటమి ఈసారి నవీన్‌ను ఇంటి బాట పట్టించింది. ఇదిచాలా ఆశ్చర్యకరమైన పరిణామమే. పోటీచేసిన రెండు నియోజకవర్గాలలో పట్నాయక్ స్వయంగా కాంటాబంజి నియోజకవర్గంలో ఓడిపోయారంటేనే ఈ ఎన్నికల్లో బిజెపి ఎటువంటి ప్రభావాన్ని చూపిందో అర్థమవుతుంది. 24 సంవత్సరాలు అప్రతిహతంగా అధికారం చెలాయించిన పట్నాయక్‌కు ఓటర్లు ఎలాంటి షాక్ ఇచ్చారంటే, కేవలం 51 సీట్ల దగ్గరే బిజెడి నిలిచిపోయింది. ముఖ్యమంత్రిగా ఆరోసారిప్రయాణం చేసి దేశంలోనే అత్యధిక కాలం సిఎంగా చేసిన నేతగా సరికొత్త రికార్డు సృష్టించడానికి పట్నాయక్ రంగం సిద్ధం చేసుకొంటుండగా, ఓటర్లు అనూహ్యమైన ఫలితాలను ఇచ్చి సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారు. మొత్తం 147 అసెంబ్లీ సీట్లుఉండగా పట్నాయక్ పార్టీకి 51, కాంగ్రెస్‌కు 14 సీట్లు మాత్రమే లభించాయి. బిజెపి147 సీట్లతో అధికారం కైవసం చేసుకొంది. ప్రధాని మోడీ, అమిత్ షా, ఇతర బిజెపి అగ్రనేతలు ఈసారి ఒడిశాపై ప్రత్యేకంగా దృష్టినిలపడంతో విజయం వారినే వరించినట్లుగా కనిపిస్తుంది. నిజానికి మోడీ, పట్నాయక్ మంచి మిత్రులే. ఆ విషయం వారే పలు సందర్భాల్లో చెప్పారు. అయితే ఈసారి వారిద్దరు బద్ధవిరోధుల్లా ఎన్నికల ప్రచారంలో కనిపించారు. ఒకరిని ఒకరు దుమ్మెత్తిపోసుకున్నారు. పెనుసవాళ్లే విసురుకున్నారు. ఒక దశలో బిజెపి, బిజెడి మధ్యపొత్తుకు కూడా ప్రయత్నించారు కానీ సీట్ల సర్దుబాటు వద్ద బెడిసికొట్టడంతో ఎవరికి వారు ఒంటరిగానే పోటీ చేశారు.

# మారిన దారి..!

**ఎ.వి.వి ప్రసాద్**

బహుశా దానివల్లనో ఏమో! బిజెడి అధికారం కోల్పోయిందనిపిస్తుంది. నవీన్ ఆరోగ్య పరిస్థితిపై ప్రధాని మోడీ తరచుగా ఆందోళన వ్యక్తం చేస్తూ 'ఆయనకు రాష్ట్రాన్ని పాలించే సామర్థ్యం ఉందా' అనే అనుమానం వ్యక్తంచేశారు. బహుశా ఆ వ్యాఖ్యల ప్రభావం కూడా ప్రజలపై కనిపించి ఉంటుంది. ఒకసారి ఎన్నికల ప్రచారంలో నవీన్ చెయ్యివణికిపోతుండగా, ఆయన సహాయకుడైన పాండ్యన్ మైకును పట్టుకొని, నవీన్ చేతిని పక్కకు తోసివేసిన విడియో అప్పట్లో చాలా సంచలనం సృష్టించింది. దానిని కూడా మోడీ ప్రచారాస్త్రంగావాడుకున్నారు. నవీన్ అంత అనారోగ్యంతో ప్రచారం ఎందుకు చేస్తున్నారంటూ ప్రశ్నించారు. దీంతో ఆయనకు వయసు పైబడుతోందనీ, ఎక్కువకాలం సిఎంగా కొనసాగలేరనే సంకేతాలు


మోహన్ చరణ్ మాఝి

ప్రజల్లోకి వెళ్లిపోయాయి. ఈకారణాలన్నింటివల్ల మొత్తానికి బిజెపి ఆధిక్యత సాధించుకొన్నదనవచ్చు. అయితే అంత ఎక్కువగా సీట్లు, ఓట్లు పడిపోవడమే ఆలోచించవలసిన విషయం. 2019 ఎన్నికల్లో బిజెపికి 23సీట్లుమాత్రమే రాగా, పట్నాయక్ పార్టీకి 112సీట్లు లభించాయి. అంటే 147 సీట్లున్న అసెంబ్లీలో పట్నాయక్ పార్టీకి అత్యధిక సీట్లు రాగా బిజెపి కేవలం 23 స్థానాలతో చాలా వెనుకనే ఉండిపోయింది. అదే తాజా ఎన్నికలొచ్చేసరికి బిజెపికి78 సీట్లురాగా, బిజెడికి 51 సీట్లు మాత్రమే వచ్చాయి. అంటే బిజెడి 61సీట్లు కోల్పోగా, బిజెపికి గత ఎన్నికల కంటె అదనంగా 55 సీట్లువచ్చాయి. అదే విధంగా లోక్‌సభ ఎన్నికల్లో కూడా పట్నాయక్ పార్టీ తన ప్రాభవాన్నిపూర్తిగా కోల్పోయింది. మొత్తం సీట్లు 21 కాగా బిజెపికి 20రాగా బిజెడి ఒక్కసీటును కూడా అందుకోలేక పోయింది. పట్నాయక్ స్వయంగా ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో ఓడిపోగా, రెండవ నియోజకవర్గంలో బొటాబొటి ఓట్లతో విజయం సాధించగలిగారు. అలా పట్నాయక్, ఆయన పార్టీని సోదిలోకి రాకుండాచేసిన బిజెపి ముఖ్యమంత్రిగామోహన్ చరణ్ మాఝి సిఎంపీఠాన్ని అధిష్టించడంకూడా ఆశ్చర్యకరమే. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మాఝిచేత గవర్నర్ రఘువీర్ బుధవారం (12, జూన్)సిఎంగా ప్రమాణంచేయించారు. ఆదివాసి గిరిజననేత అయిన మాఝి రాష్ట్ర 15వ ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చారు. ఒడిశాలో తొలిసారి బిజెపి ప్రభుత్వం ఏర్పడడంతో ప్రమాణస్వీకారోత్సవానికి ప్రధాని మోడీతోపాటు పలువురు కేంద్రమంత్రులు హాజరయ్యారు. ఉపాధ్యాయునిగా, న్యాయవాదిగా పనిచేసిన మాఝి కాకుండా మరో సీనియర్‌నేతకు సిఎంపోస్టు ఇవ్వాలనికూడా బిజెపి తొలుత భావించింది. ఎమ్మెల్యే సురేష్ పూజారి, మన్మోహన్ సమాల్, కెవిసింగ్ అనేమరో ముగ్గురు నేతలు కూడా సిఎం పోస్టుకోసం పోటీపడినా, చివరికి మాఝినే అధిష్టానం ఎంపిక చేయడం విశేషం. మూడు దశాబ్దాలక్రితం గ్రామ సర్పంచ్‌గా రాజకీయప్రస్థానం ప్రారంభించిన మాఝి ప్రమాణస్వీకారోత్సవానికి పట్నాయక్ హాజరు కావడం అన్నిటికంటె ఎక్కువ ఆశ్చర్యం కలిగించిన విషయం. సాధారణంగా ఏ ప్రతిపక్ష నేత ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారానికి హాజరుకారు. కానీ పట్నాయక్ సమావేశానికి హాజరుకావడమేగాక మాఝిని వేదికపైనే అభినందించి తన సౌహార్ద్రతను చాటుకొన్నారు. పట్నాయక్ సభకురావడం కూడాప్రత్యేక ఆకర్షణగానిలిచింది. వేదికపైన పట్నాయక్ ఆశీనులుకావడం, మాఝి ప్రమాణంముగియ గానే స్వయంగా వెళ్లి అభినందించడం చూసేవారందరిని విశేషంగా ఆకట్టుకొంది. అధికారపార్టీ కార్యక్రమానికి ప్రతిపక్ష నేతవెళ్లి ఒక కొత్త సంప్రదాయాన్ని సృష్టించిన పట్నాయక్ అధికారాంతం లోకూడా ప్రజల ప్రశంసలందుకోవడం అందరిని ఎంతగానో ఆశ్చర్యపరిచింది. ఇలా ఈసారి ఒడిశా ఫలితాలు అన్నిరాష్ట్రాల కంటె ఎంతో ఆసక్తిదాయకం కావడంకూడా ఆశ్చర్యకరమే. సాంస్కృతికంగా ఎంతో పేరున్న ఒడిశాను కొత్తసిఎం మాఝి ఎటునడిపిస్తారో చూడాలి. ●

అమెరికా

ప్రపంచదేశాలను శాసిస్తూ అగ్రరాజ్యంగా భాసిల్లుతున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలపై ప్రపంచదేశాలన్నీ కూడా ఎంతో ఉత్కంఠతో దృష్టిసారిస్తాయి. శత్రుదేశాలైతే అధ్యక్ష ఎన్నికల్లో జోక్యంచేసుకుని అందుకు అనువైన వాతావరణం ఏర్పాటుచేయడంలో నిఘా సంస్థలు కీలకపాత్రపోషిస్తాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తరచూ చైనా, రష్యా దేశాలు జోక్యం ఉందని అమెరికా ఆరోపణలు చేయడం కూడా రివాజే. గత ఎన్నికల్లో రష్యాజోక్యం వల్లనే బైడెన్ గెలిచాడన్న ఆరోపణలుచేయడం, అలాగే ట్రంప్ గెలుపుకోసం అమెరికాలో రష్యావేగులు పనిచేసారన్న ఆరోపణలుపరస్పరం చేసుకోవడం అదొక సాంప్రదాయంగా మారిపోయింది. ఇక రాజకీయ అవసరాలను పక్కనపెడితే ఈసారి అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రాట్ల అభ్యర్థి, ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ ఆరోగ్యం ప్రధాన అంశంగా ప్రస్తావనకు వస్తోంది. 81ఏళ్ల బైడెన్ ఆరోగ్యం క్షీణించిందని, ఆయన అధ్యక్షునిగా కొనసాగే పరిస్థితి లేదంటూ ట్రంప్‌వైపు నిలిచిన రిపబ్లికన్లు విమర్శనాస్త్రాలు ప్రారంభించారు. ఇక డొనాల్డ్‌ట్రంప్ అయితే వేదికపై బైడెన్ ఎలాచేస్తారో నటించిచూపిస్తూ వ్యక్తం చేసిన హావభావాలు అందరికీ నవ్వులు రప్పించాయి. అందరూ అనుకుంటున్నట్లుగానే బైడెన్ ఆరోగ్యం కూడా కొంత క్షీణించిందనే చెప్పాలి. అందరితో కలిసి ఉండేందుకు భిన్నంగా ఎటోపోవడం, చేసిన పనులే మళ్లీమళ్లీచేయడం వంటి వాటిని చూస్తే ఆయనకు మతిమరుపు ఎక్కువ వచ్చిందన్న భావన అమెరికా పౌరుల్లో పెరుగుతోంది. ఇటీవల ఇటలీలోని అపూలియా తీరప్రాంతంలో గుమికూడిన దేశాధినేతలను కాదని, అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌వెనక్కి తిరిగి దూరంగా వెళ్లి నిలుచుని ఏదోచూస్తూ ఉండిపోయారు. అక్కడ ఎవ్వరూ లేకపోయినా ఉన్నట్లుగా ఆయన వ్యవహరించిన తీరు ఆయన ఆరోగ్యపరిస్థితిని స్పష్టం చేస్తోంది. అంతేకాకుండా కుడిచెయ్యిపైకి ఎత్తి అక్కడ లేని వారిని పలకరించడం వంటి బైడెన్ చేష్టలు అక్క డకువచ్చిన ఇతర దేశాధినేతలకు సైతం ఆశ్చర్యం కలిగించాయి. అలాగే జర్మనీ అధ్యక్షుడు ఒలాఫ్ షోల్జ్ జన్మదినం కావడంతో ఆయన బర్త్‌డే వేడు కల్లో కూడా ట్రంప్‌వింతగా ప్రవర్తించారు. అంద రూ ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ కరచా లనం చేసుకుంటున్నారు.

# ఇద్దరూ ఇద్దరే..వృద్ధనేతలే!

**గన్ని మోహన్**

బైడెన్‌కు కూడా దేశాధినేతలు కరచాలనం చేసారు. అంతా అయిపోయినా కూడా బైడెన్ తన చేతిని అలాగే చాపి ఉంచి ఎటో చూస్తున్నట్లుగా ఉండిపోయారు. ఈ వైఖరిని పసిగట్టిన ఇటలీ ప్రధాని జార్జియామెలోని బైడెన్ వెంట ఉంటూ ఆయనకు మార్గనిర్దేశనం చేయడం ఇప్పుడు ప్రపంచదేశాల్లో ఆసక్తికరచర్చకు దారి తీస్తోంది. గతంలో కూడా బైడెన్ వేదికపై ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నపుడు ఒకవైపు వెళ్లాల్సిందిపోయి మరో వైపు వెళ్లడం, కాదని నిర్వాహకులు వెంటఉండి ఆయన్ను వేదిక కిందికి దించడం వంటి సంఘటనలు జరిగాయి. ఇపుడు ఈ అంశాలనే ప్రధాన ప్రచారాస్త్రాలుగా రిపబ్లికన్లు, ట్రంప్ మలుచుకుంటున్నారు. వాస్తవానికి


జోబైడెన్

బైడెన్ ప్రస్తుత వయసు 81 సంవత్సరాలు. అయితే డొనాల్డ్‌ట్రంప్ వయసుకూడా తక్కువేమీ కాదు. ప్రస్తుతం 78వ పుట్టిన రోజు వేడుకలను ఈ వారంలోనే జరుపుకున్నారు. ఆయన ఆరోగ్య స్థితికూడా క్షీణిస్తున్నట్లు పరిశీలకులు చెపుతున్నారు. భౌతికంగాను, మానసికంగాను కూడా ట్రంప్ తగ్గుతున్నట్లు విశ్లేషకులఅంచనా. ఇప్పుడు అధ్యక్ష ఎన్నికల్లో ఎవరు గెలిచినా వారికున్న మానసిక చాంచల్యంతో తీసుకునే తొందరపాటు నిర్ణయాలుప్రపంచానికి ఎలా మేలుచేయగలవన్నప్రశ్నలు కూడా ప్రచారంలోకి వస్తున్నాయి. బిలియనీర్ బిజినెస్ మ్యాన్ అయిన ట్రంప్ మాత్రం బైడెన్ ఆరోగ్యంపైనా, ఆయన నడతను కూడా అనుకరిస్తూ హావభావాలుప్రదర్శిస్తూ ఓటు బ్యాంకును తమవైపు తిప్పుకునే వ్యూహాలు వేగవంతం చేసారు. బైడెన్ తడబడుతున్న తీరు, ఆయన చూపరులకు కనిపిస్తున్న తీరును కూడా లఘు విడియోలు సోషల్ మీడియాల్లో విడుదల చేస్తూ ప్రజలు ఆకర్షించేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే రిపబ్లికన్లు, ఆ పార్టీ అధ్యక్ష అభ్యర్థి ట్రంప్ చేస్తున్న ప్రచారాన్ని తిప్పి కొట్టే బాధ్యతలు బైడెన్ సతీమణి జిల్‌బైడెన్ తీసుకున్నారు. ఈ అధ్యక్ష ఎన్నికలు వయసుపై జరుగుతున్న ఎన్నికలు కాదన్నారు. తన భర్త వయసు 81 అయితే ట్రంప్ వయసు కూడా 78 వరకూ ఉంది. అంతోఇంతో ఇద్దరూసమీపంలోనే ఉన్నారు కదా. బైడెన్ సతీమణి జిల్‌బైడెన్ మాత్రం ట్రంప్ వ్యాఖ్యలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ తన భర్త ఇప్పటికీ ఆరోగ్యంగానే ఉన్నారని, 81ఏళ్లు ఉన్నా ఎంతో వివేకవంతమైన ఆలోచనలతో ముందుకు వస్తున్నారని, అమెరికా ప్రజలకోసం నిరంతరం పనిచేసే ఆరోగ్యం ఆయనకు ఉందంటూ ప్రచారం ఉధృతంచేసారు. పరిశీలకుల్లో మాత్రం అమెరికా చరిత్రలో ఇప్పుడు నవంబరు 5న జరిగే అధ్యక్ష ఎన్నికలనంతరం ఒక వృద్ధ నేత అమెరికా అధ్యక్షుడిగా ప్రపంచానికి పరిచయం కాబోతున్నారని విశ్లేషణలు చేస్తున్నారు. ట్రంప్ అయితే ఆర్థికవ్యవస్థ, అబార్షన్, వలసలు వంటివాటిపై బహిరంగ చర్చలకు ట్రంప్ సిద్ధం అవుతారని, ఆరోగ్యంగా ఉన్న ట్రంప్ బైడెన్‌కంటే ఎంతో మేలన్న భావనను రిపబ్లికన్లు ఎన్నికల తెరపైకితెస్తున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో వయసు అనేది కీలకం కాదని, నిర్ణయాత్మకఅంశం కానేకాదని అమెరికా చరిత్రలో ఇలా చాలాసార్లు జరిగాయంటూ చరిత్రకారులు చేస్తున్న విశ్లేషణల్లో కూడా కొంత వాస్తవం లేకపోలేదు. అధ్యక్షుడికి అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా ఉందని శ్వేతసౌధం వైద్యులే తేల్చారు. సైనస్ సర్జరీ కూడా జరిగింది. వయసురీత్యా వచ్చే దోషాలే కానీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, గత మార్చిలో శ్వేతసౌధం వైద్యులే తేల్చేసారు. డెమొక్రాట్ అభ్యర్థిగా జోబైడెన్ మళ్లీ విజయం సాధించినా, అటు రిపబ్లికన్ల పరంగా డొనాల్డ్‌ట్రంప్ విజయం సాధించినా వృద్ధనేతలే ఇప్పుడు ప్రపంచ అగ్రరాజ్యానికి శాసనకర్తలవుతారన్నది మాత్రం నిర్వివాదాంశం. ●

# ఎన్నికల ఫలితాలపై అమెరికా పత్రికల స్పందన

**బి. లలితానంద ప్రసాద్**

ఎంతో ఆసక్తికరంగా ప్రశాంతంగా జరిగిన పార్లమెంటు ఎన్నికలు, అనంతర ఫలితాలు ఎంతో ఉత్కంఠను కలిగించాయి. అంతకుమించి దేశీయంగా అంతర్జాతీయంగా సంభ్రమాశ్చర్యానికి గురిచేశాయి. ప్రతిస్పందనలో అగ్రరాజ్యం అమెరికా పత్రికలు మరింత ముందున్నాయి. వాటన్నింటిలో మన ప్రత్యేకత, విశిష్టతలకు పలు కారణాలు గలవు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగానేకాక అంతర్జాతీయ కీలక అంశాలలో మన సూచనలు అభిప్రాయాలు పరిగణనీయం. ఇలాంటి కారణాలేకాక ఇక్కడ గత దశాబ్దంగా జరుగుతున్న అనూహ్య పరిణామాలు వారి ప్రత్యేక ఆసక్తికి కారణాలు. అమెరికాలో ప్రముఖ పత్రికలు న్యూయార్క్‌టైమ్స్, వాషింగ్టన్ పోస్ట్, వాల్‌స్ట్రీట్ జర్నల్ కూడా భారత పార్లమెంట్ ఎన్నికల ఫలితాలను, వాటికి సంబంధించిన విషయాలను ప్రముఖంగా ప్రచురించాయి. కొన్ని అంశాలకు సంబంధించి ఎవరికివారే ఏకీకృత సమాంతర స్పందనలు రావడం గమనార్హం. న్యూయార్క్‌టైమ్స్‌లో సంపాదక పేజీ వ్యాసమే కాక ప్రపంచ వార్తల పేజీలలో మరో రెండువ్యాసాలు ప్రచురించింది. మొదటిది ఎన్నికలు, ప్రధానికి సంబంధించినవి. మిగతా రెండింలో ఒకటిరాహుల్ గాంధీకి మరొటీ మోడీకి సంబంధించినది. వీటిలో మన దేశంలోని ఆయా గతం తాలూకు పరిణామాలు ఒకింత సమగ్రంగా ఇచ్చారు. ఇక వాషింగ్టన్ పోస్టు, వాల్‌స్ట్రీట్ జర్నల్ రెండింటిలో మనలాగే మెయిన్‌పేజీలో ప్రముఖంగా ప్రారంభించి లోపలిపేజీలో వివరంగా విశ్లేషించారు. వీటన్నింటిని సంక్షిప్తంగా క్రోడీకరించి ఏకగ్రీవంగా ప్రస్తావించింది ఒక మేర, మరో విధంగా నిర్దిష్టంగా ఎండకట్టినవి. ఎన్నికల సందర్భంగా ప్రధాని ప్రచార తీరు, జోరు, హోరు పోరు గురించి. ప్రజలను పీడించే ముఖ్య సమస్యలైన నిరుద్యోగం, ఆర్థికం లాంటి పూర్తి విస్మరణ, మత విద్వేషాలు చిచ్చు రగిలించి భావోద్వేగాల ప్రకోపింపచేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం, మతం పేరుతో సమాజాన్ని నిట్టనిలువుగా చీల్చడం, అందరికీ దేశమంతా ప్రాతినిధ్యం వహించాల్సిన ప్రధాని కొందరిని పూర్తిగా పక్కనపెట్టడం, వారిపై చొరబాటుదారులు, అధిక సంతానం కంటారు, లాంటి ప్రేలాపనలు, ప్రజాస్వామ్యంలో తాను ఒక దైవాంశ సంభూతుడిగా ప్రకటించడం, ప్రదర్శించడం. ఇంతఎంత జరిగినా కార్పొరేట్ చేతిలో మీడియా ఆయనకు అన్నివిధాల కొమ్ముకాయడం. కార్పొరేట్ల సాహచర్య అండదండలు ఏస్థాయిలో తెలపడం, ప్రభుత్వం, పార్టీయంత్రాంగం, సమస్తం ఏకవ్యక్తిమయం లాంటివి అనేకం. వీటి విడివిడి విహంగ వీక్షణం వారి దృష్టికోణం నుండి వారి మాటల్లోనే మరింత స్పష్టం. వీటి ద్వారా ఆయా అంశాల్లో సదవగాహన, సదాలోచన, సద్వివేకంతో మేధాసంపత్తి పెంపొందించుకుని మానవాళి అందరి శాశ్వత బహుళప్రయోజనాలపై నిజాయితీగా కృషి చేయడానికి అవకాశం అందరితోపాటు సంబంధితులకు లభిస్తుంది. న్యూయార్క్ టైమ్స్ పత్రికవ్యాస ఆరంభంలోనే ఈ జనవరిలో ప్రధాని అయోధ్య పర్యటన ప్రచారపర్వానికి తెరతీసినట్లు తెలిపిఅనంతరం 1528నాటి బాబ్రీ మసీదు విధ్వంసం తదనంతరం జరిగిన నరమేధంలో రెండువేల మంది మరణించడం, అందులో అత్యధికులు ముస్లింలు కావడం, అప్పటి విధ్వంసం శకలాలు దేశీయంగా దశాబ్దాల తరబడి పెచ్చరిల్లిన మతపర ఉద్వేగాలు ప్రస్తావించింది. అలాగే ఈ ప్రారంభోత్సవంలో మిగతా నాయకులలా కాకుండా నేను ఒక్కడినే మాట నిలబెట్టుకున్నాను అన్నారు. ఇది నూతన శకానికి నాంది అన్నారు. ఎంతో ఆత్మవిశ్వాసంతో ప్రజానీకాన్ని దేశ పునర్నిర్మాణానికి ఎన్నికల్లో తనకు 400 సీట్లు ఇవ్వండని కోరారు. ఆయన ఇంతటి ఆత్మవిశ్వాసానికి కారణాలు వేగవంత వృద్ధితో దేశం ముందుకు వెళ్లడం. జనాభా చైనాని దాటడం, ఉక్రెయిన్ యుద్ధం, పర్యావరణ సంక్షోభం లాంటి అంతర్జాతీయ అంశాల్లో ఇండియా అభిప్రాయాల ప్రాధాన్యత లాంటివి కారణం. ప్రధానికి చెందినపార్టీకి గతం కన్నా 60కు మించితక్కువ స్థానాలు రావడమేకాకఅయోధ్య ఉన్న పార్లమెంటు స్థానాన్నికోల్పోవడం ప్రధానంగా పేర్కొంది. ఆలయం ఆనందకరం కానీ ప్రజలు బిజెపితో విసుగు





చెందారు అనిఅన్నారు స్థానిక వ్యాపారస్తుడు. ప్రజలు ఎల్లప్పుడూ కులాలు, మతాలు లేక ఆలయ రాజకీయాలకు లొంగరు. వారు కోరేది అభివృద్ధి అన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి పెద్ద సంవత్సరం. ఎన్నికలు ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయ సేకరణ లాంటిది. డజన్ల కొలదీ దేశాలలో ఎన్నికలు జరుగుతున్నాయి. దాదాపు అర్ధప్రపంచం ప్రాతినిధ్యం ఇందులో. కానీ నియంతృత్వం పోగడలు నానాటికీ పెరుగుతున్నాయి. ఫ్రీడమ్ హౌస్ తాజాగా గమనించింది. అనేక విధాల ప్రపంచ పౌరుల స్వేచ్ఛకుదించుకుపోతున్నది. సూటిగా గత 18సంవత్సరాల నుండి ఇండియా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా స్థాయి కలిగింది. ప్రభుత్వం అన్నిరకాల స్వేచ్ఛను హరించే ధ్యేయంతోఉంది. ఒకప్పుడు స్వతంత్రంగా మీడియాగా ప్రసిద్ధిగాంచిన మీడియా ఆయన దాడులతో పూర్తిగా బలహీనపడింది. ఆయన విమర్శకులను, ప్రత్యర్థుల్ని జైలుపాలు గావించడం, మతపర విద్వేషాలు రెచ్చగొట్టడం, ప్రతిచోట ముస్లింల ప్రస్తావనతో వారు దేశంలో 14శాతం ఉన్నప్పటికీ వారిని చొరబాటుదారులుగా అభివర్ణించారు. వారి హిందువుల సంపద, అధికారం తిస్కరిస్తారు అన్నారు. ఇది జాతీయవాద ఇండియన్ ఎడిషన్లో ప్రపంచవ్యాప్తంగా చక్కర్లు కొడుతుంది. ఒకసారి వెనక్కి చూస్తే బిజెపి తిరిగి ఎన్నికల బలహీనతలు స్పష్టం. అవును ఇండియా ఆర్థికంగా వేగంగా వృద్ధిచెందుతుంది. కానీ మెరిసే మౌలిక సదుపాయాలు ప్రాజెక్టులు ఉన్నతసాంకేతిక తయారీకి ఎంతగా పెరిగిఉన్నా ఈవృద్ధి తగురీతిలో, స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదు. పైగా ద్రవ్యోల్బణం స్థిరంగా ఎక్కువగానే ఉంది. పెరిగిన ఆహార పదార్థాల ధరలు పేదలను నరకయాతన పెడుతున్నాయి. సంపద అంతా కొద్దిమంది వ్యాపారవేత్తలకు పరిమితం కాగా అసమానతలు అంతకంతకు అనంతంగా పెరిగిపోతున్నాయి. వాల్‌స్ట్రీట్ జర్నల్ పత్రిక కూడా అనేక పై అంశాలతో పాటు కొన్ని ప్రత్యేకంగానే ప్రస్తావించింది. ప్రతిపక్షాలు ఓటమిని అంగీకరించలేదు. దశాబ్దాలుగా దేశాన్ని పాలించిన జాతీయ కాంగ్రెస్ జనాదరణ పూర్తిగా కోల్పోయినా ఇప్పుడు తన సంఖ్యాబలాన్ని రెట్టింపు చేసుకోగలిగింది. గతంలోకన్నా ఎంతో మెరుగైన ఫలితాలను సాధించింది. రాజకీయ విశ్లేషకులు ఈ ఫలితాల కారణంగా మోడీ ప్రతిష్ట మసకబారింది అంటున్నారు. దీర్ఘకాలంగా ఈ 73యేళ్ల నేత తన జనాకర్షణతో ఓట్లు రాబట్టగలిగారు. దేశమంతా విస్తృత ప్రచారం చేశారు. ఫలితాలు మోడీ బ్రాండ్ని పలచన గావించాయి. ఉద్యోగ అవకాశాల కొరత, ఆర్థిక అభివృద్ధి లాంటివి ప్రస్తావించారు. రాజకీయ పరిశీలకుల ప్రకారం ఓటర్లు బ్యాలెట్ ద్వారా ఆర్థికవిషయాల్లో తమ అసంతృప్తి వ్యక్తం చేశారు. అయోధ్య ఆలయం నిర్మాణంలో 80 శాతం హిందువులు ఆయన వైపుఉన్నారు. కానీ జరిగింది ఇందుకు భిన్నం. అందుకు పైన ఉదహరించిన కారణాలు పేర్కొంది. మాల్కం దర్శన్, హెడ్‌ఆఫ్ ఎమర్జింగ్ మార్కెట్స్ స్ట్రాటజీ, న్యూయార్క్‌లోని గ్లోబల్ ఎక్స్ఈటీఎఫ్ ఫండ్ మేనేజ్మెంట్ ఫర్మ్ తయారీ రంగానికి కావలసిన మౌలిక సదుపాయాలు పునాదితో ఉద్యోగ అవకాశాలు మెరుగుపరిచే దేశీయ, విదేశీ పెట్టుబడులు ఆకర్షించగలదని ఆశిస్తున్నారు. దీనికి యాపిల్ సంస్థ చైనా నుండి ఇండియాకు రావడం ప్రస్తావించింది. అలాగే వార్షిక ఎనిమిది శాతం ఆర్థిక అభివృద్ధితో ఆశించిన లక్ష్యం 30ట్రిలియన్ డాలరు 2047నాటికి సంపన్నదేశంగా సాధించే దిశగా సాగటానికి ఈసంకీర్ణ ప్రభుత్వం ఎంతగా సానుకూలం అయ్యేది చూడాలి. ఇకముందు సంకీర్ణ భాగస్వామ్యంతో సర్దుబాటు చేసుకోకతప్పదు. వాషింగ్టన్‌పోస్ట్ పత్రిక అదనంగా కొన్నిఅభిప్రాయాలు ఇచ్చింది. ఇండియాలో ప్రజాస్వామ్యం నశించడంలేదు మనం అనుకున్నట్లు. ఇది నిజంఅన్నా దేవేష్‌కపూర్ రాజకీయ శాస్త్రవేత్త, జాన్ హాప్కిన్స్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అడ్వాన్స్డ్, ఇంటర్నేషనల్ స్టడీస్ కొనసాగిస్తూ ఎన్నికలు నిరూపించాయి ఓటర్లకు స్వతంత్ర ఆలోచన ఉన్నట్లు. లేకుంటే ఇలాంటి తీర్పు వచ్చేదికాదుఅన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలతీర్పు దైవశాసనం అంత ముఖ్యం. ఈ విషయం వాషింగ్టన్ పోస్టు ప్రస్ఫుటంగా ప్రచురించింది. నిజానికి ఇది అతనిదేకాదు ఈదేశంలో ప్రతిస్పటిక స్వచ్ఛమైన, నిర్మలమైన, నిజాయితీతో సర్వజన శ్రేయస్సు సదా కోరుకునే హిందువుల ప్రతి ఒక్కఆశ, ఆకాంక్ష. భవిష్యత్తులో అయినా అలా ఉంటుందని ఉండాలని ఆశిద్దాం. ●

### కేంద్రంలోని ఎన్డీయే సంకీర్ణం

# ఎప్పుడైనా కూలిపోవచ్చు

### కాంగ్రెస్ అధ్యక్షుడు మలికార్జున్ ఖర్గే



**న్యూఢిల్లీ, జూన్ 15:** కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. మోడీ సర్కార్ పొరపాటున ఏర్పాటయిందని, ఏ క్షణమైనా కూలిపోతుందని జోస్యం చెప్పారు. మోడీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వానికి పూర్తి సంఖ్యాబలం లేదు. ఇది మైనార్టీ ప్రభుత్వం. ఎన్డీయే సర్కార్ ఎప్పుడైనా కూలిపోవచ్చు. కానీ ప్రభుత్వం కూలిపోవాలని మేం కోరుకోవడం లేదు. దేశానికి మంచి జరగాలి. అందుకోసం కలిసికట్టుగా పనిచేయాలని మేం ఆశిస్తున్నాం. కానీ ప్రధానికి మాత్రం మంచిని కొనసాగించే అలవాటు లేదు. ఏదేమైనప్పటికీ దేశాన్ని బలోపేతం చేయడం కోసం మేం పూర్తి సహకారం అందిస్తాం అని ఖర్గే వ్యాఖ్యానించారు. అయితే కాంగ్రెస్ అధ్యక్షుడి వ్యాఖ్యలపై ఎన్డీయే మిత్రపక్షాలు అసహనం వ్యక్తం చేస్తున్నాయి. గతంలో కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వాలను గుర్తు చేస్తూ ఖర్గేపై విమర్శలు గుప్పించాయి. మెజారిటీ రాకుండానే పివి నరసింహారావు, మన్మోహన్‌సింగ్ ప్రభుత్వాలను నడిపించలేదా? కాంగ్రెస్ చరిత్ర గురించి ఖర్గేకు గుర్తు లేదా? అని జెడియూ నేత ఒకరు ఎద్దేవాచేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 293 సీట్లు సాధించిన సంగతి తెలిసిందే. గత రెండుసార్లు సొంతంగా మెజారిటీ మార్క్ దాటిన బిజెపి ఈసారి 240సీట్లకు పరిమితమవడంతో కాంగ్రెస్ ఇలాంటి విమర్శలు గుప్పిస్తోంది. అయితే 1991లో కాంగ్రెస్‌కు కూడా 244 స్థానాలు దక్కగా మిత్రపక్షాలతో కలిసి పివి నరసింహారావు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 2004లో కాంగ్రెస్ 114 స్థానాల్లో గెలుపొందగా మిత్రపక్షాల అండతో మన్మోహన్ ప్రధాని అయ్యారు.

## మళ్లీ వివాదంలో కేట్‌మిడిల్టన్ ఫొటో



**లండన్, జూన్ 15:** బ్రిటన్ యువరాణి కేట్ మిడిల్టన్‌కు సంబంధించిన మరో ఫోటో విమర్శల్లోకి వెళ్లింది. గతంలో ఆమె మదర్స్‌డే సందర్భంగా పిల్లలతో దిగిన ఫోటోను సోషల్‌మీడియాలో పోస్టుచేయగా అది నకిలీ ఫోటో అంటూ నెట్టింట విమర్శలు వెల్లువెత్తాయి. దీనితోజరిగిన పొరపాటును అధికారికంగా అంగీకరించి క్షమాపణ చెప్పారు. ఇపుడు తాజాగా మళ్లీకేట్ మిడిల్టన్‌కు చెందిన మరోఫోటో సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతోంది. అయితే ఈ ఫోటో కూడా మార్ఫింగ్ ఫోటో అంటూ నెటిజన్లు విమర్శిస్తున్నారు. దీనిపై బ్రిటన్‌రాజకుటుంబం స్పందన బయటికిరాలేదు. బ్రిటన్‌రాజు ఛార్లెస్ పెద్దకోడలు, ప్రిన్స్ విలియమ్ సతీమణి, వేల్స్ యువరాణి కేట్ మిడిల్టన్ చాలారోజులు బాహ్య ప్రపంచానికి కనిపించలేదు. దీనితో సోషల్‌మీడియా వేదికగా పెద్ద ఎత్తున ఆందోళనలు వెల్లువెత్తాయి. యువరాణి ఏమయ్యారంటూ నెటిజన్లు ప్రశ్నలు కురిపించారు. కొద్దిరోజులకు మదర్స్‌డే సందర్భంగా పిల్లలతో ఉనన కేట్ మిడిల్టన్ ఫోటో విడుదలచేసారు. ఇది నకిలీ ఫోటో అంటూ విమర్శలు రావడంతో తప్పు ఒప్పుకుని క్షమాపణలుచెప్పారు. ఇక అనంతరం ఆమె ఆరోగ్యంపై అధికారికప్రకటన వచ్చింది. కేట్ మిడిల్టన్ కేన్సర్‌తో బాధపడుతున్నారని, శస్త్రచికిత్స జరిగిందని, కోలుకుని త్వరలో వస్తారని ప్రకటన వచ్చింది. కేన్సర్‌ప్రకటన వెలువడిన ఇన్నాళ్లకు కేట్ మిడిల్టన్‌కు చెందిన మరో ఫోటో సోషల్‌మీడియాలో పోస్టుచేసారు. అందులో ఓ చెట్టుదగ్గర నిలబడినట్లుగా ఉన్న చిత్రం విడుదలచేసారు. ఇపుడు ఇది కూడా మార్ఫింగ్ ఫోటో అంటూ విమర్శలు వస్తున్నాయి. దీనిపై రాజకుటుంబం స్పందన తెలియాల్సి ఉంది.

# వారణాసిలో ప్రధాని మోడీ పిఎంకిసాన్ నిధులు విడుదల



**న్యూఢిల్లీ, జూన్ 15:** ప్రధాని నరేంద్రమోడీ పాలన బాధ్యతలుచేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా ఈనెల 18వ తేదీ తన నియోజకవర్గం వారణాసి పర్యటనకు వెళుతున్నారు. ఈ పర్యటనకు ఒక ప్రాధాన్యత కూడా ఉంది. ఆరోజు ప్రధాన మంత్రి వారణాసిలో రైతులకుఏటా అందించే పిఎంకిసాన్ 17వ వాయిదా మొత్తం 20 వేల కోట్లను విడుదలచేస్తారు. దేశంలోని 9.26 కోట్లమంది రైతులకు ఈ నిధులు ప్రయోజనకరం అవుతాయి. అంతేకాకుండా వారణాసిలో సుమారు 30 వేలమందికిపైగా స్వయం సహాయ కబృందాలకు సర్టిఫికేట్లు పంపిణీచేస్తారు. వీరంతా కృషి సఖీకింద తర్ఫీదు పొందినవారే. వీరిని పారా ఎక్స్‌టెన్షన్ వర్కర్లుగా సేవలు వినియోగించుకుంటారు. వ్యవసాయ పనుల్లో సహచర రైతులకు వీరు సేవలందిస్తారు. కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం వ్యవసాయ రంగం సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. గడచిన దశాబ్దకాలంలో వ్యవసాయం పట్ల ప్రధాని అత్యంత ప్రాధాన్యతతో శ్రద్ధ చూపించారని, అనేక కీలకమైన రైతు సంక్షేమ నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ప్రధానిగా ప్రమాణం చేసిన వెంటనే మోడీజీ మొట్టమొదట పిఎం కిసాన్ 17వ విడత నిధులు విడుదలకు సంబంధించిన ఫైలుపైనే సంతకంచేసారని శివరాజ్‌సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. పిఎం కిసాన్‌కింద రైతులకు సాలీనా ఆరువేల రూపాయలు విడు వాయిదాల్లో కేంద్రం విడుదలచేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకూ 3.04 లక్షలకోట్లరూపాయలు 11 కోట్ల మంది రైతులకు అందించిందని అన్నారు. యుపి గవర్నర్ ఆనందిబెన్ పటేల్, యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఇతర రాష్ట్ర,కేంద్ర మంత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. కృషి సఖీ స్కీంపైనా మంత్రి వివరిస్తూ 90వేల మంది మహిళలు ఎస్‌హెచ్‌జిలనుంచి పారాఎక్స్‌టెన్షన్ వ్యసాయ కార్యకర్తలుగా శిక్షణ పొందారని, దీనివల్ల కుటుంబంలో వారికి అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. ఇప్పటివరకూ 34 వేలమంది కృషి సఖిలు శిక్షణపొదారని, మొత్తం 70వేలమందికి లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. మొత్తం 12రాష్ట్రాల్లో ఈ కృషి సఖిలను తర్ఫీదు నిస్తున్నట్లు చెప్పారు. గుజరాత్, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్, కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్థాన్, ఒడిశా, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, మేఘాలయ రాష్ట్రాల్లో వీరికిశిక్షణ ఇస్తున్నట్లుచెప్పారు. వ్యవసాయరంగానికి 100 రోజులప్రణాళికను అమలుచేస్తున్నట్లు తెలిపారు.

## హామీల అమలుకోసం పెట్రోడీజిల్‌పై కర్ణాటక ట్యాక్స్ పెంపు



**బెంగళూరు, జూన్ 15:** కర్ణాటకలో పెట్రోలు డీజిల్ ధరలు ఒక్కసారిగాపెరిగాయి. లీటరుకు మూడురూపాయలు చొప్పునపన్ను విధించారు. రాష్ట్ర ప్రభుత్వం విధించిన ఈ కొత్తపన్న ఈనెల 15నుంచే అమలులోకి వచ్చింది. కర్ణాటక సేల్స్‌ట్యాక్స్ పెట్రోలుపై 25.92 శాతం నుంచి 29.84 శాతానికి పెంచుతున్నట్లుప్రకటించింది. అలాగే డీజిల్‌పై లీటరుకు 14.3 శాతంనుంచి 18.4శాతానికి పెంచుతున్నట్లు వెల్లడించింది. దీనితో పెట్రోలు డీజిల్ ధరలు కర్ణాటకలో లీటరుకు మూడు రూపాయలు, రూ.3.05 చొప్పున పెరగనున్నాయి. సంపన్నులు పెట్రోలు కొనుగోలుచేసే శక్తి ఉంటుందని మాలాంటివాళ్లు ఏంచేయాలని మధ్యతరగతి ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కర్ణాటక ప్రభుత్వం ఇటీవలి ఎన్నికల్లో ప్రకటించిన హామీల అమలుకోసం ఏటా 50వేల కోట్లనుంచి 60 వేల కోట్ల వరకూ ఖర్చవుతోంది. పైగా ట్రెజరీపై భారం పడుతోంది. ఈభారం భర్తీకోసం ఇపుడు పెట్రోలు డీజిల్‌పై రాష్ట్రప్రభుత్వ సుంకాలను పెంచేసింది. దీనివల్ల సుమారు 2500 నుంచి 3000 కోట్లవరకూ సమకూరవచ్చని అంచనా. కర్ణాటక పెట్రోలు డీజిల్ డీలర్ల అసోసియేషన్ ప్రకారం బెంగళూరులో లీటర్ పెట్రోలు 102.86 రూపాయలు కాగా డీజిల్‌ధర 88.94రూపాయలుగా అమలవుతుందని పెరిగిన ధరలు వెంటనే అమలుకు వస్తాయని ఆర్థికశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది.

# ఇరాన్‌కు జి7 కూటమి దేశాల హెచ్చరిక


**అపూలియా(ఇటలీ),జూన్ 15:** ప్రపంచంలోని ఏడుశక్తివంతమైన సంపన్న దేశాలు ఇరాన్‌ను హెచ్చరించాయి. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు సహాయం చేయడం మానేయాలని, బాలిస్టిక్ క్షిపణులు, యుద్ధసంబంధిత సాంకేతికతలను రష్యాకు బదిలీచేయవద్దని కోరుతున్నామని అగ్రరాజ్యాధినేతలు హెచ్చరించారు. ఇదినేరుగా యుద్ధాన్ని ప్రోత్సహిస్తుందని, యూరోపియన్ భద్రతకు ముప్పు కలిగిస్తుందని వెల్లడించింది. ఫిబ్రవరిలో ఇరాన్ రష్యాకు పెద్దసంఖ్యలో శక్తివంతమైన ఉపరితంనుంచి ఉపరితలానికి ప్రయోగించే బాలిస్టిక్ క్షిపణులను అందించిందని ప్రముఖ వార్తాసంస్థ కథనం ప్రచురించింది. తర్వాత బ్రిటన్ రక్షణ కార్యదర్శి గ్రాండ్ షాప్స్ కూడా ఈ వాదనను మళ్లీ లేవనెత్తారు. ఇరాన్ రష్యా చాలా ప్రతిష్టాత్మకమైన ఒప్పందం దిశగా ముందుకు సాగుతున్నాయి. ఇది మాజీ అధ్యక్షుడు హసన్ రౌహానీహయాంలో రూపొందించారు. ఇబ్రహీం రైసీ ఈ ఒప్పందం ప్రకటించారు. 2022లో పుతిన్‌తో సమావేశమై ముసాయిదాను అందించిన తర్వాత ఈ వ్యూహాత్మక సహకారం 20ఏళ్లలో ఇరుదేశాలమధ్య సంబంధాలను నొక్కి చెపుతుందని రైసీ చెప్పారు. ఈ ఏడాది ఒప్పందంపై సంతకాలు జరుగుతాయని భావించారు. అయితే మిత్రదేశమైన ఇరాన్‌నుంచి కొన్ని సమస్యల కారణంగా ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసినట్లు రష్యా గతవారంలో వెల్లడించింది. ఉక్రెయిన్ యుద్ధం వేళ ఇరాన్, రష్యా రెండుదేశాలపైనా పాశ్చాత్యదేశాలు ఆంక్షలు పెంచుతున్నాయి. ఉక్రెయిన్ యుద్ధంలో ఇరాన్



రష్యాకు వందలాది కమికేజ్‌డ్రోన్లు సరఫరా చేసింది. ఇరాన్ తన బాలిస్టిక్ క్షిపణులను రష్యాకు ఇవ్వడానికి ఆలోచిస్తున్నట్లు కూడా వార్తలందాయి. గాజాపై ఇజ్రాయిల్, రష్యా ఉక్రెయిన్‌పైయుద్ధాలపట్ల జి7 కూటమి తీవ్రంగా స్పందించింది. ఈ రెండు యుద్ధాల్లో ఇరాన్ పాత్రను విశ్లేషించారు. అందుకోసమే జి7 కూటమి ఇరాన్‌ను తీవ్రస్థాయిలో హెచ్చరించింది.

# వాళ్లు ప్రేమలో పడి పెళ్లిచేసుకున్నారు

**బీజింగ్, జూన్ 15:** ప్రేమకు వయసుతో పనిలేదు ప్రేమ గుడ్డిదని కూడా చాలామంది చెపుతుంటారు. అది నిజమేననేందుకు నిదర్శనంగా చైనాలో ఒక వింత ప్రేమ వివాహం జరిగింది. దేశంలోనే హువేయి ప్రావిన్స్‌లో ఓ వృద్ధాశ్రమంలో ఈ ప్రేమకథ మొదలయింది. వృద్ధాశ్రమంలో ఉంటున్న 80ఏళ్ల వృద్ధుడు లీ అక్కడే పనిచేసే 23ఏళ్ల జియా ఫాంగ్‌లు ఇద్దరూ ప్రేమలో పడ్డారు. మొదట వృద్ధుడు లీ ఉద్యోగిని జియాను ప్రేమిస్తున్నట్లు చెప్పడంతో ఆ తర్వాత ఆమె కూడా ఆతడి లవ్ ప్రపోజల్‌కు ఆమోదం తెలిపింది. ఈవిషయం వినేందుకు విచిత్రంగా ఉన్నా అదే నిజం. మొదట వీరిద్దరిమధ్య మంచి స్నేహం ఏర్పడింది. అయితే వారి స్నేహం కాస్తా ప్రేమగా మారి తర్వాత పెళ్లికి దారితీసింది. ఇక పోతే యువతి ఆ వృద్ధుడిలో పరిణతి, విజ్ఞానాన్ని ఇష్టపడగా ఆ వృద్ధుడు ఆ అమ్మాయి అందానికి ఆకర్షితుడయ్యాడు. ఇకపోతే ఈ విషయం తెలుసుకున్న ఆ యువతి కుటుంబం వివాహానికి అంగీకరించకపోవడంతో ఆమె బంధువులతో సంబంధాలను తెంపుకుని వృద్ధుడిని పెళ్లిచేసుకోవాలని నిర్ణయించింది. వారిద్దరివివాహానికి కుటుంబసభ్యులు కూడా ఎవ్వరూ హాజరుకాలేదు. చిన్న కార్యక్రమం తరహాలో వీరి వివాహం జరిగింది. ఆ ఫోటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వారిద్దరిమధ్య



ఉన్న ప్రేమను తెలిపే ఫోటోలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి.

## మంత్రిపదవి ఛాన్స్‌వస్తే వదులుకోను..

# అజిత్‌పవార్ సతీమణి సునేత్ర పవార్

**ముంబయి,జూన్ 15:** కేంద్ర కేబినెట్‌లో మంత్రి పదవి అవకాశం వస్తే తప్పకుండా స్వీకరించేందుకు తాను సిద్ధమేనని మహారాష్ట్ర డిప్యూటి సిఎం అజిత్‌పవార్ సతీమణి సునేత్రా పవార్ అన్నారు. ఇటీవలే లోక్‌సభ ఎన్నికల్లో ఎన్సీపీ శరద్‌పవార్ పార్టీకంచుకోట స్థానం అయిన బారామతిలో పోటీచేసి ఆ పార్టీనేత సుప్రియా సూలే చేతిలో ఓటమి పాలయ్యారు. అయితే తాజాగా సునేత్రాపవార్ రాజ్యసభ ఉప ఎన్నికలకోసం నామినేషన్ దాఖలుచేసారు. ఇక్కడ ఆమెకు ప్రత్యర్థి లేకపోవడంతో సునేత్రా గెలుపు ఖాయమని తెలుస్తోంది. ఈ సందర్భంగా మీడియా అడిగినప్రశ్నకు సునేత్ర మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా అవకాశం వస్తే కచ్చితంగా స్వీకరిస్తానని, ఆ అవకాశం వినియోగించుకుంటానని చెప్పారు. బారామతిలో మేం ఘోరంగా ఓడిపోయాం. ఓటమికి గల కారణాలపై విశ్లేషణచేస్తాం. తగిన క్షేత్రస్థాయి చర్యలు



తీసుకుంటాం అని చెప్పారు. మహారాష్ట్రలో ఎన్సీపీ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి కూటమిలో భాగంగా ఒక్కసీటు కూడా దక్కించుకోలేకపోయింది. దీనితో ఈపార్టీకి కేంద్ర కేబినెట్‌లో అవకాశం దక్కలేదు. ఈపార్టీకి చెందిన సీనియర్ నాయకుడుప్రఫుల్‌పటేల్‌కు కేంద్ర సహాయ మంత్రి ఇస్తామని బిజెపి ప్రతిపాదించింది. ఆయన గతంలోనే కేంద్ర కేబినెట్ మంత్రిగాపనిచేసి ఉండటంతో బిజెపి ఇచ్చిన సహాయ మంత్రి పదవి ఆఫర్‌ను ఆయన తిరస్కరించిన సంగతి తెలిసిందే.

## దక్షిణాఫ్రికా అధ్యక్షుడిగా సిరిల్ రామ్‌ఫోసా ఎన్నిక

**దర్బన్, జూన్ 15:** దక్షిణాఫ్రికా అధ్యక్షుడిగా సిరిల్ రామాఫోసా రెండోసారి ఎన్నికయ్యారు. ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఎఎన్సీ), ప్రతిపక్ష పార్టీల మధ్య కుదిరిన ఒప్పందం వల్ల ప్రభుత్వ ఏర్పాటు సాధ్యమైంది. రామాఫోసాకు చెందిన ఎఎన్సీ, డెమోక్రటిక్ అలియన్స్, ఇతర చిన్న పార్టీలు కూటమిగా ఏర్పడ్డాయి. విజయం ఖరారు అయిన తర్వాత రామ్‌ఫోసా ప్రసంగించారు. కొత్త కూటమి ప్రభుత్వాన్ని ఆయన



కొనియాడారు. దేశం మంచి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఓటర్లు తీర్పు ఇచ్చినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా జరిగిన తాజా ఎన్నికల్లో ఎఎన్సీకి 40 శాతం, డిఎకు 22 శాతం ఓట్లు పోలయ్యాయి. కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడాన్ని అసాధారణ చర్యగా ఎఎన్సీ ప్రధాన కార్యదర్శి ఫికిలే మలులా తెలిపారు. కొత్తగా ఏర్పాటు అయిన రామాఫోసా సర్కారు కేబినెట్‌లో డిఎ పార్టీ సభ్యులు కూడా ఉండనున్నారు. ఎఎన్సీ, డిఎ కూటమి మాత్రమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని సౌతాఫ్రికన్లు ఒపీనియన్ పోల్స్‌లో అభిప్రాయపడ్డారు. దశాబ్దాలపాటు ప్రత్యర్థులుగా ఎఎన్సీ, డిఎ పార్టీలు ఇప్పుడు కలిసికట్టుగా పోటీచేయడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. దాదాపు 30 యేళ్ల తర్వాత ఎఎన్సీ పార్టీ పార్లమెంట్‌లో మెజారిటీ కోల్పోయింది.



# ఇందిరాగాంధీ మదర్ ఆఫ్ ఇండియా

## కేంద్ర మంత్రి సురేష్ గోపి వ్యాఖ్యలు

**తిరువనంతపురం, జూన్15:** కేరళలోని త్రిశూర్ లోక్‌సభ స్థానం నుంచి బిజెపితరఫున ఎన్నికైన సినీ నటుడు సురేశ్‌గోపి కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీని 'మదర్ ఆఫ్ ఇండియా'గా అభివర్ణించారు. కేరళకు చెందిన కాంగ్రెస్ మాజీ సిఎం కరుణాకరన్, మార్క్సిస్టు నేత ఇకె నాయనార్‌లు తన రాజకీయ గురువులుగా పేర్కొన్నారు. మోడీ కేబినెట్‌లో సహాయమంత్రిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆయన శనివారం త్రిశూర్‌లో పర్యటించారు. కరుణాకరన్ స్మారకమైన మురళీ మందిరాన్ని సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తన గురు సమానులైన కరుణాకరన్‌కు నివాళులర్పించేందుకు ఇక్కడికి వచ్చానని సురేశ్ గోపి పేర్కొన్నారు. మార్క్సిస్టు నేత నాయనార్, ఆయన భార్య శారద టీచర్‌ను సైతం తల్లిదండ్రులతో సమానంగా భావిస్తానని చెప్పారు. కన్నూర్‌లోని నాయనార్ నివాసాన్ని ఇటీవలే సందర్శించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీని మదర్ ఆఫ్ ఇండియాగా అభివర్ణించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మూలపురుషుడు కరుణాకరన్ అని చెప్పారు. పాలనా విషయాల్లో ఆమె సోహసోపేత నిర్ణయాలు తీసుకునేవారని పేర్కొన్నారు. 2019 లోనే మురళీమందిరాన్ని సందర్శించాలని అనుకున్నానని, రాజకీయ కారణాల వల్ల అప్పట్లో కుదరలేదన్నారు. త్రిశూర్ స్థానం నుంచి సురేశ్‌గోపి విజయం సాధించారు.

## మరోసారి 'మెలోడీ' మూమెంట్: మోడీ, మెలోని మరో సెల్ఫీ వైరల్

**రోమ్, జూన్ 15:** ఆ మధ్య భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీతో ఇటలీప్రధాని జార్జియా మెలోనీ సెల్ఫీ దిగారు. 'మెలోడీ' పేరుతో ఆ ఫొటో అప్పట్లో నెట్టింట తెగ వైరల్ అయ్యింది. తాజాగా మరోసారి వీరిద్దరూ స్వీయచిత్రం తీసుకున్నారు. దీంతో ఈ 'మెలోడీ' మూమెంట్ మళ్లీ ట్రెండింగ్‌గా మారింది. ఇటలీలోని అపులియా వేదికగా జి7 దేశాల శిఖరాగ్ర సదస్సు జరిగింది. ఈ సమావేశానికి విచ్చేసిన ప్రధాని మోడీకి ఇటలీ ప్రధాని మెలోని 'నమస్తే' అంటూ సాదర స్వాగతం పలికారు. కొద్దిసేపు వీరిద్దరూ ముచ్చటించుకున్నారు. సమావేశాలు పూర్తయిన అనంతరం మోడీతో మెలోనీ సెల్ఫీ తీసుకున్నారు. ప్రస్తుతం ఈఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతోపాటు ఈ సెల్ఫీ విడియోను



మెలోనీ తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. 'హాయ్ ఫ్రెండ్స్, ఫ్రమ్ మెలోడీ' అని క్యాప్షన్ ఇచ్చారు. గతేడాది డిసెంబరులో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్ వేదికగా జరిగిన 'కాప్ 28' సదస్సు సందర్భంగా వీరిద్దరి సెల్ఫీ వైరల్ అయిన సంగతి తెలిసిందే. మోడీతో తీసుకున్న స్వీయచిత్రాన్ని మెలోనీ ఎక్స్‌లో షేర్ చేశారు. దానికి మెలోడీ (ఇద్దరిపేర్లలోని అక్షరాలు కలిసేలా) అనే హ్యాష్‌ట్యాగ్‌ను జతచేశారు. అప్పటి నుంచి ఈ మెలోడీ పదం ట్రెండ్ అయ్యింది. కాగా నాటి ఫొటోపై ప్రధాని మోడీ కూడా స్పందిస్తూ.. 'స్నేహితుల్ని కలుసుకోవడం ఎల్లప్పుడూ సంతోషంగా ఉంటుంది' అని బదులిచ్చారు. ఇక, జీ7 సదస్సు లో భాగంగా ప్రధాని మోడీ శుక్రవారం వరుస ద్వైపాక్షిక భేటీలతో బిజీబిజీగా గడిపారు. అమెరికా, ఇటలీ, బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా, జపాన్ సహా పలు దేశాల అధినేతలతో విడివిగా సమావేశయ్యారు. వరుసగా మూడో దఫా ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకు మోడీకి పలువురు నేతలు శుభాకాంక్షలు తెలిపారు.

## దయచేసి ఢిల్లీకి నీరు విడుదల చేయండి: మంత్రి అతిశీ

**న్యూఢిల్లీ, జూన్ 15:** హీట్‌వేవ్ కారణంగా ఢిల్లీ ప్రజలు నీటి సంక్షోభంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆప్ నేత, ఢిల్లీ మంత్రి అతిశీ ఆవేదన వ్యక్తం చేశారు. హర్యానా రాష్ట్రం మానవతా దృక్పథంతో నీరు విడుదల చేయాలని ఆమె కోరారు. ఇటీవల దేశ రాజధానికి 137




క్యూసెక్కుల మిగులు జలాలను విడుదల చేయాలని హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. హిమాచల్ ప్రదేశ్ విడుదల చేసిన నీరు ఢిల్లీకి అందేలా చూడాలని సూచించింది. ఢిల్లీలో తాగునీటి కొరత 'అస్తిత్వ సమస్య'గా మారిందని కోర్టు పేర్కొంది. హిమాచల్ నీటిని విడుదల చేసిందని, అ నీరు హర్యానా మీదుగా ప్రవహిస్తున్నందున ఢిల్లీకి కావాల్సిన నీటి వాటాను బిజెపి పాలిత రాష్ట్రం హర్యానా విడుదల చేయడం లేదని ఆప్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. హర్యానా, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ వంటి పొరుగు రాష్ట్రాల నుంచి అదనంగా నీరు అందించాలని కోరుతూ ఢిల్లీ ప్రభుత్వం గత వారం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హర్యానా, యూపి, హిమాచల్‌తో సహా ఇతర రాష్ట్రాల నుంచి ఒక నెల పాటు అదనంగా నీరు విడుదల చేయాలని న్యాయస్థానాన్ని కోరింది. నీటిని వృథా చేసినవారికి రూ.2,000 జరిమానా విధిస్తామని పేర్కొంది.

## ఫ్రాన్స్ అధ్యక్షుడి వైపు మెలోనీ సీరియస్ లుక్.. విడియో వైరల్

**రోమ్, జూన్ 15:** జి7 సమావేశాల్లో భాగంగా ఇటలీ ప్రపంచస్థాయి నేతలకు ఆతిథ్యం ఇచ్చింది. ఈ సందర్భంగా జరిగిన డిన్నర్‌లో భాగంగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మెక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ పొడిపొడిగా పలకరించుకున్నారు. ఆ సమయంలో ఆమె మెక్రాన్‌ను సీరియస్‌గా చూసిన చూపు వైరల్ అవుతోంది. ఇంతకీ ఏం జరిగిందంటే.. జూన్ 13 నుంచి శనివారం వరకు ఇటలీలో జి7 సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా నేతలు బిజిబిజీగా చర్చలుజరిపారు. ఈ సందర్భంగా మెలోనీ, మెక్రాన్ మధ్య కూడా



భేటీ జరిగింది. జి7 తుది ప్రకటనలో గర్భవిచ్ఛిత్తి హక్కులను ఎలా పొందుపర్చాలన్న విషయమై వీరిద్దరూ చర్చించుకున్నారు. దానిపై ఇద్దరి మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. దాంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. తుది ప్రకటనలో సురక్షితమైన చట్టబద్ధ అబార్షన్ అనే పదాన్ని ఉపయోగించడాన్ని ఆమె తీవ్రంగా వ్యతిరేకించారు. అయితే ఆ పదాన్ని తొలగించడంపై మీడియాతో మాట్లాడుతూ మెక్రాన్ విచారం వ్యక్తం చేశారు. స్త్రీ, పురుషుల మధ్య సమానత్వం విషయంలో ఫ్రాన్స్‌కున్న అభిప్రాయమే మిగతా దేశాలకు ఉండాలని ఏమీ లేదన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల కోసం ఈ జి7 సదస్సును ఫ్రాన్స్ అద్యక్షుడు ఉపయోగించుకున్నారని మరోవైపు మెలోనీ ఆరోపించారు.

# కింది బెర్త్‌పై మూత్రంపోసిన సైనికుడు

**న్యూఢిల్లీ,జూన్ 15:** ఢిల్లీనుంచి ఛత్తీస్‌గడ్‌లోని దుర్గ్‌కు బయలుదేరిన గొండ్వానా ఎక్స్‌ప్రెస్‌లో పై బెర్త్‌లో పడుతున్న ఆర్మీ జవాన్ నిద్రిస్తూనే మూత్రం పోయడంతో కిందిబెర్త్‌పై ఉన్న మహిళపై పడింది. దీనితో ఆమె భర్తను నిద్రలేపి పరిస్థితి వివరించగా ఇద్దరూ కలిసి ఆర్పీఎఫ్‌కు ఫిర్యాదుచేసారు. తన చిన్నారి పాపతో కలిసి ఆమె కిందబెర్త్‌పై నిద్రిస్తుండగా హటాత్తుగా నీళ్ల వచ్చి పడ్డాయనుకుంది. అయితే తీరాచూస్తే ఆర్మీలో పనిచేసే వ్యక్తి నిద్రలోనే మూత్రం పోసే అలవాటు ఉందో ఏమోకానీ వెంటనే పోసేసాడు. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ వద్ద ఈసంఘటన జరిగింది. ఫిర్యాదు చేయడంతో రైల్వేపోలీసులు వచ్చారు. సైనికుడు మూత్ర విసర్జన చేసిన స్థలంలో ఫోటోలు తీసారు. ఆ సైనికుడిని ఏమీ అనకుండా అక్కడనుంచి వెళ్లిపోయారు. రైలు ఝాన్సీ చేరుకున్న తర్వాత మరికొందరు అధికారులు వచ్చి లలిత్‌పూర్ చేరుకున్నాక చర్యలు తీసుకుంటామని ఆర్పీఎఫ్‌తోపాటు ప్రభుత్వరైల్వే పోలీస్, ఎంసిఎఓ అధికారులు హామీ ఇచ్చారు. ఆ సైనికుడిపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సైనికుడు మద్యం మత్తులో ఉన్నాడని అతడి ప్యాంట్‌తడిసి ఉందని ఆర్పీఎఫ్ అధికారి



సంజయ్ ఆర్య వివరించారు. ఆర్పీఎఫ్ సిబ్బంది వచ్చిన సమయంలో అక్కడ మహిళ లేరని, అందుకే సైనికుడిని రైలు దింపలేదని వివరించారు. అధికారుల తీరుతో విసుగుచెందిన మహిళ వదలకూడదని నిర్ణయించుకుంది. ఈ ఘటనకు సంబంధించి ప్రధాని కార్యాలయం, రైల్వేమంత్రికి ఆన్‌లైన్‌లో ఫిర్యాదుచేసారు. ఆవ్యక్తిపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ చేసింది.

# కేజ్రీవాల్ కోర్టులో మాట్లాడుతున్న వీడియోలు తొలగించండి

## సునీతా కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు నోటీసులు

**న్యూఢిల్లీ, జూన్15:** ఆప్ అధినేత, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ సతీమణి సునీత కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు నోటీసులు జారీ చేసింది. మార్చి 28న అరవింద్ కేజ్రీవాల్ కోర్టులో మాట్లాడుతున్న దృశ్యాలు, ఆడియో రికార్డులను ఆమె తన సోషల్ మీడియా ఖాతాల నుంచి తొలగించాలని ఆదేశించింది. అలాగే అవి ఎక్కడున్న తీసివేయాలంటూ ఫేస్‌బుక్, యూట్యూబ్ వంటి సోషల్ మీడియా వేదికలకు ఆదేశాలు ఇచ్చింది. ఢిల్లీ మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరవింద్ కేజ్రీవాల్ అరెస్టయిన సంగతి తెలిసిందే. ఆ కేసు విచారణలో భాగంగా మార్చి 28న ఆయన వ్యక్తిగతంగా హాజరై స్వయంగా వాదనలు వినిపించారు. ఆప్‌ను ఒక అవినీతి పార్టీగా చిత్రీకరించేందుకు యత్నిస్తున్నారని ఆ సందర్భంగా ఆరోపించారు. ఆ వాదనకు సంబంధించిన ఆడియో, వీడియోను ఆప్‌తో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు సోషల్ మీడియాలో పోస్టు చేశాయంటూ ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. అలా విచారణలను రికార్డు చేయడం 'హైకోర్టు ఆఫ్ ఢిల్లీ రూల్స్ ఫర్ వీడియో కాన్ఫరెన్సింగ్ ఫర్ కోర్ట్స్' నిబంధనల ప్రకారం నిషిద్ధమంటూ ఆ పిటిషనర్ వాదించారు. వీటిని వైరల్ చేయడం ద్వారా న్యాయవ్యవస్థ, న్యాయమూర్తుల ప్రతిష్టకు భంగం కలిగించేందుకు యత్నించారని వెల్లడించారు. ఇదంతా ఆప్, అరవింద్ కేజ్రీవాల్ కుట్రలో భాగమని ఆరోపించారు. ఈ నిబంధనలు ఉల్లంఘించినందుకు చర్యలు తీసుకోవాలంటూ కోరారు. ఒక ఎక్స్ యూజర్ అప్‌లోడ్ చేసిన ఆడియో రికార్డింగ్‌ను సునీత కూడా తన సోషల్ మీడియా ఖాతాల్లో రీపోస్టు చేశారు. ఈ నేపథ్యంలో సదరు పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం వాటిని తొలగించాలంటూ సునీతతో పాటు సోషల్ మీడియా సంస్థలకు నోటీసులు జారి చేసింది. ఇదిలా ఉంటే తన అరెస్టును సవాల్ చేస్తూ



కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దానిపై విచారణ ఆలస్యమవుతుండడంతో ఎన్నికల్లో ప్రచారం కోసం చేసిన అభ్యర్థనను అంగీకరిస్తూ కోర్టు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ ఇచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు జూన్ 2న తిరిగి జైలు అధికారుల ముందు లొంగిపోయారు. ప్రస్తుతం ఆయన తీహార్ జైల్లో ఉన్నారు.

## భారత్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు పెంచడానికి

# జిశాట్-ఎన్2 ఉపగ్రహం

### - శ్రీహరికోట నుంచి త్వరలో ప్రయోగం
### - బరువైన ఉపగ్రహం తయారీలో శాస్త్రవేత్తలు



**శ్రీహరికోట (తడ), జూన్ 15 ప్రభాతవార్త** మన దేశంలోని బ్రాడ్‌బ్యాండ్ సేవలను మరింత మెరుగుపరచడం కోసం ఇస్రో జిశాట్-ఎన్2 ఉపగ్రహాన్ని రూపొందిస్తోంది. అతి బరువైన ఈ ఉపగ్రహం తయారీలో ఇస్రో శాస్త్రవేత్తలు నిమగ్నమయ్యారు. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి త్వరలోనే ఈ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. జిశాట్-ఎన్2.. జిశాట్ 20 సిరీస్‌లో ప్రధానమైనది. న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ వారి కమ్యూనికేషన్ శాటిలైట్ ఇది. ఇస్రో వాణిజ్య విభాగమైన న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ జిశాట్-ఎన్2ను రూపొందిస్తోంది. దేశమంతా బ్రాడ్‌బ్యాండ్ సేవలతో పాటు ఇన్ ఫ్లైట్ కనెక్టవిటీని మెరుగుపరచడానికి ఈ ఉపగ్రహం ఉపయోగపడుతుందని అంటున్నారు. బహుళ పార్ట్ బీమ్‌లు మరియు వైడ్ బ్యాండ్, కెఎ ట్రాన్స్‌పాండర్లను కలిగి ఉన్న ఈ ఉపగ్రహం చిన్న వినియోగదారుల టెర్మినల్స్‌తో పెద్ద సబ్‌స్క్రైబర్స్ బేస్‌కు మద్దతివ్వడం లక్ష్యంగా పెట్టుకుంది. ఫ్రీక్వెన్సీ పునర్వినియోగాన్ని అనుమతించే మల్టీ బీమ్ ఆర్కిటెక్చర్ ద్వారా ఇది అంతరిక్షం నుంచి సేవలందిస్తుంది. 4700 కిలోల బరువు ఉన్న జిశాట్-ఎన్2 ఉపగ్రహం 14 సంవత్సరాల పాటు సేవలు అందిస్తుందని శాస్త్రవేత్తలు తెలిపారు. మొత్తం 32 యూజర్ బీమ్‌లను కలిగి ఉన్న ఈ ఉపగ్రహంలో 8 నారో స్పాట్ బీమ్‌లు ఈశాన్య ప్రాంతాల సేవలకు ఉపయోగపడనున్నాయి. మిగిలిన దేశంలోని ప్రధాన భూభాగంలో 24 వైడ్ స్పాట్ బీమ్‌లు ఉపయోగపడతాయి. అత్యంత ఆధునిక సామర్థ్యం కలిగిన వీటిలోని పేలోడ్లు, బీమ్‌లు వంటివి దేశానికి నిర్దిష్టమైన సేవలు అందించగలవని నమ్ముతున్నారు.

# మునేరు డ్యాం గండి పూడ్చి 20 వేల ఎకరాలకు సాగునీరు అందించాలి

### : జిల్లా కలెక్టర్ ఢిల్లీరావుకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ వినతి

**జగ్గయ్యపేట, జూన్ 15, ప్రభాతవార్త :** మునేరు డ్యామ్ కిందగల 20 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు డ్యామ్‌కు పడిన గండిని పూడ్చాలని, పెండింగ్ పనులు పూర్తిచేసి రైతులను ఆదుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావును టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కోరారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని వత్సవాయి మండలం పోలంపల్లి మునేటి డ్యామ్ ఆయకట్టును ఆదుకునేందుకు తెలంగాణా రాష్ట్రంలోని మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం పెద్దమండవ గ్రామం వద్ద మునేటికి పడిన గండిని యుద్ధప్రాతిపదికన పూడ్చివేయాలని కలెక్టర్‌కు శనివారం రాజగోపాల్ వినతిపత్రం సమర్పించారు. దీంతో ఖమ్మం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని కలెక్టర్ డిల్లీరావు రాజగోపాల్‌కు హామీ ఇచ్చారు.

**అన్నక్యాంటీన్ పునఃప్రారంభానికి శ్రీకారం**

జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో అన్నక్యాంటీన్ పునఃప్రారంభానికి ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల శ్రీకారం చుట్టారు. సిఎం చంద్రబాబు వంద రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్నక్యాంటీన్లను ప్రారంభించాలని ఉన్నతాధికారులను ఆదేశించిన నేపథ్యంలో శనివారం రాజగోపాల్ కమలా థియేటర్ సమీపంలోని పాత అన్నక్యాంటీన్ భవనాన్ని పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్న క్యాంటీన్ తిరిగి నిర్వహించేందుకు అవసర మైన చర్యలను అధికారులు తీసుకోవాలని మార్గనిర్దేశన చేసినట్లు చెప్పారు. పూర్తిస్థాయిలో పనులు వేగవంతంగా పూర్తి చేయ్యాలని ఆదేశించినట్లు తెలిపారు. కాగా ఈకార్య క్రమంలో టిడిపి నేతలు యలమంచిలి రాఘవేంద్రరావు (రాఘవ), కన్నెబోయిన రామలక్ష్మి, సూర్యదేవర రాంప్రసాద్, వేదులాపురి సైదానాయుడు, కటికల అనిల్ కుమార్, మున్సిపల్ డిఇఇ ఉలిసి శివకోటేశ్వర రావు పాల్గొన్నారు.



ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావుకు వినతిపత్రం అందజేస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్

**మొక్కులు చెల్లించుకున్న టిడిపి తెలంగాణా అభిమానులు**

గత ఐదేండ్ల నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అరాచకాలను గమనించి, చంద్రబాబునాయుడును ఇబ్బందులు పెట్టిన తీరుకు ఆవేదన చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గ టేకులపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అభిమానులు శనివారం జగ్గయ్యపేట మండలంలోని తిరుమలగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానానికి విచ్చేసి మొక్కులు చెల్లించుకున్నారు. చంద్రబాబు తిరిగి ఆంధ్రా ముఖ్యమంత్రి కావాలని తాము కోరుకున్నామని, భగవంతుడు తమ కోరిక తీర్చాడని పేర్కొంటూ 1,001 కుబ్బరికాయలను కొట్టి స్వామివారిని దర్శించుకున్నారు. టేకులపల్లి నుండి గుడిపూడి మోహన్‌రావు, అనుగోజు నటరాజ్, రాము, కృష్ణ, విజయవాడ నుండి నారాయణ, రంజిత్‌కుమార్ ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాజీవ్‌నగర్‌లో అక్రమ కట్టడాల తొలగింపు



**శ్రీకాళహస్తి,జూన్ 15 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకొనుటకు పక్కా ప్లాన్ ప్రకారం కొందరు భూ బకాసురులు ముందుకు వెళుతూ ఆక్రమణల తొలగింపుకు ప్రయత్నిస్తే సమయం కోరటంతో వివాదాలు చోటు చేసుకున్నాయి. అయితే ఇవి పక్కాగా రోడ్డు,కాలువ పొరంబోకులే అని రెవెన్యూ అధికారులు స్పష్టం చేసారు. శ్రీకాళహస్తి తహశీల్దార్ జనార్ధన్‌రాజు, తొట్టంబేడు తహశీల్దార్ శివరామసుబ్బయ్యలు, సచివాలయ విఆర్ఓ ప్రేమ్, డిటి సుధీర్‌రెడ్డి, సర్వేయర్ రాఘవులు, హరినాథ్, బాల మురళి, ఆర్‌అండ్‌బి ఎఇఇలు కలసి శనివారం రాజీవ్‌నగర్ లోని అక్రమ కట్టడాలను తొలగించుటకు పూనుకున్నారు. రాజీవ్‌నగర్‌లో విచ్చల విడిగా గత ఒరెండేళ్ళుగా నిరుపేదలకు సంబంధించిన పట్టాలను అక్రమించుకొని క్రయ విక్రయాలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి-పిచ్చాటూరు మార్గంలోని రాజీవ్‌నగర్‌లో ఆక్రమణలకు సంబంధించి ఆర్‌అండ్‌బి అధికారుల ఫిర్యాదుమేరకు ఆక్రమణల తొలగింపుకు పూనుకున్నారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో విచ్చల విడిగా ప్రభుత్వ, నిరుపేదల భూములను అక్రమణలకు గురయ్యాయి. ముఖ్యంగా రాజీవ్ నగర్‌కేంద్రంగా రూ.కోట్ల వ్యాపారం సాగింది. గత ఏడాది మున్సిపల్ కార్యాలయంలోని ఓ చిరుద్యోగి వద్ద 316 పట్టాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి వదిలిపెట్టారు. అయితే ఆ విచారణ తరువాత ఏమైంది? శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలో విచ్చల విడిగా అక్రమ కట్టడాలు సరే! మరి నేడు లబ్దిదారులుగా చెబుతున్న వారు చేతిలో కాగితాలు పట్టుకొని వచ్చిన వారికి ఎంజాయ్‌మెంట్ సర్టిఫికేట్లు ఎవరు? జారి చేసారు? అవినీతి పుట్టను, అక్రమాల తుట్టెలను అధికారులు కదిలించారు. ఇక్కడ మూడేళ్ళుగా యథేచ్ఛగా అధికార పార్టీ నాయకుల పేరు చెప్పి దౌర్జన్యాలు సాగిస్తుంటే నిజమైన లబ్దిదారులు గగ్గోలు పెడుతున్నా స్పందించని అధికారులు ఒక్కసారిగా నిద్రమేల్కొనట్లు వ్యవహారించటం ప్రజలకు ఆశ్చర్యం కల్గించింది. ఏ గొడవ జరిగినా తమకు ఫిర్యాదు రాలేదని చెప్పిన అధికారులు ప్రభుత్వం మారిన వెంటనే అక్రమ నిర్మాణాలంటూ కేకలు పెడుతున్నారంటే వారి తీరు ఏమిటో అర్థమౌతుంది. రోడ్డుపక్కన టిడ్కో ఇళ్ళ కాంప్లెక్సుల పక్కన పక్కానిర్మాణాలు, షాపింగ్ కాంప్లెక్సులు నిర్మిస్తుంటే, ఫిర్యాదులు అందుతుంటే పట్టించుకోని అధికారులు ఒక్కసారిగా 'రోడ్డు పొరంబోకు, కాల్వ పొరంబోకు అంటూ' పొలికేకలు పెట్టడం గమనించదగ్గ విషయం. ఆర్‌అండ్‌బి రోడ్డు పక్కన నిర్మాణాలు జరుగుతుంటే ఆ శాఖ అధికారులు ఎక్కడకు పోయారు? మరి కాలువ పొరంబోకును ఆక్రమించుకుంటుంటే కనబడలేదా? ఇక్కడ అధికార పార్టీ ముసుగులో అవినీతి అనకొండలు తయారయ్యాయన్నది జగమెరిగిన సత్యం. స్థానిక వైసిపి నాయకుని అడ్డుపెట్టుకొని కొందరు రూ,కోట్లు కొల్లగొట్టారు. నిరుపేదలు ఆ నాయకునికి ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదు. అధికారులెవ్వరూ ఆ వైపు కన్నెత్తి చూడలేదు. ప్రభుత్వం మారగానే అధికారులకు చట్టాలు, కాలువలు, రోడ్డు మార్జిన్లు గుర్తుకొచ్చాయి. ఎన్నికల సమాయంలోనూ, పోలింగ్ తరువాత విచ్చల విడిగా అమ్మకాలు జరిగాయి. కానీ ఎవ్వరూ పట్టించుకోలేదు. ఇప్పుడు లబ్దిదారులుగా ముందుకు వచ్చి కొందరు తమకు పట్టాలున్నాయని మ్యానువల్ పట్టాలను అధికారులకు చూపుతున్నారు.

కానీ అవి మాకు సంబంధం లేదని అధికారులు చెబుతున్నారు. అయితే ఆ పట్టాలపై ఎవరి సంతకం ఉందో అది అసలో నకిలినో? తేల్చాల్సి ఉంది. కాలువ పొరంబోకు అన్నపుడు అభ్యంతరం ఎందుకు? వాటిని ఎవరు నిర్మించుకున్నారో వారి పై చర్యలు తీసుకుంటే సరిపోతుంది కదా? ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోరు?



## అంతర్వేది లక్ష్మి నరసింహస్వామిని దర్శించుకున్న హోంమంత్రి అనిత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 15, ప్రభాతవార్త :** రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత శనివారం సఖినేటిపల్లి మండలం అంతర్వేదిలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకన్నారు. నూతన ప్రభుత్వంలో హోంమంత్రిగా బాధ్యతీలు చేపట్టి ఆలయానికి వచ్చిన అనితకు అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. స్వామిని దర్శించుకుని అర్చకుల నుంచి వేద ఆశీర్వచనం అందుకున్నారు. ఆలయ ఈఓ సత్యనారాయణ మంత్రికి స్వామి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. మంత్రి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం ప్రారంభించే ముందు స్వామిని దర్శించుకుని ప్రచారం ప్రారంభించామని స్వామి ఆశీస్సులతో ఎన్నికల్లో ఘన విజయం సాధించి మంత్రి పదవి పొంది తొలిసారిగా స్వామిని దర్శించుకుని ఆశీస్సులు పొందడానికి వచ్చానని అనిత తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్‌లో సుపరిపాలన ప్రారంభమైంది

### ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, జూన్ 15, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పట్టిన గ్రహణం వీడిపోయిందని, సుపరిపాలన ప్రారంభమైందని ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు పదవీ బాధ్యతలు స్వీకరించిన క్షణం నుండి రాష్ట్రంలోని అన్నిరంగాల్లో కూడా ప్రక్షాళన ఆరంభమైందన్నారు. ఇప్పటిదాకా రాష్ట్రంలో కొనసాగిన దుర్మార్గ పాలనకు సంబంధించి సమగ్ర దర్యాప్తు కూడా ప్రారంభమైందన్నారు. చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తూ ఐదు ముఖ్యమైన ఫైళ్ళపై సంతకాలుచేసి తన వైఖరిని ప్రదర్శించారన్నారు. 2019 ఎన్నికల్లో జగన్మోహనరెడ్డి నిరుద్యోగ యువతకు ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదలచేసి 2.30 లక్షల ఉద్యోగాలిస్తానని నమ్మబలికి చివరికి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా చేసిన నిర్లక్ష్యం గురించి చెప్పాల్సిన పనిలేదన్నారు. అలాగే ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు, అన్నక్యాంటీన్లను పునరుద్ధరించటం, పింఛన్లను లబ్ధిదారుల అవసరాలకు అనుగుణంగా పెంచటం, యువతకు నైపుణ్యాలు పెంచి వారికి ఉద్యోగ ఉపాధి కల్పనలకు బాటవెయ్యటం అనే అతి ముఖ్యమైన ఫైళ్ళపై సంతకాలు చేయటం చారిత్రాత్మక అంశమన్నారు. వెళ్ళిపోయిన పరిశ్రమలను తిరిగి రాష్ట్రానికి రప్పించటం, యువతను ఆదుకోవటం, ఆదాయ ఒనరులను వృద్ధి చేయటంపై ప్రణాళికలు రూపొందించటం కూడా ఆరంభమైందన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందన్నారు. ఎన్‌డిఏ కూటమి విజయం సాధించటంపట్ల సంతోషం వ్యక్తంచేస్తూ కేక్‌కట్‌చేసి పంచిపెట్టారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో-కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, నూజివీడు పార్టీ పరిశీలకులు గింజుపల్లి రమేష్, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, ఎన్‌టిఆర్ జిల్లా పార్టీ అధికార ప్రతినిధి షేక్ అన్వర్, పార్టీ సీనియర్ నాయకులు, మాజీకౌన్సిలర్ రేపాల కాంతారావు, బిసి నాయకులు తాళ్లూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





విలేకరులతో మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్

## మహిళలకు త్వరలోనే గుడ్‌న్యూస్

# మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు

**ఒంగోలు, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం వరుసగా ఎన్నికల హామీలను అమలు పరుస్తూ వెళ్తుంది. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే ఇచ్చిన హామీల మేరకు ఐదు కీలక ఫైళ్లపై సంతకాలు చేశారు. నిరుద్యోగ యువత కోసం మెగా డీఎస్సీ, రైతుల కోసం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పింఛన్ దారుల కోసం రూ.3వేల నుంచి రూ.4వేల వరకు, పేదలకు కోసం అన్న క్యాంటీన్లు, నైపుణ్య శిక్షణ కోసం స్కిల్ సెన్సెస్ ఫైళ్లపై సంతకాలు చేశారు. ఇలా అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునేలా వరుసగా హామీలను అమలు చేస్తూ వెళ్తున్న చంద్రబాబు మరో హామీపై కూడా దృష్టి పెట్టినట్లు తెలిసింది. మహిళల కోసం ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చే హామీని కూడా త్వరలో అమలు పరచనున్నామని అధికార పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబునాయుడు మహిళలను ఆకట్టుకునేందుకు అనేక హామీలు ఇచ్చారు. తల్లికి వందనం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500లు ఇస్తామని హామీ ఇచ్చారు. దీంతో పాటు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇంట్లో వినియోగించే గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో పేద మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో చంద్రబాబు మహిళలను ఆకట్టుకునేందుకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని సూపర్‌సిక్స్‌లో ప్రకటించారు. మహిళలు ఎక్కువగా ఈ హామీకి అట్రాక్ట్ అయి అధిక సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు క్యూ కట్టడమే కాకుండా గంటలు తరబడి వేచి ఉండి కూటమి అభ్యర్థుల విజయానికి కారణంలో ఒకటి ఉచిత గ్యాస్ సిలిండర్ అన్న అభిప్రాయం ఉంది. అందుకే చంద్రబాబునాయుడు ఈ హామీని అమలు చేయాలని నిర్ణయించారు. ఒక కుటుంబానికి వాడే సిలిండర్ రెండు నుంచి మూడు నెలలు వస్తుంది. అంటే ఏడాదికి మూడు సిలిండర్లు అంటే తొమ్మి నెలలు ఉచితంగా మహిళలు గ్యాస్ సిలిండర్లు పొందే అవకాశం ఉంది. గ్యాస్ సిలిండర్ ధర దాదాపు రూ.900లు ఉండటంతో ఫ్రీగా ఇచ్చేందుకు చంద్రబాబునాయుడు రెడీ అవుతున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన శాఖల అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. జులై మొదటి వారం నుంచి ఈ ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయించినట్లు తెలిసింది. అందుకు సంబంధించిన విధివిధానాలను రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించినట్లు తెలిసింది. ఒక సిలిండర్ కాబట్టి పెద్దగా ఆర్థిక భారం కూడా ప్రభుత్వంపై జులైలో పడే అవకాశం లేకపోవడంతో ఈ హామీని అమలు చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధర రూ.500లకు వస్తుంది. తెలంగాణాలో తెల్లకార్డులు ఉన్న వారికే ఈ పథకాన్ని వర్తింప చేస్తుంది. తొలుత గ్యాస్ సిలిండర్‌కు డబ్బు చెల్లిస్తే వెంటనే ప్రభుత్వం వారి ఖాతాల్లో నగదు జమ చేసేలా చర్యలు తీసుకుంటుందా లేదా నేరుగా గ్యాస్ కంపెనీలకు చెల్లించేలా ఒప్పందం రూపొందిస్తుందా అన్నది చూడాల్సి ఉంది. పేదలకు మాత్రమే ఈ పథకం వర్తించేలా నిర్ణయం తీసుకునేలా అవకాశాలు ఉన్నాయి. అందుకు అవసరమైన విధివిధినాలను రూపొందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. మొత్తం మీద అంత సవ్యంగా జరిగితే జులై నుంచి ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ జరుగుతుందని అధికార వర్గాలు వెల్లడించారు. మరి జులై నుంచి వంటింట్లో సూపర్ సిక్స్ కొట్టినట్లేనన్నారు.

# బిసిల బతుకులు మార్చేలా ఐదేళ్లు పనిచేస్తాం

### - బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అమరావతి, జూన్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రతి బిసి బిడ్డకు న్యాయం చేసేలా అనునిత్యం పనిచేద్దామని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. విజయవాడలోని ఆమె నివాసంలో బిసి సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి ఆధ్వర్యంలో బిసి సాధికార సమితి నాయకులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో సగానికి పూగా ఉన్న జనాభా బిసిలే ఉన్నప్పటికీ అన్ని రకాలుగా బిసిలు అవస్థలు పడుతున్నారని మంత్రి చెప్పారు. వారి జీవితాల్లో వెలుగు తీసుకొచ్చే గురుతర బాధ్యతను తనకు చంద్రబాబు అందించటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి బిసిలకు సంక్షేమ పథకాలు అందించి, సాధికారత దిశగా నడిపించే యజ్ఞంలో అనుక్షణం అండగా ఉంటానని చెప్పారు. టిడిపికి బిసిలు తొలి నుంచి వెన్నుముకగా నిలిచారని, ఇపుడు కూడా అదేస్థాయిలో ఫలితాలిచ్చి ఆదరించారని అన్నారు. బిసిల జీవితాల్లో సమూల మార్పులు తీసుకొచ్చి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మెరుగైన స్థానంలో నిలపాలనే చంద్రబాబు విజన్‌కు తగ్గట్టుగా పనిచేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో బిసిలకు దగా చేశారని, సంక్షేమ పథకాల నుంచి అన్ని రకాలుగా అన్యాయం చేశారన్నారు. మన ప్రభుత్వంలో బిసిలకు అన్యాయం జరిగిందని ఏ ఒక్కరూ ఆలోచించని విదంగా మేలు చేసి చూపిస్తామని సవిత తెలిపారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాష్ట్రంలో బిసి సంక్షేమానికి గతంలో చంద్రబాబు చేపట్టిన పనులన్ని పరిశీలించాలని, బిసి భవన్స్ లాంటి మెరుగైన కార్యక్రమాలను పునరుద్ధరించాలని గురుమూర్తి విన్నవించారు. అదే సమయంలో ఎన్నికల మేనిఫెస్టో బిసి డిక్లరేషన్‌లో వచ్చిన హామీలను అమలు చేయాల్సిన గురుతర బాధనయత మనపై ఉందని గుర్తుచేశారు. బిసిలంటే టిడిపికి కంచుకోట అన్నారు. ప్రతి కులానికి , ప్రతి వర్గానికి న్యాయం చేసి బిసిలపై టిడిపికి ఉన్న చిత్తశుద్ధిని చూపిద్దామని వీరంకి వెంకట గురుమూర్తి తెలిపారు. బిసి నాయకులు బొడ్డు వేణుగోపాల్, రాష్ట్ర బిసి సోషల్ మీడియా కన్వీనర్ రాఘవేంద్ర, రాష్ట్రప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, చేనేత నాయకులు డివి సుబ్బారావు, రాష్ట్ర మేదర కన్వీనర్ ఏసుబాబు, రాష్ట్ర దాసరి సాధికార్ల సమితి కన్వీనర్ తుపాకుల అప్పారావు, రాష్ట్ర నగరాల సాధికార సమితి కన్వీనర్ మరుపిళ్ల తిరుమలేష్, రాష్ట్ర బట్రాజ్ సాధికార సమితి కన్వీనర్ ప్రసన్నాంజనేయులు తదితరులు మంత్రి సవితను ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## మహారాష్ట్ర గవర్నర్‌చే రాహుకేతుదోష నివారణ పూజలు



**శ్రీకాళహస్తి,జూన్ 15 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజల్ని దేశంలోనే కాకుండా విదేశాల నుంచి కూడా వచ్చి జరిపించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం మహారాష్ట్ర గవర్నర్ రమేష్‌బైస్ కుటుంబసభ్యులతో వచ్చారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం చెప్పారు. వారు ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. ఆలయ ఎఇఓ సతీష్‌మాలిక్ వెంటనే సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులను ఏర్పాటు చేసారు. అక్కడ పూజలు జరిపించుకున్న వారికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం భాగ్యం కల్గించారు. తరువాత మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద వారికి వేదపండితులచే ఆశీర్వచనాలు అందించారు. ఎఇఓ స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలను అందించారు. ఏర్పాట్లును పిఆర్ఓ నాగభూషణం నాయక్, ఆలయ ఇన్స్‌పెక్టర్ హరియాద్, సూపరింటెండెంట్, సిఎస్ఓ నాగభూషణం యాదవ్ ఆలయాధికారులు రెవెన్యూ శాఖ ప్రోటోకాల్ అధికారి కుమార్ తదితరులు పర్యవేక్షించారు.

## తాగు నీటిలో క్రిమిసంహారక మందు తప్పిన ప్రాణ నష్టం..

**కణేకల్లు, జూన్ 15 ప్రభాతవార్త:** కణేకల్లు మండలంలోని తుంబిగనూరులోని వాటర్ ప్లాంట్‌ను సందర్శించిన కళ్యాణదుర్గం డిఎస్పీ బి.శ్రీనివాసులు. డ్రింకింగ్ వాటర్ ప్లాంట్‌లో క్రిమి సంహారక మందు కలిపినట్లు వైరల్ కావడాన్ని సీరియస్‌గా తీసుకున్న జిల్లా ఎస్పీ గౌతమిసాలి ఐపిఎస్ ఘటనపై లోతుగా విచారణ చేపట్టి నింధితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు సూచించారు. గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు నిన్నరాత్రి ఈ ఘటనకు పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. స్థానికులు గమనించకుండా త్రాగునీరు సేవించిఉంటే ప్రాణ నష్టం మరియు ఆసుపత్రిపాటు అయ్యేవారు పెద్ద ప్రమాదమే తప్పిందన్నారు. చాగంటిలో క్రిమిసంహారక ముందు కలిపిన వైనం చూస్తుంటే ఎందుకిలా చేశారు, ఊరి ప్రజలపై ఇలా ప్రాణలపై చెలగాటమాడడం, ఎవరికి ఏం అవసరం ఉంది. రాజకీయ కోణంలో కూడా ఏమైనా దుండగులు ఈ పని చేసి ఉంటారేమోనని రాజకీయ కోణంలో కూడా పోలీసులు విచారణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం డిఎస్పీ శ్రీనివాసులు, కణేకల్లు ఎస్సై శ్రీనివాసులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



వాటర్ ప్లాంట్‌ను తనిఖీ చేస్తున్న డిఎస్పీ

## జి7 కూటమి సదస్సు నుంచి భారత్ చేరుకున్న ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జూన్ 15:** ఇటలీలో జరిగిన జి7 శిఖరాగ్ర సమావేశానికి హాజరయిన భారతప్రధాని నరేంద్రమోడీ తన పర్యటన ముగించుకుని ఢిల్లీకి చేరుకున్నారు. ఇటలీపర్యటనలో జి7 దేశాల ఔట్‌రీచ్ సదస్సుకు హాజరయిన మోడీ వివిధ దేశాధినేతలతో భేటీ అయ్యారు. ద్వైపాక్షిక చర్చలుజరిపారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, బ్రిటన్‌ప్రధాని రిషిసునక్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, కెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడో, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ తదితరులతో అనేక అంశాలపై చర్చలు జరిపారు. జీ7 శిఖరాగ్ర సమావేశానికి ప్రధానిమోడీని ఆహ్వానించడం వేగంగా ఎదుగుతున్న చైనాను ఎదుర్కొనడానికి పశ్చిమదేశాల ప్రణాళికల్లో భారత్‌కు ప్రముఖ స్థానం లభిస్తున్న దనడానికి సూచనగా ఉంది. భారత్‌తోపాటు 11 అభివృద్ధిచెందుతున్న దేశాధి నేతలను కూడా జీ7 కూటమి సదస్సుకు ఆహ్వానిం చారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానిమోడీచేపట్టిన మొదటి విదేశీ పర్యటనకాగా ఇటలీమూడోసారి ప్రధానిగా బాధ్యతలుచేపట్టిన మొదటి విదేశీ పర్యటన కావడంతో ప్రపంచ దేశాల అధినేతలు అభినందించారు. అపులియాలో జరిగిన జి7 శిఖరాగ్ర సమావేశం చాలా ఉపయోగకరంగా ఉంది. ప్రపంచ నేతలతో కలిసి మాట్లాడి చాలా అంశాలపై చర్చలు జరిపాం. గ్లోబల్ కమ్యూనికీకిప్రయోజనం చేకూర్చే ప్రభావవం తమైన పనరిష్కారాలు రూపొం దించు కోవడం, భవిష్యత్తు తరాలకు మెరుగైన ప్రపం చాన్ని నిర్మించడం మా లక్ష్యం అన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
ఆదివారం, 16 జూన్, 2024


## ఎంపి శ్రీభరత్‌కు .. వంశీకృష్ణ శ్రీనివాస్ శుభాకాంక్షలు

- అత్యధిక ఓట్ల శాతం సాధించినందుకు



8లో

## సంపత్ వినాయగర్ ఆలయ హుండీ లెక్కింపు

- 28 రోజులకు గాను రూ.18,28,509 , బంగారం, వెండి, విదేశీ కరెన్సీ రాక



8లో

# హోంమంత్రి అనితకు ఘన స్వాగతం

- అడుగడుగునా పూల వర్షం కురిపించిన కూటమి శ్రేణులు ... భారీ గజమాలతో సత్కారం





8లో

## రాష్ట్రంలో త్వరలో ..

# నూతన ఐటి పాలసీ

- ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖపై మంత్రి నారా లోకేష్ సమీక్ష



విశాఖపట్నం, జూన్ 15, ప్రభాతవార్త

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్స్ శాఖపై మంత్రి లోకేష్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉండవల్లి లోని నివాసంలో ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ శాఖ ముఖ్య అధికారులతో మంత్రి నారా లోకేష్ శనివారం సమావేశమయ్యారు. రాష్ట్రంలో కొత్తగా ఐటి ఎలక్ట్రానిక్స్ కంపెనీలను రప్పించడానికి ఎటువంటి ప్రోత్సహకాలు ఇవ్వాలి, ఇప్పటికే ఉన్న ఐటి కంపెనీలకు ప్రభుత్వం చెల్లించాల్సిన ప్రోత్సాహక బకాయిలు తదితర వివరాలను ఆరా తీశారు. సాధ్యమైనంత త్వరగా వివరాలు సమర్పిస్తే ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో నూతన పాలసీ తీసుకువస్తామని లోకేష్ చెప్పారు. విశాఖను ఐటి హబ్ గాను తిరుపతి ఎలక్ట్రానిక్స్ హబ్ గా మార్చడానికి ప్రణాళిక సిద్ధం చేయాలని ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగంలో పేరుగాంచిన అన్ని పెద్ద కంపెనీలను రాష్ట్రం పెట్టుబడులు పేట్టేందుకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని అధికారులను కోరారు. ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ శాఖ ప్రభుత్వ కార్యదర్శి కోన శశిధర్, స్పెషల్ సెక్రటరీ బి సుందర్ ఎపి టెక్నాలజీ సర్వీసెస్ మేనేజింగ్ డైరక్టర్ ఎం రమణారెడ్డి ఎపి ఇన్నొవేషన్ సొసైటీ సిఇఓ టి అనిల్‌కుమార్, ఆర్టజీఎస్ డైరెక్టర్ చెరుకువాడ శ్రీరామ్ కె బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## వంశీకృష్ణకు శుభాకాంక్షల వెల్లువ

- పలువురు అభిమానులు, నేతలతో నిండిన క్యాంపు కార్యాలయం



8లో

## అనకాపల్లిని అభివృద్ధి పథంలో నడిపిస్తా

- మీడియా సమావేశంలో ఎంపి సిఎం రమేష్



8లో

## నాన్నే నాకు స్ఫూర్తి.. ప్రేరణ

- భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు రవితేజ



8లో



శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని విశాఖ ఎంపి శ్రీభరత్ శనివారం దర్శించుకున్నారు. ఈయనకు ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి పూలమాలలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. తొలుత కప్పస్థంభం వద్ద ఆలింగనం చేసుకున్నారు. అనంతరం స్వామివారికి గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.
- ప్రభాతవార్త, సింహాచలం

## ఎంపి సిఎం రమేష్‌కి శుభాకాంక్షలు

అనకాపల్లి నుంచి భారీ మెజార్టీతో గెలుపు - అభిమానులతో వెళ్లి మిఠాయి తినిపించిన మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్



8లో

## అన్న క్యాంటీన్ పునరుద్ధరణ



పెందుర్తి నియోజకవర్గం వేపగుంట సమీపంలో అన్న క్యాంటీన్‌ను పున: ప్రారంభించారు. దీంతో పేద ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
- ప్రభాతవార్త, విశాఖపట్నం

## అగ్నిప్రమాద బాధితులకు ఎంపి, ఎమ్మెల్యే పరామర్శ

- కొత్తవలస మండలం సంతపాలెం వద్ద షార్ట్‌సర్క్యూట్‌తో నాలుగిళ్లు దగ్ధం



8లో

## ఎంపీ సీఎం రమేష్‌కు .. ఎమ్మెల్యే వంశీకృష్ణ శుభాకాంక్షలు



8లో

## ముగిసిన ఏపి ఛాంబర్స్ ఉమెన్స్ వింగ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్




విశాఖపట్నం, జూన్ 15, ప్రభాతవార్త

రోటరీ క్లబ్, ఎంఎస్ఎంఈ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో ఏపీ ఛాంబర్స్ ఉమెన్స్ వింగ్ 14,15 తేదీలలో విశాఖలోని గాయత్రీ విద్యాపరిషత్ ఎంవిపి కాలనీలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ప్యాకేజింగ్ , లైవ్‌స్టాక్ సెక్టార్‌లలో కొత్త పారిశ్రామికవేత్తలకు అవసరమైన హ్యాండ్‌హోల్డింగ్‌ను అందించడానికి ఈ వర్క్‌షాప్‌లు నిర్వహించామని ఏపీ ఛాంబర్స ఉమెన్స్ వింగ్ చైర్‌పర్సన్ గీతా శ్రీకాంత్ తెలిపారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం సిహెచ్ గణపతి కొత్త వ్యాపారాలకు అందుబాటులో ఉన్న పారిశ్రామిక అభివృద్ధి పథకాలు రాయితీలపై - మిగతా 8లో

## 17న అచ్చెన్న, రామ్మోహన్ రాక



**విశాఖపట్నం, జూన్ 15, ప్రభాతవార్త:** ఈనెల 17న విశాఖ జిల్లాకు కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు విశాఖ విమానాశ్రయానికి ఉదయం 9.30 గంటలకు చేరుకుంటారు. అనంతరం ర్యాలీగా బయల్దేరి ఎన్ఎడి కొత్తరోడ్డు, మద్దిలపాలెం మీదుగా రానున్నారు. 1.30 నిమిషాలకు భోగాపురం వద్ద భోజన విరామం తర్వాత శ్రీకాకుళం 2.30కు వెళ్తారు. అరసవల్లి, ఏడురోడ్ల జంక్షన్ మీదుగా ఎంపి ఇంటి వరకు ర్యాలీగా చేరుకుంటారు.

## ఎంవివి కుటుంబ సభ్యుల కిడ్నాప్‌పై.. పునర్విచారణ చేయాలి



8లో

-జనసేన నేత పీతల మూర్తి యాదవ్ డిమాండ్
- కిడ్నాప్ అంతా ఓ డ్రామా
- వైసిపి పెద్దలు ఆడిన నాటకం
- అప్పటి పోలీసు అధికారులు ఎంవివితో కుమ్మక్కయ్యారు
- నిందితుడికి ఐదు కార్లను గిఫ్ట్‌గా ఇచ్చిందెవరు?

## జగన్ ఓడినా బుద్ధి రాలేదు

- టిడిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ



8లో

## ముగిసిన ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

7వ పేజీ తరువాయి..

అందించారు. డా. బికె సహు ఎన్ఆర్‌డిసి ఫుడ్ ప్రాసెసింగ్ ప్యాకేజింగ్ పరిశ్రమలలో సాంకేతికత బదిలీ అవకాశాలను పంచుకున్నారు. డా. ఎం. ప్రసాదరావు అసిస్టెంట్ డైరెక్టర్ పశుసం వర్ధక డా. బి మధుసూదనరావు, ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఐసిఏఆర్ సిఐఎఫ్‌టి వరసగా పశువుల వ్యాపారం మత్స్యశాఖపై సాంకేతిక సెషన్‌లను తీసుకున్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు సీఎం డిఎం రావు మాట్లాడుతూ మంచి ప్రాజెక్ట్ రిపోర్టు మార్కెటింగ్ ప్లాన్ ఎలా తయారు చేసుకోవాలో వివరించారు. ఈరెండు రోజుల వర్క్‌షాప్‌లో 50 మంది వ్యాపారవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు ఎంపి, ఎమ్మెల్యే పరామర్శ

విశాఖపట్నం, జూన్ 15, ప్రభాతవార్త

కొత్తవలస మండలం సంతపాలెం గ్రామంలో గత రాత్రి జరిగిన షార్ట్ సర్క్యూట్ కారణంగా నాలుగు ఇళ్ళులు కాలిపోవడం జరిగింది అలాగే ఓవర్ హీట్ కారణంగా చాలా ఇళ్లలో ఏసీ లు కూలర్ లు టీవీలు దెబ్బతిన్నాయని ఎమ్మార్వో తెలిపారు. విషయం తెలుసుకున్న విశాఖ ఎంపీ శ్రీభరత్ , శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి వారిని పరామర్శించి అండగా ఉంటామని భరోసా నిచ్చారు. గత టీడీపీ హాయంలో నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ కింద ఇళ్ళు కాలిపోయిన ప్రతి ఒక్కరికి తక్షణ సాయంగా రూ. 20వేలు ,నిత్యావసర సరుకులు హౌసింగ్ స్కీం కింద ఇళ్ల మంజూరు చేసేవారిని వైసీపీ ప్రభుత్వంలో అవన్ని ఎత్తేసారని తెలిపారు. కార్యక్రమంలో కొత్తవలస మండల పార్టీ అధ్యక్షులు గొరపల్లి రాము, ప్రధాన కార్యదర్శి కనకాల శివ, క్లస్టర్ ఇంచార్జి పొట్నూరు వెంకట రత్నాజీ చింతలపాలెం సర్పంచ్ మాకెన నవీన్ పాత్రుడు, విశాఖ వెలమ సాధికారత సమితి కన్వీనర్ లాలం అర్జున రావు ఎస్ కోట మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు విశాఖ ఎంపితెలుగు యువత ఉపాధ్యక్షులు లెంక శ్రీను, బీసీ అయ్యారక కన్వీనర్ బంగారు రమేష్, ఎంపీటీసీ సూర్యనారాయణ నక్కరాజు చినరాము తెలుగు యువత వాకాడ బాలు, కర్రి చిన్నా, శ్రీను, దుర్గాప్రసాద్ తెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంవీవీ కుటుంబ సభ్యుల కిడ్నాప్‌పై పునర్విచారణకు డిమాండ్

విశాఖపట్నం, జూన్ 15, ప్రభాతవార్త

విశాఖ మాజీ ఎంపి ఎంవివి సత్యనారాయణ కుటుంబ సభ్యులు, ఆయన సహచరుడు జీవీ కిడ్నాప్‌కు గురై నేటికి సంవత్సరం పూర్తి అవుతోంది. అయినా ఇప్పటికీ ఆ కిడ్నాప్ సస్పెన్స్ వీడలేదు.. ఎందుకు కిడ్నాప్ చేశారన్న దానిపై ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అప్పటి ప్రభుత్వ పెద్దలు పోలీసు అధికారులను తొక్కిపెట్టేశారని జనసేన నేత పీతల మూర్తి యాదవ్ డిమాండ్ చేశారు. ఇది కిడ్నాప్ కాదని కేవలం కొందరు అమాయకుల నుంచి ఎన్ఆర్ఐల నుంచి కొందరు పెద్దల నుంచి రౌడీయిజం గూండాగిరి చేసి దోచుకున్న సొమ్మును పంచుకొనే విషయంలో వచ్చిన విబేధాలనే వాదనలూ వున్నాయి. వీటన్నింటి నిగ్గు తేల్చేందుకు ఈ కేసును తిరిగి మొదటినుంచి దర్యాప్తు చేయాలని వాస్తవాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తేన్నాం. నిందితుడు వెంకట్ కోట్లకు అధిపతి అని అంటున్నారు. ఆయన వద్ద ఎండీవోర్ ఇన్నోవా, బెంజ్ వై, మాటిక్, పార్సీ మెకాన్, హోండా సివిక్, సిఫ్ట్‌కార్లు వున్నట్లు తెలిసింది. ఇవన్నీ బహుమతులుగానే వచ్చాయి. ఎంవివి వియ్యంకుడైన బెంగళూరుకు చెందిని మెకా సత్యనారా యణ వీటిలో కొన్నింటిని బహుమతిగా ఇచ్చారనే ఆరోపణలున్నాయి.ఆయన ద్వారానే రుషికొండ ఐటీ సెజ్ ప్రాంతంలో విల్లాలు, తారకరామ లేఅవుట్‌లో రెండు సైట్లు గరివిడి, భోగాపురం చేపల కంచేరు ఆనందపురం, నేరేళ్ల వలస పంచాయితీ చిన్నాపురం, గజపతినగరం మానాపురం తదితరల ప్రాంతాల్లో ఆస్తులు కూడా వచ్చాయనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపాలని డిమాండ్ చేశారు. వందల కోట్ల రూపాయల ఆస్తుల సెటిల్మెంట్ వ్యవహారాల్లో దేగా టీం గ్యాంగ్ స్టర్స్‌గా పేరుపడ్డ కొందరి ప్రమేయం వుందన్నారు. సానుభూతి కోసమే భార్య బిడ్డలపై ఆపవాదులా? అప్పట్లో పోలీసులు లీక్‌లు వదిలారు వాటికి తగ్గట్టుగానే ఎంవివి ఫిర్యాదు చేశారు వీటిపైన అనుమానలు వ్యక్తమౌతున్నాయి. దీనిపైనా విచారణ జరపాల్సిన అవసరం వుంది. ఎంవివి, జీవీలు రాజకీయ అధికారంతో పాటు రౌటీల ద్వారా గ్యాంగ్‌ల ద్వారా వేల కోట్లు ఆస్తులను సంపాదించారు. వీటిన్నటిపై సీబీఐ, ఈడిల ద్వారా పూర్తి స్థాయి విచారణ జరపాలి, ఆ ఆస్తులు ఎంవివికి ఎలా వచ్చాయి? ఎవరి ప్రమేయంతో వచ్చాయి.ఎక్కడ నుంచి డబ్బు తెచ్చి వీటిని కొనుగోలు చేశారు? వంటి అంశాలపై విచారణ జరపాల్సిన అవసరం వుందని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## ఎంపీకి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

విశాఖపట్నం, జూన్ 15, ప్రభాతవార్త

విశాఖపట్నం లోకసభ ఎంపీగా ఘన విజయం సాధించిన శ్రీభరత్‌ని జనసేన విశాఖ నగర అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాండురంగపురం ఎంపీ నివాసంలో శాలువా వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలోనే దక్షిణ నియోజకవర్గం అత్యధిక శాతం ఓట్లతో మొదట స్థానంలో ఎమ్మెల్యేగా గెలుపొందడానికి సహకరించిన ఎంపీ శ్రీభరత్‌కి అదేవిధంగా ప్రచారంలో ప్రత్యేకతను చాటుకున్న భరత్ సతీమణి , బాలయ్య కుమార్తె తేజస్వినికి ఈసందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో సునీల్, మోహిత్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి ఓడిపోయినా బుద్ధి రాలేదు

విశాఖపట్నం, జూన్ 15, ప్రభాతవార్త

జగన్‌రెడ్డి ఓడిపోయినా బుద్ధి రాలేదని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి అన్నారు శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే కనీవినీ ఎరుగని మోజారిటీ ని రాష్ట్ర ప్రజలు కూటమికి ఇచ్చారు. అరాచక పాలన చేసిన జగన్మోహన్‌రెడ్డి కి ప్రజలు తగిన బుద్ధి చెప్పారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఐదు హామీలు అమలు చేస్తూ సంతకాలు చేసశారు అని చెప్పారు. ఐదు హామీలు అమలుతో లబ్దిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రెండవ సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ని రద్దు చేస్తూ సంతకం చేశారు. ఈ యాక్ట్‌ను కూటమి పార్టీలు మొదటి నుంచి వ్యతిరేకించాయి అని గుర్తు చేశారు. జగన్ పెన్షన్ మూడు వేల ఇచ్చారు. అని ఏద్దువా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు పెన్షన్‌ను నాలుగు వేలుకు పెంచుతూ సీఎం బాధ్యతలు స్వీకరించిన వెంనటే సంతకం చేశారు. పదమూడు లక్షల కోట్ల అప్పుల భారం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంపై మోపారు జగన్మోహన్‌రెడ్డి ప్రజలు వ్యతిరేకించిన ఆయనలో ప్రత్యతాపం కనిపించడం లేదు. ఓడిపోయినబుద్ధి రాలేదన్నారు. ఐదు సంవత్సరాలు తరువాత తామే అధికారంలోకి వస్తానని విర్రవీగే మాటలు జగన్ మానుకోవాలి పేదవారి ఆకలి తీర్చలనే ఉద్దేశ్యంతో చంద్రబాబు అన్న క్యాంటీన్లు తీసుకువస్తే వాటిని మూసేసిన దుర్మార్గపు వ్యక్తి జగన్‌రెడ్డి అనిదుయ్యబట్టారు.పేదవారు ఆకలి తర్చేడానికి చంద్రబాబు మరలా అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నారు. అని తెలిపారు. సమావేశంలో జిల్లా టీడీపీ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి అకిరెడ్డి జగదీష్ మీడియా కోఆర్డినేటర్ కె .గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## డయల్ యువర్ కమిషనర్‌కు 17 ఫిర్యాదులు



(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ శనివారం దయల్‌యువర్ సిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి నెల 1,15 తేదీల్లో ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ 0891-2523408 నెంబర్‌లో అందుబాటులో ఉండి 17 మంది కాలర్స్‌తో ఫోన్ మాట్లాడి వారి సమస్యలను తెల్సుకు న్నారు. అనంతరం సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి ఫిరా ్యదుదారుల సమస్యలకు చట్టపరమైన చర్యలు తీసుకుని పరిష్కరించాలని ఆదేశించారు.

### -వృద్ధుల నుంచి వెల్లువెత్తిన అర్జీలు

డయల్ యువర్ పోలీస్ కమిషనర్ కారా ్యలయంలో వృద్ధుల ఫిర్యాదుల కోసం సిపి అదనంగా 30 నిమిషాలు కేటాయించారు. దీంతో పలువురు వృద్ధులు తమ సమస్యలను సిపికి వెల్లడించుకున్నారు. గాజువాక, పెదగంట్యాడకు చెదిన 72 ఏళ్ళవృద్ధుడు తన భూమిని కొందరు వ్యక్తులు కబ్జాచేసారని ఫిర్యాదుచేసారు. అక్కయ్యపాలెంకు చెందిన 72ఏళ్ళ రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి వ్యాపారంచేసే నిమిత్తం తనకు పరిచయం అయిన వ్యక్తికి కొత డబ్బులుచెక్ రూపంలో ఇచ్చానని, ఆ డబ్బులు ఇవ్వమంటే ఇవ్వం లేదని ఫిర్యాదుచేసారు. పెదవాల్తేరుకి చెందిన 70 ఏళ్ళవృద్ధుడు తనకు, తనకుమాడికితరచు ఫేక్ మెయిల్స్ ద్వారా ఇబ్బందిపెడుతున్నారని, సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్‌లో కంప్లైన్డ్ ఇచ్చినా సరే రోజు ఫేక్ మెయిల్స్ ద్వారా ఇబ్బందికి గురిచేస్తున్నారని ఫిర్యాదు చేసారు. భీమిలి ప్రాంతానికి చెందిన 65 ఏళ్ళవృద్ధుడు తన భూమిని కొందరు వ్యక్తులు కబ్జాచేసారని ఫిర్యాదు చేసారు. భీమిలి ప్రాంతానికి చెందిన 65 ఏళ్ళ వృద్ధుడు తన భూమిని కొందరు వ్యక్తులు కబ్జాచేసారని ఫిర్యాదుచేసారు. మద్దిలపాలెంకు చెందిన 72ఏళ్ళ వృద్ధుడు తను నివసిస్తున్న ఏరియాలో రాత్రి సమయంలో మద్యం సేవించి, ఆకతాయి చర్యలకు పాల్పడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుచేసారు. రాంనగర్‌కు చెందిన 75 ఏళ్ళ వృద్ధుడు తన ఇంటిలో అద్దెకు ఉంటున్న వ్యక్తి అద్దె ఇవ్వకుండా ఇల్లు ఖాళీచేయకుండా ఇబ్బంది పెడుతున్నారని, చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసారు. పోలీస్‌కమిషనర్ అన్ని కాల్స్‌ను పూర్తిగా పరిశీలించి వాటిని నిర్ణీతకాలంలో పరిష్కరించే దిశగా తగు ఆదేశాలు జారీ చేసారు.
కత్రావు పొలిమేరనాయుడు ధూళి రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లిని అభివృద్ధి పథంలో నడిపిస్తా

అనకాపల్లి, జూన్ 15, ప్రభాతవార్త

అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంతో బాటు దీని పరిధిలో ఉన్న ఏడు శాసన సభ నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తానని, తాను ఎన్నికలలో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తానని అనకాపల్లి ఎంపి సిఎం రమేష్ తెలిపారు. శనివారం అనకాపల్లి పార్టీకార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు తర్వాత తక్షణమే సర్టిఫికేట్ తీసుకుని ఢిల్లీకి వెళ్ళానని, ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మూడోసారి ఢిల్లీలో ప్రమాణస్వీకారం కార్యక్రమంలోను, ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నాలుగవసారి ప్రమాణస్వీకారం కార్యక్రమంలోను పాల్గొని అనకాపల్లి చేరుకున్నానని వివరించారు. తనను గెలిపించిన అనకాపల్లి పార్లమెంట్ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. తానుతిరుమలవెళ్ళి దర్శనం చేసుకుని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానని తెలిపారు. టిడిపి, జననేస, బిజెపిల ఉమ్మడి కూటమి ప్రభుత్వహాయాంలో సుదీర్ఘరాజకీయ అనుభవం గల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో ఆంధ్ధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.యువతకు ఉద్యోగ అవకాశాలు పునరావృతమవుతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. అనకాపల్లి ప్రజలు మళ్ళీ సిఎం రమేష్‌నే కావాలని అనుకునే విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానని హామి ఇచ్చారు. అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో కేంద్రీయ విద్యాలయాలను తీసుకురావడానికి కృషిచేస్తున్నాని తెలిపారు. కేంద్రం రైల్వేజోన్‌ను మంజూరుచేసినా, గత రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నంలో స్థలం ఇవ్వకపోవడం వలన ఏర్పాటు కాలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా రమేష్ తెలిపారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం తప్పకుండా స్థలం కేటాయిస్తుందని, రైల్వేజోన్‌కూడా సాకారమవుతుందని చెప్పారు. ఎన్నికల సమయంలో చాలా మంది తాను బయటి ప్రాంతం నుండి వచ్చానని, ఇక్కడ ఎలా అభివృద్ధిచేస్తాడని దుష్ప్రచారం చేసారని విమర్శించారు. వారందరికి సమాధానం చెప్పే విదంగా అనకాపల్లి లోనే తాను నివాసాన్ని ఏర్పాటు చేసుకుంటానని ప్రకటించారు. గత 5 సంవత్సరాలలో జగన్‌చేసిన అరాచకానికి ప్రజలు మంచి తీర్పు ఇచ్చారని, భవిష్యత్‌లో ఈ కూటమికి 25 నుంచి 25 ఎంపి సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేసారు. ఈ ఐదేళ్ళలో ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌మోహన్‌రెడ్డిచేసిన అన్ని చర్యలపై చట్టప రమైన విచారణ జరిపించి భాధ్యులైన అధికారులపై కూటమి చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. మన రాష్ట్రంలో ఐపిఎస్‌లే లేరన్న విధంగా వాసుదేవన్‌రెడ్డి, వెంకటరెడ్డి, రాజేశ్వరరెడ్డి, మధుసూ ధన్‌రెడ్డి వంటి వారిని తీసుకువచ్చి లా అండ్ ఆర్డర్‌ను పూర్తిగా ధ్వంసం చేసారని దుయ్యబట్టారు. అలాగే ఫైనాన్స్ విభాగం కెవివి సత్యనారాయణతోపాటు ధనుంజయరెడ్డి వంటి వారి గుప్పెట్లో పాలనను పెట్టుకుని చెలరేగిపోయారని వారందరిపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సిఎం రమేష్ హెచ్చరించారు. ఒక విలేకరి అడిగినప్రశ్నకు సమాధానం చెబుతూ వైసిపి నుంచి వచ్చే వారిని తీసుకోవడానికి కూటమి డంపింగ్ యార్డు కాదని, ఐదేళ్ళు రాష్ట్రాన్ని నష్టపరిచి దాసుకోవడానికి , దోచుకోవడానికి వచ్చేవారిని కూటమిలో చేర్చుకునే ప్రసక్తే లేదని, ఈ విషయంలో వస్తున్న వదంతులను నమ్మవద్దని రమేష్ స్పష్టంచేసారు. పార్లమెంటులో ల్యాండ్ టైటిలింగ్‌యాక్ట్‌ను వైసిపి అడ్డుకుంటుందని చెప్పిన జగన్, ముందు తన పార్టీ రాజ్యసభ సభ్యులను కాపాడుకోవాలని హితవు పలికారు. రాష్ట్ర కేంద్ర, ప్రభుత్వాల సహకారంతో అనకాపల్లి జిల్లాలో పరిశ్రమలు తీసుకొచ్చి స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలిపిస్తానన్నారు. నిజాలునిర్భయంగా రాస్తే స్వాగతిస్తానని, అసత్యాలు రాసే మీడియా సంస్థలపై కూడా చర్యలు తీసుకోవడానికి వెనుకాడేది లేదని రమేష్ సున్నితంగా తెలిపారు.న ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పివియన్ మాధవ్, మాజీ ఎమ్మెల్సీ బుద్దనాగజగదీస్, టిడిపి జిల్లా అధ్యక్షులు తాతయ్యబాబు, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, దాడిరత్నాకర్, మీడియా కో ఆర్డిరేటర్ వెన్నా శ్రీరామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసంపత్ వినాయగర్ దేవాలయం హుండీ లెక్కింపు

విశాఖపట్నం, జూన్ 15, ప్రభాతవార్త

శ్రీసంపత్ వినాయగర్ దేవాలయం హుండీ లెక్కింపు 28రోజులకు గాను రూ. 18,28,509 బంగారం నిల్, వెండి 228గ్రాములు యు ఎస్ఏ డాలర్స్ 27, సింగపూర్ డాలర్స్ 20, థాయిలాండ్ భట్ 20, అండ్ మలిష్యరింగ్జిట్ 6, వచ్చినట్లు ఆలయ సహాయ కమిషనర్ అండ్ కార్యానిర్వాహణాధికారి ని కె శిరీషా తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఫౌండర్ ఫ్యామిలి మెంబర్ అయినా టి ఆర్ చోళన్ కూడా హాజరుఅయ్యారు. ఈ హుండీ లెకి ్కంపునకు శివజ్యోతి వెంకటేశ్వర సేవా సంఘం సభ్యులు దేవాదాయ ధరా ్మదాయ ధశాఖ తనిఖీ దారులుగా జి వి రాంబాబు వచ్చారు. దేవాలయ సిబ్బంది డిఎస్ ప్రసాద్ జి గోవిందరెడ్డి భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాల్గొన్నారు.

## హోంమంత్రి అనితకు ఘన స్వాగతం

నక్కపల్లి, జూన్ 15, ప్రభాతవార్త

రాష్ట్ర హోం మంత్రిగా పదవి పొందిన అనంతరం వంగలపూడి అనిత పాయకరావుపేట నియోజకవర్గం లో అడుగుపెట్టిన క్షణం నుంచి ముగించే వరకు వేలాది మంది కార్యకర్తలు మహిళలు టిడిపి జనసేన, బిజెపీ శ్రేణులు పెద్ద ఎత్తున అపూర్వ స్వాగతం పలుకుతూ అనితమ్మ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేసూ ప్రతి జంక్షన్ వద్ద క్రేన్లు సహకారంతో గజమాల స్వాగతం పలికారు. మహిళలు పెద్ద ఎత్తున పూల వర్షం కురిపించారు. పాయకరావుపేట నియోజకరవర్గం ఏనాడు దక్కని మంత్రి పదవి దక్కడంతో టిడిపి, బిజెపీ, జనసేన కార్యకర్తల్లో ఊహించని ఉత్సాహం ఉరకలేసింది పాయకరావుపేట గొల్ల అప్పారావు సెంటర్ నుంచి వందలాది బైక్ ర్యాలీ నడుమ భారీ బందోబస్తు మధ్యన పాయక రావుపేట చేరుకునేసరికి వేలాది మంది కార్యకర్తలు చేరుకొని ఘనస్వాగతం పలికారు. పార్టీ నాయకులు గజమాలతో స్వాగతం పలికారు. డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనితను ఘనంగా నివాళులర్పించారు. పాయకరావుపేట మొదలుకొని సీతారామంపురం, నామవరం, నక్కపల్లి మండలం దేవవరం గుడిచర్ల ఉద్దండపురం, వేంపాడు, చిన్నదొడ్డుగల్లు, మీదుగా కాగిత న్యాయం పొడి వెదుళ్ళ పాలెం జంక్షన్ లో కలుపుకొని నక్కపల్లి కి చేరుకునేసరికి పెద్దఎత్తున కార్యకర్తలు పువ్వుల వర్షం కురిపి స్తూ అపూర్వ స్వాగతం పలికారు. పాయకరావుపేట నియోజకవర్గం పాయకరావుపేట నుంచి నక్కపల్లి అడ్డురోడ్డు మీదుగా పెనుగొల్లు వరకు సాగిన విజయోత్సవ ర్యాలీలో మహిళలు నృత్య ప్రదర్శనలు చేస్తూ ముందుకు సాగారు అనంతరం శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభం తో ప్రధాన పూజారులు స్వాగతం పలికారు. అనంతరం గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. హోం మంత్రిగా పాయకరావుపేటకు చేరుకున్న ఆమెకు జిల్లా మండల స్థాయి అధికారులు అభినందనలు తెలియజేశారు. పాయకరావుపేట నియోజకవర్గంలో అన్ని విషయాలు క్షుణంగా పరిశీలించి రానున్న రోజుల్లో ప్రజలకు మేలు కలిగే విధంగా కలసికట్టుగా పని చేద్దామని అనితను కలిసిన అధికారులతో మాట్లాడారు. ఈవిజయోత్సవ ర్యాలీలో పాయకరావుపేట నక్కపల్లి, ఎస్ .రాయవరం, కోటవురట్ల మండలాలకు చెందిన కూటమి నేతలు, కార్యకర్తలు, పెద్దఎత్తున మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ సీఎం రమేష్‌కు శుభకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

విశాఖపట్నం, జూన్ 15, ప్రభాతవార్త

అనకాపల్లి లోకసభ సభ్యులు సీఎం రమేష్‌ని గ్రాండ్ జనసేన విశాఖ నగర అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గం శాషనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ అందజేసి పూల బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కూటమి సభ్యులు ఘన విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విశాఖ నగరం లో కూటమి మరింత బలోపేతం చేయుటకు పలు అంశాలుపై ఇరువురు చర్చించారు విశాఖ మరింత అభివృద్ధికి పలు ప్రణాళికలు రూపకల్పన చేయాలని కోరారు. అనంతరం ఎం రమేష్ రాష్ట్ర చరిత్రలో అత్యధిక ఓట్ల శాతంతో గెలుపొందిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శాలువావేసి సన్మానించారు. కార్యక్రమంలో పెద్దలు మాధవ్ వేణు , సునీల్, జగన్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ సీఎం రమేష్‌కి శుభాకాంక్షలు తెలిపిన బుద్ధ

అనకాపల్లి, జూన్ 15, ప్రభాతవార్త

ఎన్నికల్లో అనకాపల్లి పార్లమెంట్ స్థానం నుంచి భారీ మెజారిటీతో గెలిచిన పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్‌కి మిఠాయి తినిపించి మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనకాపల్లి జిల్లా టిడిపి అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, అనకాపల్లి పట్టణ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కె కెవి నారాయణరావు, అనకాపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్ని రామకృష్ణ, జిల్లా నాయకులు బోడి వెంకట్రావు పొలిమేర నాయుడు ధూళి రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నాన్నే నాకు స్ఫూర్తి.. ప్రేరణ

విశాఖపట్నం, జూన్ 15, ప్రభాతవార్త

నాన్నలో నాకు బాగా నచ్చేది ఆయన చిరునవ్వు సవాళ్లు ఎదురైనప్పుడు కూడా చెరగని ఆ నవ్వు చాలా సందర్భాల్లో నాకు ఆశ్చర్యం కలిగిస్తుంది. ప్రజా జీవితంలో ప్రజలకిచ్చే ప్రాధాన్యం ఒక్కోసారి కుటుంబానికి మించి ఉంటుంది. దానికి తగ్గట్టు గానే నాన్న విజయాన్ని తన సొంత విజయంగా భావించే అనేకమంది నాయకులు మిత్రులు శ్రేయోభిలాషులను పొందగలిగారేమో! సమస్యలను వినడంలో ఓర్పు వాటి పరిష్కారంలో నేర్పు ఆయన సొంతం పాతికేళ్ళు ప్రజా జీవితంలో ఆరుసార్లు పోటీ చేసి ప్రతీసారి విజయాన్ని నమోదు చేయడం చిన్న విషయం కాదు ప్రజాసేవలో ఆయనే నాకు ప్రేరణ నా అయిదారేళ్లలో వయసులో సొంతంగా డ్రైవింగ్ చేస్తున్న నాన్న ఒళ్లో కూర్చుని ఎంవిపిలోని ఐస్ క్రీమ్ షాపునకు వెళ్లడం చిన్న పిల్లవాడిలా మాతో కలిసి ఆయన ఆడుకోవడం లాంటి మధురస్మృతులను ఎప్పటికీ మరిచిపోలేను ఆయన చేసిన ప్రజాసేవను స్ఫూర్తిగా తీసుకుని ప్రజల అభిమానం పొందగలిగితే ధన్యుడినే ఫాదర్స్ డే సందర్భంగా నాన్నకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే వంశీకృష్ణకి శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు

విశాఖపట్నం, జూన్ 15, ప్రభాతవార్త

జనసేన శివాజీపాలెం క్యాంప్ కార్యాలయంలో దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ కూటమి శ్రేణులు ప్రభుత్వ అధికారులు అభిమానులు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. తనని కలవాడని వచ్చిన ప్రతి ఒక్కరికనీ అప్యాయంగా పలకరిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా జిల్లా వ్యాప్తంగా తరలివస్తున్న అభిమానులు బిజీగా వున్నప్పటికి ఎప్పటికప్పుడు దక్షిణ నియోజకవర్గ పార్టీ శ్రేణులు జీవిఎంసీ సిబ్బంది, అధికారులతో అభివృద్ధి పనులపై పర్యవేక్షిస్తున్నారు.

## జాతీయ మధుమేహ వ్యాధి వారోత్సవం

### తీపి ఎక్కువైతే చేదే...డా.శ్రావణి తాన్న



విశాఖపట్నం, జూన్ 15, ప్రభాతవార్త

తీపి అంటే అందరికీ ఆనందాన్ని కలిగించే విషయం కానీ ఆ తీపి శరీరంలో ఎక్కువైతే జీవితం చేదుగా మారుతుందని జాతీయ మధుమేహ వ్యాధి వారోత్సవం జూన్ 12 నుంచి 18వరకు డాక్టర్ శ్రావణి తాన్న కన్సల్టెంట్ ఎండోక్రైనాలజిస్ట్ కిమ్స్ ఐకాన్ విశాఖపట్నం అన్నారు. మధుమేహ వ్యాధి అనేది మనిషిని తీవ్రమైన మానసిక ఆందోళన గురిచేస్తుంది. ఇందుకోసం జూన్ 12వ తేదీ నుంచి 18 తేదీ వరకు జాతీయ మధుమేహ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. కాగా ఐడిఎఫ్ 2021 నివేదిక ఆధారంగా ప్రపంచ వ్యాప్తంగా సుమారు 537మిలియన్ల ప్రజలు మధుమేహంతో బాధపడుతున్నారు. ఈసంఖ్య 2030 నాటికి సుమారు 643మిలియన్లు పైగా పెరుగుతుంది అంచనా మధుమేహం లో చాలా రకాలు ఉన్నా ప్రధానంగా టైప్ 1రకం టైప్ 2 మధుమేహానికి ముఖ్యమైన కారణాలు అధిక బరువు పరిమితికి మించి కేలరీలు తో కూడిన ఆహారాన్నితీసుకొవడం, శారీరక వ్యాయామం లేకపోవడం పని ఒత్తిడి, మానసిక ఒత్తిడి గురవ్వడం వంశ పారంపర్యంగా రావడం ఈకారణాలలో వంశ పారంపర్యంగా కాకుండా మిగిలిన అన్ని కారణాలు మనం ఆదుపులో చేసుకోదగ్గవే చక్కెరతో చేసిన ఆహార పదార్దాలు మైదాతో చేసిన బిస్కెట్లు కేక్స్ వంటీ పానీయాలు ఇతర ప్రాసెసెడ్ ఫుడ్ నీఎంత తక్కువగా తీసుకుంటే అంత ఆరోగ్యం క్రమబద్ధంగా రక్త పరీక్షలు చేయించుకుంటూ మధుమేహ స్థాయిలో తెలుసుకోవాలి సరైన ఆహార నియమాలు పాటిస్తూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ నిపుణులైన వైద్యుల సలహా మేరకు మందులు వాడుతూ ఆదుపులో ఉంచుకోవచ్చు.

## బాలవికాస్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



ఆనందపురం, జూన్ 15, ప్రభాతవార్త

మండలంలోని గొట్టిపల్లిలో ఉన్న సత్యసాయి సమీకృత సేవా మందిరంలో శనివారం బాలవికాస్ విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. స్థానిక భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహి ంచిన ఈ కార్యక్రమంలో దాతలు బిఎస్ఎన్‌మూర్తి బిఎల్ రాజు, కొటా ్యడ లక్ష్మణమూర్తి సమకూర్చిన 400నోట్ బుక్కులను 200మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈకార ్యక్రమంలో హెచ్ ఎం ఆర్ సన్యాసిరావు, మాజీ సర్పంచ్ కోరాడ నాయుడుబాబు, సత్యసాయి సేవా సంస్థలు జిల్లా కోఆర్డినేటర్ సత్యసాయిసేవా సంస్థలు జిల్లా కోఆర్డినేటర్ సత్య సాయికుమార్ ఆదర్శగ్రామకోఆర్డినేటర్ డబ్బీరు విజయ్‌కుమార్ భజన మండలి కన్వీనర్ కోరాడ తమ్ము నాయుడు, శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరుల బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

### ప్రధాన మసీదులు, ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు

అనకాపల్లి, జూన్ 15, ప్రభాతవార్త



జూన్ 17వ తేదీన ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ జరుపుకో నున్న నేపధ్యంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ప్రశాంత వాతావకరణంలో బక్రీదు పండుగ జరుపుకునే విధంగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గోవులను ఒక చోట నుంచి మరొక చోటుకు తరలించే క్రమంలో తగిన ధ్రువీకర ణ పత్రాలను కలిగి ఉండవలెను లేనిచో చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది జిల్లా వ్యాప్తంగా గోవుల రవాణాపై నిరంత రం గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. మతసామరస్యానికి భంగం కలిగించే విధంగా ఎవరైనా రెచ్చగొట్టే ప్రసంగాలు చేసినా సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టినా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కె వి మురళికృష్ణ హెచ్చరించారు. బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో ఏదైనా అవాంఛనీ య సంఘటనలు ఉత్పన్నమయ్యే అనకాపల్లి జిల్లా పోలీసు వట్సాప్ నెంబర్ 9440904229 కు సమాచారిన్ని అందించాలని జిల్లా ఎస్పీ మురళీకృష్ణ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సమాచార హక్కు చట్టం ప్రజా పోలీస్ సింగ్ వ్యవస్థలో పనిచేస్తుంది

అగనంపూడి, జూన్ 15, ప్రభాతవార్త




సమాచార హక్కు చట్టం 20వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అగనంపూడి సి డబ్ల్యూ సిలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిధిగా ప్రజా వేగు పట్ట రామప్పరావు పాల్గొని మాట్లాడుతూ ప్రతి పౌరుడు సమా చారం పట్ల అవగాహన పెంచుకోని అవినీతీపై పోరాడాలని కోరారు. కార్యక్రమంలో సుశీల గజేంద్ర మస్తాన్ రెడ్డి, నిమ్మకూరు రమేష్, పాములు వసంత తదితరులు పాల్గొన్నారు.

## సంగీత నృత్యకళలను ప్రోత్సహించాలి

### దేవాదాయ, ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.శిరీష



జగదాంబ, జూన్ 15, ప్రభాతవార్త

జాతీయ రహదారిని ఆనుకున్న ఉన్న శ్రీభూ సమేత విజయ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణంలో గల వేదికలో నాట్య పరిమళ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమి ఆధ్వర్యంలో అస్టోత్తర శత నృత్య సంకీర్తనార్చనలో భాగంగా 34వ ఆధ్యాత్మిక ఉత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమాన్ని దేవాదాయ ధర్మాదాయశాఖ సహాయ కమిషనర్ కె. శిరీష జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆమె సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ సంగీత నృత్యకళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.దేవాదాయశాఖ తరుపున నిర్వహిస్తున్న ఉత్సవాలలో కళాసంస్థలను కళాకారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. సభాధ్యక్షులుగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్ మాట్లాడుతూ హైందవ సంస్కృతి హిందూధర్మలో భాగమైన కళలకు ప్రపంచ స్థాయిలో ఘన కీర్తి లభించిందన్నారు. నాట్యపరిమళ కళాసంస్థ స్థాపకులు కెపి లిపికాబాలగణేష్ దంపతులు చేపడుతున్న నృత్యసంగీత కార్యక్రమాలను ప్రశంసించారు.నిష్కించిన భక్తదాస తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం 80 మంది కళాకారులు అన్నమాచార్య సంకీర్తనలు గానంచేసి కూచిపూడి నృత్యప్రదర్శనలు చేసి అందరి మన్ననలు పొందారు. కళాకారులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది,స్వామి వారి దర్శనానికి విచ్చేసిన భక్తులు పాల్గొన్నారు.

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Maduthuri Mahalakshmi W/O Maduthuri Sri Rama Krishna R/O 4-83/5, HB Colony, Vizag, Changing My Name From Maduthuri Mahalakshmi To Rajana Mahalakshmi W/O Maduthuri Sri Rama Krishna Henceforth Being Called As Rajana Mahalakshmi For All Purposes.
(Ro.No.11283)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## సీఎం రమేష్‌ను కలిసిన బిజెపి నాయకులు

నక్కపల్లి, జూన్ 15, ప్రభాతవార్త



అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ ను నక్కపల్లి మండలానికి చెందిన బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా శనివారం అనకాపల్లిలో కలసి ఆయనను సత్కరించారు. పార్లమెంట్ సభ్యులు ఎన్నికై మొట్టమొదటి సారిగా అనకాపల్లికి వచ్చిన ఆయనకు మండల పార్టీ అధ్యక్షులు కోనూరి శ్రీనివాసరావు జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పోలునాటి నానాజీ తదితరులు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి పని చేసినందుకు శ్రీనును, నానాజీని సీఎం రమేష్ అభినందించారు.

## అన్నవరం సత్యనారాయణస్వామిని దర్శించుకున్న హోం మంత్రి అనిత





నక్కపల్లి, జూన్ 15,ప్రభాతవార్త

హోం మంత్రిగా పదవి పొందిన అనంతరం వంగలపూడి అనిత శనివారం కుటుంబ సభ్యులతో కలిసి అన్నవరం సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకున్నారు ఆలయ మర్యాదల ప్రకారం ఈవో ఆధ్వర్యంలో మంత్రి వంగలపూడి అనితకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పురోహితులు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితులు స్వామివారి ప్రసాదం నంద చేసి ఆశీర్వచనం ఇచ్చారు. ముందుగా హోం మంత్రి అనితకు ప్రత్తిపాడు శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ స్వాగతం పలికారు. ఆమెతోపాటు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశినాయుడు మాజీ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ అచ్చుతరామరాజు టిడిపి నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి మీగడ సత్యనారాయణమూర్తి నానేపల్లి రాఘవులు, గోసల శ్రీకాంత్ చించెలుపు పద్దు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు, జిల్లా పార్టీ నాయకులు పాము గణేశ్వరరావు, కురందాసు అప్పలరాజు, హేచరీ అధినేతలు ఇందుకూరి రవిరాజు, సుధా రాజు తదితరులు దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## గజమాలతో స్వాగతం పలికిన టిడిపిశ్రేణులు

నక్కపల్లి, జూన్ 15, ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలోని గొడి చెర్ల జాతీయ రహదారిపై హోం మంత్రిగా పదవి పొందిన అనంతరం పాయకరావుపేట నియోజకవర్గంలో అడుగుపెడుతున్న సందర్భంలో మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు గజమాల ఏర్పాటు చేసి స్వాగతం పలికారు.

## చదువుతోనే ..ఉన్నత భవిష్యత్ సాధ్యం

### - విద్యార్థులకు ఎంపీ శ్రీభరత్ సూచన



విశాఖపట్నం, జూన్15, ప్రభాతవార్త

నేటి యువతే దేశ రాష్ట్ర అభివృద్ధికి కీలకమని చదువుతోనే అది సాధ్యపడుతుందని విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీభరత్ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఎతిహాద్ ముస్లిం కమ్యూనిటీ వెల్ఫేర్ సొసైటీ (ఈఎంసీ) విశాఖపట్నం ఆధ్వర్యంలో అర్హులైన వెనుకబడిన విద్యార్థులకు వార్షిక స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమంలో శనివారం వెంకోజీపాలెం సీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన భరత్ విద్యార్థలతో ఇంట్రాక్ట్ అయ్యారు. వారి భవిష్యత్తు కార్యచర ణపై తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను ముఖ్యంగా ఆడపిల్లలను చదివిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. పిల్లల ఉన్నత భవిష్యత్తుకై వారు ఎంచుకున్న రంగంలో ప్రోత్సహించాలని సూచించారు. పేద ముస్లిం విద్యార్థులను ప్రోత్సహించే దశగా ప్రతిఏటా స్కాలర్షిప్‌లు అందిస్తున్న ఎతిహాద్ ముస్లిం కమ్యూనిటీ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులను ఎం.శ్రీభరత్ అభినందించారు. మరో అతిథి తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ పూదరికాన్ని జయించాలన్న ఉన్నత స్థానం సాధించాలన్న చదువుతోనే సాధ్యపడుతుందన్నారు. సొసైటీ అధ్యక్షులుయ ఐ.హెచ్. ఫరూకీ మాట్లాడుతూ సొసైటీ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని అందులో బాగంగా ప్రతి ఏటా పేద విద్యార్థులకు స్కాలర్‌ఫిప్‌లు పంపిణీ చేస్తున్నామన్నారు.గత ఏడాది ఒక్కొక్క విద్యార్థికి పదివేల రూపాయలు చొప్పున 118 మందికి అందించామని ఈ ఏడాది 130 మంది విద్యార్థుల కు పదివేల రూపా యలు చొప్పున ఇచ్చామని చెప్పారు. భవిష్యత్తులో నగదును పెంచి మరింత ఎక్కువ మందికి ఇచ్చేందు కు కార్య చరణ రూపొందిస్తున్నట్లు తెలియజేశా రు. ఈ కార్యక్రమ ంలో సొసైటీ కార్య దర్శి జుఫర్ హు స్సేన్, కోశాధికారి రియజ్‌ఖాన్, వి ద్యార్థులు,తల్లిదం డ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

వార్త

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

ఎన్ఎడి, వేపగుంట, పెందుర్తి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 17-06-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

డోర్ నెం.50-1-16/10/బి
దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా
సీతంపేట, విశాఖపట్నం -530016





## నేవల్ డాక్‌యార్డులో ముగిసిన విద్యార్థుల ఇంటర్న్‌షిప్



విశాఖపట్నం, జూన్15, ప్రభాతవార్త

నావల్ డాక్‌యార్డు విశాఖపట్నం (ఎన్‌డీవి) ఆంధ్రవిశ్వ విద్యాలయం, గీతం విశ్వవిద్యాలయం నుండి విద్యార్థుల కోసం నాలుగు వారాల ఇంటర్న్‌షిప్ పై దృష్టి సారించింది. మెరైన్ ప్రొపల్షన్, పవర్ జనరేషన్, ఎలక్ట్రానిక్ సిస్టమ్స్ యాక్సిలరీ డెక్‌మెషినరీ ఆన్‌బోర్డు వార్‌షిప్‌లకు సంబంధించిన నిర్వహణ కార్యకలాపాలలో విద్యార్థులకు అనుభవాన్ని అందించింది. ఈ నెల జూన్ 14 జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో సీఎండీఈ సంజయ్‌కుమార్, జనరల్ మేనేజర్ (హెచ్‌ఆర్) జాతీయ స్వావలంబనను సాధించడంలో నైపుణ్యాభివృద్ధి యొక్క ప్రాముఖ్యత ను చెప్పారు. ఇంటర్న్‌షిప్ మాడ్యూల్ విద్యార్థులను ఆచరణాత్మక జ్ఞానం, నైపుణ్యాలతో సన్నద్ధం చేయడం ,విద్యావిషయక జ్ఞానం పరిశ్రమ అవసరాల మధ్య అంతరాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఎన్‌డీవి యొక్క ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ తదుపరి తరతం నిపుణులను అభివృద్ధి చేయడంలో ఒక ముఖ్యమైన చొరవ నైపుణ్యాభివృద్ధి దేశ నిర్మాణాన్ని ప్రోత్సహించడంలో భారత నౌకాదళం యొక్క నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.

## శివలింగపురంలో రైల్వే భద్రత సమగ్ర తనిఖీ చేసిన డీఆర్‌ఎం

విశాఖపట్నం,జూన్15 ప్రభాతవార్త



వాల్తేరు డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ శివలింగపురంలో రైల్వే భద్రత కోసం సమగ్ర తనిఖీని చేపట్టారు. ఆయన ఏడీఆర్‌ఎం (ఇన్‌ఫ్రా) సుధీర్ కుమార్ గుప్తాతో కలసి వివిధ శాఖల సీనియర్ అధికారులు నిశితంగా పరిశీలించారు. డీఆర్‌ఎం డబ్లింగ్ పనులు, సొరంగాలు, పాయింట్లు క్రాసింగ్‌లు, ఎంతెన నిర్వహణ కార్యకలాపాలు, ట్రాక్షన్ సిబ్- స్టేషన్లు సౌకర్యాలు సైడ్‌వాల్ రక్షణ నీటి పరివాహక ప్రాంతాల వంటి భద్రత చర్యల పురోగతిని పరిశీలించారు. ప్రయాణీకుల భద్రత రైల్వే మౌలిక సదుపాయాలను నిర్ధారించడానికి వర్షాకాల సన్నద్ధత కార్యకలాపాలపై ప్రత్యేక శ్రద్ధ ఇవ్వలని తెలిపారు. డీఆర్‌ఎం సౌరభ్‌ప్రసాద్ శివలింగపురం స్టేషన్ భద్రతా తనిఖీలు నిర్వహించిన అనంతరం కఠిన మైన భద్రతా ప్రోటోకాల్‌లు ప్రమాదాలకు అనుగుణంగా ఉండేలా చూసేందుకు స్టేషన్ సిబ్బందితో మాట్లాడారుతో పాటు.

## ఏయూలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటిని తొలగించాలి

విశాఖపట్నం,జూన్15 ప్రభాతవార్త

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నిబంధనలకు విరుద్దంగా ఉన్న వైఎస్ఆర్ విగ్రహంను తొలగించాలని వినతి పత్రంను టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.ప్రణవ్‌గోపాల్, డాక్టర్ మద్రివేముల శ్రీనివాసరావు విశాఖ ఆంధ్రవిశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాద్‌రెడ్డిని కలసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యయుతంగా ఏయూ విసిని కలిసామని వారం రోజుల్లో నిబంధనలకు విర్ధుంగా ఏయూ ప్రవేశ మార్గం దగ్గర ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ విగ్రహం తొలగించాలని కోరారు. అనంతరం రాష్ట్ర విద్యార్థి నాయకుడు డాక్టర్ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ జనసేన విద్యార్థి విభాగ రాష్ట్ర నాయకుడు విశ్వ విద్యాలయాలను రాజకీయ కేంద్రాలు చెయ్యకూడదనే భావన వలనే తెలుతున్నట్లు చెప్పారు.

## నిబంధనలు ఉల్లంఘించిన స్కూలు బస్సులపై ప్రత్యేక తనిఖీలు

మాధవధార, జూన్ 15, ప్రభాతవార్త

ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి 5ప్రాంతాలలో స్కూలు, కాలేజీ బస్సుల పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగింది అయితే కేసులు ఏమి నమోదు కాలేదు. ఈనెల 13వ తారీఖు నుంచి 15వ తారీఖు వరకు 10కేసుల నమోదు చేసి ఒక బస్సును సీజు చేయడం జరిగింది. ఈ తనిఖీలలో మోటారు వాహన తనిఖీ అధికారుల్ల ప్రవీణ్‌కుమార్, మాధవి, సుధీర్, సుమన్‌కుమార్, లలితా, కె శ్రీనివాస్‌తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలు అనిత, పల్లాశ్రీనివాస్ పదవుల కేటాయింపుపై చంద్రబాబుకు కృతజ్ఞతలు

జగదాంబ, జూన్ 15, ప్రభాతవార్త

నూతన ముఖ్యమంత్రిగా పదవీ భాధ్యతలు చేపట్టిన నారాచంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన మంత్రి వర్గంలో పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనితకు హోంమినిస్టర్‌గాను, రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన గాజువాక ఎమ్మెల్యే పల్లాశ్రీనివాస్‌కు టిడిపి పార్టీ అధ్యక్ష పదవి ఇచ్చి సముచిత స్థానం కల్పించిన నారాచంద్రబాబు నాయుడికి రాష్ట్ర తెలుగు మహిళ ప్రతినిధి డా.ఈతలపాక సుజాత కృతజ్ఞతలు తెలిపారు. వీరికిచ్చిన ముఖ్యమైన పదవులతో రాష్ట్రానికి మెరుగైన సేవలందించాలని, అంతేకాకుండా ఎటువంటి దౌర్జన్యాలు, దోపిడీలు,అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, పార్టీ అభివృద్ధికి, ప్రజాసంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పనిచేసే సత్తా ఉన్న ఎమ్మెల్యే అనితకు హోంమినిస్టర్,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌కు రాష్ట్ర అధ్యక్ష పదవిలో నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు.


## SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఫార్మాసిటీ బ్రాంచ్ - 21123, లంకెలపాలెం, అనకాపల్లి జిల్లా - 530002. ఇ-మెయిల్ : sbi.21123@sbi.co.in

### స్వాధీనత ప్రకటన

రూల్-8(1)/స్వాధీనత ప్రకటన సెక్షన్ 13(4) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజియన్-3, విశాఖపట్నం సబ్ అర్బన్, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: 1. వేగి హైమావతి దేవి,** తండ్రి : శ్రీ వేగి రాజు, డి.నెం.6-47-16, శ్రీనివాస్ నగర్, పాత గాజువాక, విశాఖపట్నం - 530026. **వేరొక చిరునామా : వేగి హైమావతి దేవి,** తండ్రి : శ్రీ వేగి రాజు, 2వ అంతస్తులోని ఎఫ్.నెం.216, వైభవ గ్రాండ్, శాంతి టాలెంట్ స్కూల్ దగ్గర, లంకెలపాలెం, విశాఖపట్నం - 531019. **2. శ్రీ వేగి వి.ఎల్.ఎస్. సంతోష్ కుమార్,** తండ్రి : శ్రీ వేగి రాజు, డి.నెం.6-47-16, శ్రీనివాస్ నగర్, పాత గాజువాక, విశాఖపట్నం - 530026. **వేరొక చిరునామా : శ్రీ వేగి వి.ఎల్.ఎస్. సంతోష్ కుమార్,** తండ్రి : శ్రీ వేగి రాజు, 2వ అంతస్తులోని ఎఫ్.నెం.216, వైభవ గ్రాండ్, శాంతి టాలెంట్ స్కూల్ దగ్గర, లంకెలపాలెం, విశాఖపట్నం - 531019. **(HL A/C NO:38645847805)** వారు **తేది.02.04.2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.27,25,105/-**(అక్షరాల ఇరవై ఏడు లక్షల ఇరవై ఐదు వేల నూట ఐదు రూపాయలు మాత్రమే) + **తేది:03-04-2024** నుండి క్రాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ, కాస్ట్సు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.02-04-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.10-06-2024న లాంఛనాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ఋణగ్రహీతకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.02.04.2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.27,25,105/-**(అక్షరాల ఇరవై ఏడు లక్షల ఇరవై ఐదు వేల నూట ఐదు రూపాయలు మాత్రమే) + **తేది:03-04-2024** నుండి క్రాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ, కాస్ట్సు మరియుఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడముకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

గ్రేటర్ విశాఖపట్నం పరిధిలో, లంకెలపాలెం సబ్ డిస్ట్రిక్ట్, అనకాపల్లి రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, పరవాడ మండలం, లంకెలపాలెం, సర్వే నెం.116 పార్ట్‌లోని ఎ.0.98 సెంట్లు లేదా 4743.2 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 40 చ॥గ॥లు లేదా 33.44 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంలో "వైభవ గ్రాండ్" రెండవ అంతస్తు నందు 915 చ॥అ॥లు (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) విస్తీర్ణంతో గల అనంపూరిత ఫ్లాట్ నెం.216 ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.2578/2019, తేది.31.07.2019 ప్రకారం వేగి హైమావతి దేవి, తండ్రి : శ్రీ వేగి రాజు మరియు శ్రీ వేగి విఎల్ఎస్ సంతోష్ కుమార్, తండ్రి : శ్రీ వేగి రాజు గార్ల పేరున కలదు. **స్థలం హద్దులు: తూర్పు** : ఆర్.కె. మరియు రౌతు సన్యాసిరావు గార్లకు చెందిన భూమి, **దక్షిణం:** రోడ్డు, **పడమర** : ఆర్.కె. గారికి చెందిన భూమి, **ఉత్తరం** : సర్వసిద్ధి రామ జోగారావు గారికి చెందిన భూమి. **3వ అంతస్తునందు గల రెసిడెన్షియల్ యూనిట్ ఫ్లాట్ నెం.2నకు హద్దులు: తూర్పు** : కారిడార్, **దక్షిణం** : సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్, **పడమర:** సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్, **ఉత్తరం** : సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్.

తేది : 10-06-2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## బ్యాంక్ ఆఫ్ బరోడా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

గాంధీ నగర్ బ్రాంచ్, 26-16-04, ఉయ్యూరు జమిందారు వీధి, గాంధీనగర్, విజయవాడ-520003, కృష్ణా జిల్లా, ఫోన్: 0866-2577101, 102, E maii:ganvij@bankofbaroda.com

స్కాన్ చేయగలరు — నియమ నిబంధనల కొరకు

### స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలు క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా **ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)**లకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్‌డ్ చేయబడి **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యక్కొ మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను **"ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే"** మరియు **"ఏదైతే ఉన్నదో అదే"** ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/రిజర్వు ధర/ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ చెప్పబడినది.

| ఋణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామా | స్థిరాస్తి వివరములు | మొత్తము బకాయి | ఇ-వేలం తేది మరియు సమయం | రిజర్వు ధర, ధరావతు మరియు బిడ్ పెంపుదల |
|---|---|---|---|---|
| **ఋణగ్రహీత: శ్రీ పొన్నాడ మాధవ్, తండ్రి: శ్రీ పి. బాబా రామలింగేశ్వరరావు,** డి.నెం. 39-8-40/31, ఫ్లాట్ నెం.403, సూర్య నంవత్ ఎన్‌క్లేవ్, మురళీనగర్, విశాఖపట్నం - 530007. **సహ-ఋణగ్రహీత : శ్రీ రామలింగేశ్వరరావు బాబా పొన్నాడ,** డి.నెం.39-8-40/31, ఫ్లాట్ నెం.403, సూర్య సంపత్ ఎన్‌క్లేవ్, మురళీ నగర్, విశాఖపట్నం - 530007. | **ఆస్తి - 1:- షెడ్యూలు-ఎ:** గుంటూరు జిల్లా, పెదకాకాని రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్, కొప్పురావూరు గ్రామ పంచాయితీ ఏరియా, కొప్పురావూరు గ్రామ డి.నెం.26 లో ఎ.3-18 సెంట్లు, డి.నెం.27లో ఎ.2-55 సెంట్లు, డి.నెం.28/1లో ఎ.0.66.1/2 సెంట్లు, డి.నెం.30/1లో ఎ.4-90 సెంట్లు, మొత్తం నాలుగు భాగాలు కలిపి ఒకే భాగంగా గల భూమి విస్తీర్ణం 11-29.1/2 సెంట్లు మరియు డి.నెం.26లో ఎ.1-06 సెంట్లు, మొత్తం ఎ.12-35.1/2 సెంట్లు వి.జి.టి.ఎమ్ ఉడా ఫైల్ నెం.E2/120/2014, ఎల్.పి.నెం.I9/2014/GNT ప్లాన్ ప్రకారం ఫ్లాట్ నెం.61 విస్తీర్ణం 550 చ॥గ॥లు, ఫ్లాట్ నెం.62 విస్తీర్ణం 220 చ॥గ॥లు, ఫ్లాట్ నెం.63 విస్తీర్ణం 220 చ॥గ॥లు, ఫ్లాట్ నెం.64 విస్తీర్ణం 220 చ॥గ॥లు, ఫ్లాట్ నెం.77 విస్తీర్ణం 240 చ॥గ॥లు, ఫ్లాట్ నెం.78 విస్తీర్ణం 240 చ॥గ॥లు, ఫ్లాట్ నెం.79 విస్తీర్ణం 240 చ॥గ॥లు, ఫ్లాట్ నెం.80 విస్తీర్ణం 600 చ॥గ॥లు, మొత్తం విస్తీర్ణం 2530 చ॥గ॥లు స్థలంలో నిర్మించిన **"క్యాపిటల్ స్క్వేర్ ఎ-బ్లాక్"** యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు:** 40 అ॥ల వెడల్పు రోడ్డు - 198'-0", **దక్షిణం:** ఫ్లాట్ నెం.లు 76,65లకు సంబంధించిన స్థలం - 115'-0", **పడమర:** 40 అ॥ల వెడల్పు రోడ్డు - 198'-0", **ఉత్తరం:** 40 అ॥ల వెడల్పు రోడ్డు - 115'-0". **ఈ నాలుగు హద్దుల విస్తీర్ణం 2530 చ॥గ॥లు లేదా 2115.33 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం అన్నీ ఈజిమెంటరీ మరియు సదుపాయాలతో కలదు. దీనిలో** **షెడ్యూలు-బి:** మొత్తం విస్తీర్ణం 2530 చ॥గ॥లు లేదా 2115.33 చ॥మీ॥ల స్థలంలో 44 చ॥గ॥లు లేదా 36.78 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంతో గల **"క్యాపిటల్ స్క్వేర్ ఎ-బ్లాక్"**, మూడవ అంతస్తులోని మొత్తం ఏరియా 1250 చ॥అ॥ (ప్లింత్ & కామన్ ఏరియాలు మరియు ఒక కార్ పార్కింగ్‌తో సహా) లతో ఉన్న రెండు బెడ్‌రూమ్‌ల **ఫ్లాట్ నెం.404** యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఉమ్మడి వరండా, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై. **ఈ హద్దులలో ఫ్లాట్ నెం.404 మూడవ అంతస్తులో ఉన్నది, అనగా చెప్పబడిన "క్యాపిటల్ స్క్వేర్" ఎ-బ్లాక్" అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ యొక్క స్టిల్ట్, క్రింది మరియు మొదటి అంతస్తుల పైన, అన్నీ కామన్ మరియు ఉమ్మడి హక్కులు, ఈజిమెంట్ సదుపాయాలు మొ॥, స్టిల్ట్ ఫ్లోర్ నందు ఒక కార్ పార్కింగ్ ఏరియాతో కలదు.** | రూ. 64,69,522.59/- (అక్షరాల అరవై నాలుగు లక్షల అరవై తొమ్మిది వేల ఐదు వందల ఇరవై రెండు రూపాయల యాభై తొమ్మిది పైసలు మాత్రమే) + ఇంకా విధించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలైనవి | 05-07-2024 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు (వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును) | **ఆస్తి -1** రిజర్వు ధర: రూ.26,10,000/- ధరావతు : రూ.2,61,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/- |
| | | స్వాధీనత స్వభావం: భౌతిక | | **ఆస్తి -2** రిజర్వు ధర: రూ.26,10,000/- ధరావతు : రూ.2,61,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/- |
| | | ఆస్తులను తేది.28-06-2024 ఉ॥11.00 గం.ల నుండి సా॥04.00 గం.ల వరకు తనిఖీ చేసుకోగలరు. | | |

**ఆస్తి - 2:- షెడ్యూలు-ఎ:** గుంటూరు జిల్లా, పెదకాకాని రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్, కొప్పురావూరు గ్రామ పంచాయితీ ఏరియా, కొప్పురావూరు గ్రామ డి.నెం.26 లో ఎ.3-18 సెంట్లు, డి.నెం.27లో ఎ.2-55 సెంట్లు, డి.నెం.28/1లో ఎ.0.66.1/2 సెంట్లు, డి.నెం.30/1లో ఎ.4-90 సెంట్లు, మొత్తం నాలుగు భాగాలు కలిపి ఒకే భాగంగా గల భూమి విస్తీర్ణం 11-29.1/2 సెంట్లు మరియు డి.నెం.26లో ఎ.1-06 సెంట్లు, మొత్తం ఎ.12-35.1/2 సెంట్లు వి.జి.టి.ఎమ్ ఉడా ఫైల్ నెం.E2/120/2014, ఎల్.పి.నెం.I9/2014/GNT ప్లాన్ ప్రకారం ఫ్లాట్ నెం.61 విస్తీర్ణం 550 చ॥గ॥లు, ఫ్లాట్ నెం.62 విస్తీర్ణం 220 చ॥గ॥లు, ఫ్లాట్ నెం.63 విస్తీర్ణం 220 చ॥గ॥లు, ఫ్లాట్ నెం.64 విస్తీర్ణం 220 చ॥గ॥లు, ఫ్లాట్ నెం.77 విస్తీర్ణం 240 చ॥గ॥లు, ఫ్లాట్ నెం.78 విస్తీర్ణం 240 చ॥గ॥లు, ఫ్లాట్ నెం.79 విస్తీర్ణం 240 చ॥గ॥లు, ఫ్లాట్ నెం.80 విస్తీర్ణం 600 చ॥గ॥లు, మొత్తం విస్తీర్ణం 2530 చ॥గ॥లు స్థలంలో నిర్మించిన **"క్యాపిటల్ స్క్వేర్ ఎ-బ్లాక్"** యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు:** 40 అ॥ల వెడల్పు రోడ్డు - 198'-0", **దక్షిణం:** ఫ్లాట్ నెం.లు 76,65లకు సంబంధించిన స్థలం - 115'-0", **పడమర:** 40 అ॥ల వెడల్పు రోడ్డు - 198'-0", **ఉత్తరం:** 40 అ॥ల వెడల్పు రోడ్డు - 115'-0". **ఈ నాలుగు హద్దుల విస్తీర్ణం 2530 చ॥గ॥లు లేదా 2115.33 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం అన్నీ ఈజిమెంటరీ మరియు సదుపాయాలతో కలదు. దీనిలో**
**షెడ్యూలు-బి:** మొత్తం విస్తీర్ణం 2530 చ॥గ॥లు లేదా 2115.33 చ॥మీ॥ల స్థలంలో 44 చ॥గ॥లు లేదా 36.78 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంతో గల **"క్యాపిటల్ స్క్వేర్ ఎ-బ్లాక్"**, రెండవ అంతస్తులోని మొత్తం ఏరియా 1250 చ॥అ॥ (ప్లింత్ & కామన్ ఏరియాలు మరియు ఒక కార్ పార్కింగ్‌తో సహా) లతో ఉన్న రెండు బెడ్‌రూమ్‌ల **ఫ్లాట్ నెం.307** యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు:** ఉమ్మడి వరండా, **దక్షిణం:** ఓపెన్ టు స్కై మరియు మెట్లు, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.
**ఈ హద్దులలో ఫ్లాట్ నెం.307 రెండవ అంతస్తులో ఉన్నది, అనగా చెప్పబడిన "క్యాపిటల్ స్క్వేర్" ఎ-బ్లాక్" అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ యొక్క స్టిల్ట్, క్రింది మరియు మొదటి అంతస్తుల పైన, అన్నీ కామన్ మరియు ఉమ్మడి హక్కులు, ఈజిమెంట్ సదుపాయాలు మొ॥, స్టిల్ట్ ఫ్లోర్ నందు ఒక కార్ పార్కింగ్ ఏరియాతో కలదు.**

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్ సైట్ :**https://www.bankofbaroda.in/e-auction.htm** నందలి మాచే ఇవ్వబడిన లింకును చూడండి మరియు **https://ibapi.in** కూడ చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు **అధీకృత అధికారి : మొబైల్ నెం. 9533224618**ను సంప్రదించగలరు.

తేది : 15-06-2024, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

## కేజిహెచ్‌లో చిన్నారిని పరామర్శించిన అరకు ఎంపి డా.తనూజారాణి

అరకులోయ, జూన్ 15, ప్రభాతవార్త:



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో ఇటీవల క్రూర అగంతుకుల దాడిలో గాయపడి విశాఖ కింగ్ జార్జ్(కేజిహెచ్)లో చికిత్స పొందుతున్న చిన్నారిని శనివారం అరకు ఎంపి డాక్టర్ తనూజా రాణి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అలాగే చిన్నారి కుటుంబానికి తన వంతుగా కొంత ఆర్థిక సహాయం అందించారు. అనంతరం కేజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ శివానందన్‌తో మాట్లాడి చిన్నారికి మెరుగైన వైద్యం అందివ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపి డాక్టర్ తనూజా రాణి ఫోన్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిని దర్యాప్తు జరిపి కఠినంగా శిక్షించాలన్నారు. మానవ సమాజంలో ఇటువంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్ పాల్గొన్నారు.

## పిరిబంద పివిటిజి మోడల్ కాలనీలో విద్యుత్ సౌకర్యం కల్పించాలి

### సుంకరమెట్ట సర్పంచ్ జి. చినబాబు డిమాండ్

అరకులోయ, జూన్ 15, ప్రభాతవార్త:



అరకులోయ మండలంలోని సుంకరమెట్ట పరిధిలోకి వచ్చే పిరిబంద పివిటిజి మోడల్ కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఆ పంచాయతీ సర్పంచ్ జి చినబాబు శనివారం కాలనీ వాసులతో కలిసి డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రభుత్వం హయం లో మంజూరైన పిరిబంద మోడల్ కాలనీకి విద్యుత్ సదుపాయం లేకపోవడం వలన కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వాలు మారుతున్నా కాలనీ వాసుల ఇబ్బందులు మాత్రం తొలగిపోలేదన్నారు. కాలనీలో 109 పివిటిజి కుటుంబాలు నివసిస్తున్నాయని, కాలనీకి విద్యుత్ సౌకర్యం లేకపోవడం వలన రాత్రి సమయంలో చీకటిలో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని కాలనీ వాసులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఆదిమ గిరిజన కుటుంబాలు నివసిస్తున్న గ్రామాలకు ప్రధాన మంత్రి జన్మన్ పథకం కింద విద్యుత్ లేని గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేసారు. పిరిబంద గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించి, కాలనీ వాసుల ఇబ్బందులను తొలగించాలని, లేని యెడల కాలనీ వాసులతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిరిబంద మోడల్ కాలనీ వాసులు కొర్ర సొమ్రా, కొర్ర లైలా, సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

## హత్యా లేకా ఆత్మహత్యా..?

### అనుమానాస్పదంగా చెట్టుకు వేలాడుతున్న మృతదేహం



కొయ్యూరు, జూన్15, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని కొయ్యూరు, మంప పోలీసుస్టేషన్లకు కూతవేటు దూరంలో వట్టికాలువ ఒడ్డున ఓ చెట్టుకు గుర్తుతెలియని మృతదేహం వ్రేలాడి ఉండటం స్థానికంగా చర్చనీయాంశమైంది. చెట్టుకు బాగా ఎత్తులో కొమ్మకు ఉరేసుకుని ఉన్నట్టుగా ఉన్న గుర్తుతెలియని మగవ్యక్తి మృతదేహం బాగా కుళ్లిపోయి, దుర్వాసన కొడుతుండటంతో ఈ సంఘటన జరిగి సుమారు నాలుగైదురోజులు గడిచి ఉంటుందని భావిస్తున్నారు. మృతదేహం మెడకు ముళ్లకంచెకు వినియోగించే ఇనుపతీగ ఉండటం అనుమానానికి తావిస్తోంది. ఇది హత్యా?లేక ఆత్మహత్యా? అనే సందేహం కలిగిస్తోంది. గుర్తుతెలియని వ్యక్తి ఏదో మనస్థాపంతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడా? లేక ఏవైనా గొడవల నేపథ్యంలో ఈ గుర్తుతెలియని వ్యక్తిపై ఎవరైనా ఈ ఘాతుకానికి పాల్పడిఉంటారా? అన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి.

**సంఘటనా స్థలానికి పోలీసులు :**

కాగా కొయ్యూరు ఎస్ఐ రామకృష్ణ తమ సిబ్బంది, వీఆర్వో మరియమ్మతో కలిసి సంఘటనా స్థలానికివెళ్లి పరిశీలించారు. గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిఉంటాడని ప్రాథమికంగా అభిప్రాయపడుతున్నారు. సంఘటనా స్థలంలోని మృతుడియొక్క చెప్పులు, ఖైనీప్యాకెట్‌ను స్వాధీనం చేసుకున్నారు. మృతదేహంపై ఉన్న దుస్తులను బట్టి ఆ వ్యక్తిని గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు. కాగా ఈ సంఘటనపై కేసునమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

## ఆర్‌బికెలో 'టిడిపి వర్సెస్ వైసిపి'..!

### పోటాపోటీగా విత్తనాల పంపిణీ..అధికారుల తీరు మారాలి-మాజీ ఎమ్మెల్యే





కొయ్యూరు, జూన్15, ప్రభాతవార్త

శనివారం మండలకేంద్రంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వరివిత్తనాల పంపిణీ కార్యక్రమం టిడిపి వర్సెస్ వైసిపిగా ఆసక్తికరంగా సాగింది. తొలుత వ్యవసాయశాఖ సిబ్బందితో కలిసి వైసిపినేతలు ఎంపిపి బడుగురమేష్, వైస్ఎంపిపి అంబటినూకాలమ్మ తదితరులు రైతులకు విత్తనాలను పంపిణీచేసి, రైతుసంక్షేమానికి వైసిపిసర్కారు అందించిన ప్రోత్సాహకాలను రైతులకు వివరించారు. అయితే కొంతసేపటికి పలువురు మండల టిడిపినేతలతో కలిసి అక్కడకు వచ్చిన టిడిపినియోజకవర్గ ఇంఛార్జ్, మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి, అప్పటికే విత్తనాలను వైసిపి స్థానిక ప్రజాప్రతినిధులు పంపిణీ చేసేసారని తెలుసుకుని తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. వ్యవసాయశాఖ ఎడిఏ ఫోన్‌లో మాట్లాడుతూ—తాను పంపిణీ కార్యక్రమానికి వస్తానని సమాచారమిచ్చినా కూడా తాను రాకముందు పంపిణీ చేయడం ఏమిటని? ప్రశ్నించారు. కొంతమంది అధికారులు ఇంకా వైసిపిప్రభుత్వం ఉందన్న భ్రమలో ఉన్నారా? అని నిలదీసారు. తమకు సమాచారమివ్వకుండా అధికారులు ఎటువంటి కార్యక్రమాలు చేపట్టవద్దని, తమను నిర్లక్ష్యంచేస్తే వ్యవసాయశాఖ అనుభవించాల్సి వస్తుందని మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి హెచ్చరించారు. అటుపై ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ-మెగాడిఎస్సీ, పింఛన్‌పెంపు, అన్నక్యాంటీన్ల పునరుద్ధరణ, ల్యాండ్‌టైటిలింగ్ యాక్టురద్దు, నైపుణ్యగణనపై తొలిసంతకాలు చేసిన సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై జగన్‌ను నమ్మి ఎవరూ మోసపోవద్దని హితవుపలికారు. కాగా వేర్వేరుగా సాగిన ఈ విత్తనపంపిణీలో కొయ్యూరు,రాజేంద్రపాలెం సర్పంచులు మాకాడబాలరాజు, పీటానింహాచలం, మాదలచిన్నారావు, తోటదొరబాబు, బోనంగిసత్యవతి, మేడిబోయినసతిబాబు, కొర్రరామమూర్తి, జంపావెంకటరమణ, బంటులక్ష్మి, ఏలూరిదొర, వరలక్ష్మి పాల్గొన్నారు.

## నేను బడికి పోతా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

కశింకోట, జూన్ 15 ,ప్రభాతవార్త

సర్వశిక్ష అభియాన్ పథక రాష్ట్ర సంచాలకులు జిల్లా విద్యాశాఖ అధికారి,జిల్లా సర్వ శిక్ష అభియాన్ అధికారి ఆదేశాల మేరకు మండలంలోని నేను బడికి పోతా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శనివారం కశింకోట ఎంపీడీఓ శేషుబాబు మండల విద్యాశాఖ అధికారి 2 కేసన్ మూర్తి చెప్పారు.శనివారం కశింకోట మండల పరిషత్ కార్యాలయంలో బడి బయట పిల్లలను నెవర్ ఎన్రోల్ నేను బడికి పోతా ఎన్రోల్మెంట్ డ్రైవ్ ద్వారా పాఠశాలలో నమోదు ప్రధానోపాధ్యాయులకు సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.జిల్లా,మండలం హాబిటేషన్ కమిటీల ఆధ్వర్యంలో బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సి ఆర్ పి లు,ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్లు ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎసిడిపిఓ అధికారిణి ప్రభావతి పాల్గొన్నారు.

## కశింకోటలో మలేరియా వ్యతిరేక మాసోత్సవం

కశింకోట, జూన్ 15 ,ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఎస్.తిరుపతి రావు ఆధ్వర్యంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవ కార్యక్రమం శనివారం జరిగింది. కశింకోటలో గల ఐదు హాస్టల్లో దోమల పిచికారి కార్యక్రమాన్ని చేపట్టారు.వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు మలేరియా, డెంగ్యూ వ్యాధులు సోకకుండా పిచికారి కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పరమానందరావు, శ్రీనివాసరావు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేని సన్మానించిన సచివాలయ ఉద్యోగులు

రాజవొమ్మంగి, జూన్ 15, ప్రభాతవార్త



మండలంలో గల అనంతగిరి గ్రామంలో శనివారం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవిని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు శాలువాలను కప్పి పూల మాలలను వేసి సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు, ఉద్యోగులు అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. సమస్యలు ఉంటే నేరుగా తనకు తెలియజేయవచ్చునని తెలిపారు. సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అందేలా కృషి చేయాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో అల్లూరి జిల్లా యూనియన్ జాయింట్ సెక్రటరీ చెక్కా రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సోముల కిషోర్,.వర్కింగ్ ప్రెసిడెంట్ ఓంప్రసాద్, జిల్లా వైస్‌ప్రెసిడెంట్ శ్రీనివాస్, ఎగ్జిగ్యూటివ్ మెంబర్లు కరుంద్ర, అంతర్లయ, సుదీర్, ట్రెజరర్ దంతులూరి సాయి, ఏడుమండలాల మండల ప్రసిడెంట్లు, ప్రధాన కార్యదర్శులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ డే

రాజవొమ్మంగి, జూన్ 15, ప్రభాతవార్త



రాజవొమ్మంగి అంగన్వాడీ కేంద్రం..4 లో శనివారం వర్కరు కె.వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో సూపర్‌వైజర్ అరుణలత అధ్యక్షతన ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అరుణలత మాట్లాడుతూ అంగన్వడి కేంద్రంలో 5సం.వరకూ పోషకాహారాన్ని అందిస్తూ ఆటపాటలతో విద్యను నేర్పించడంజరుగుతుందన్నారు. అంగన్‌వాడీ ఫ్రీస్కూల్ నుండి ప్రాథమిక పాఠశాలకు వెళ్ళేందుకు సర్టిఫికెట్లు ఇచ్చే కార్యక్రమమే గ్రాడ్యుయేషన్ డే అనిఅరుణలత వివరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజవొమ్మంగి పంచాయతీ సర్పంచ్ గొల్లపూడి రమణి చిన్నారులకు సర్టిఫికెట్లను అందించారు. సర్పంచ్ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలుతో బాటు చిన్నారులను సంరక్షణలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఐదు సంవత్సరాలు పాటు చిన్నారులను అంగన్వాడీ కేంద్రంలో ఉంచి వారికి వ్యక్తిగత పరిశుభ్రతను అలవాటు చేయడం, చదువు, సకాలంలో పోషకాహారం ఇవ్వడం వంటి కార్యక్రమాలు వారి జీవన విదానానికి ఒక మార్గం అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పడుతుందన్నారు. రాజవొమ్మంగిలో గల నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలు పరిధిలో 19 మంది చిన్నారులు పాఠశాలలో చేరేందుకు సర్టిఫికెట్లను ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ గొల్లపూడి రమణి, సెక్టార్ సూపర్‌వైజర్ అరుణలత, అంగన్వాడీ వర్కర్లు కె.వెంకటలక్ష్మి, కుమారి, రమణి, నూకరత్నం, సుందరమ్మ, యం.వీరలక్ష్మి, ఎల్.వీరలక్ష్మి, పి.లక్ష్మి, పి.వరలక్ష్మి,ఎల్.సత్యవతి, ఫ్రీస్కూల్ చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిద్రిస్తున్న మహిళ మెడలో బంగారు తాడు చోరీ : ఎస్ఐ వెంకయ్య

రాజవొమ్మంగి, జూన్ 15, ప్రభాతవార్త



నిద్రిస్తున్న తన మెడలో ఉన్న బంగారు తాడు గుర్తు తెలియని వ్యక్తి ముసుగుతో వచ్చి చోరీ చేసినట్లు దూసరపాము గ్రామానికి చెందినఅయితిరెడ్డి అచ్చియ్యమ్మ పిర్యాదు చేసినట్లు రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అయితిరెడ్డి అచ్చియ్యమ్మ తనకు ఆరుగురు సంతానమని, తనభర్త చనిపోగా కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తన ఇంటికి ఎదురుగా ఉన్న తన చిన్ని కుమారుడు ఇంటిలో 14 తేదీ రాత్రి ఆరుబయట నిద్రిస్తుండగా తెల్లవారుజామున గుర్తు తెలియని ముసుగుతో ఓవ్యక్తి వచ్చి తన దుప్పటి తొలగించి మెడలో ఉన్న బంగారు తాడును లాగే ప్రయత్నంలో గట్టిగా పట్టుకోవడంతో తాడులో కొంతబాగం తెగిపోవడంతో ఆబంగారాన్ని పట్టుకుని దొంగ పరారయ్యాడని, చోరీ అయిన బంగారం కాసు ఉంటుందని పిర్యాదులోవివరించింది. తెగిన బంగారంలో రెండు కాసులు తన వద్దే ఉందరి అచ్చియ్యమ్మ పిర్యాదులో ఇచ్చిన వివరాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. సర్పంచ్ చీడి శివ సమక్షంలో నేరస్థలాన్ని పరిశీలించారు.

## అప్పలరాజుపేటలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం



రాజవొమ్మంగి, జూన్ 15, ప్రభాతవార్త

అప్పలరాజుపేట గ్రామంలో శనివారం ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగింది. రాజ వొమ్మంగి పిహెచ్‌సి డా. అరవింద్ 35 మంది రోగులకు వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈకార్యక్రమంలో డా.అరవింద్, హెచ్‌వి లక్ష్మమ్మ, ఎఎన్‌ఎమ్ భవాని, హెల్త్‌అసిస్టెంట్ నానిబాబు, సూపర్‌వైజర్ సుధాకర్,104 డిఇఓ శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, ఆశ గోరా నూకరత్నం, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎడి ఫ్లైఓవర్‌పై ప్రమాదం

గోపాలపట్నం, జూన్ 15, ప్రభాతవార్తః



స్థానిక ఎన్ఎడి కొత్తరోడ్డు ఫ్లైఓవర్ బ్రిడ్జిపై శనివారం ఉదయం ప్రమాదం చోటు చేసుకుంది. ట్యాంకరు లారీని ఢీకొని అదుపు తప్పిన కారు డివైడర్‌ను గుద్ధుకుని తిరగ పడింది. అదృష్టవశాత్తు ప్రాణనష్టం సంభవించలేదు. వివరాలిలా వున్నాయి. నగరానికి చెందిన బత్తుల చిరంజీవి అనకాపల్లి వెళ్ళే క్రమంలో ఎన్ఎడి కొత్తరోడ్డు ఫ్లైఓవర్ బ్రిడ్జి మీద కారులో ప్రయాణిస్తూ లారీ ట్యాంకరు ముందరి భాగాన్ని పాక్షికంగా గుద్ధుకుని అదుపు తప్పాడు. దీంతో డివైడర్‌ను ఢీకొని కారు తలకిందులయ్యింది. అదృష్టవశాత్తు చిరంజీవి ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. ఎయిర్‌పోర్టు జోన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారించారు. అయితే చిరంజీవి తానే స్వయంగా డ్రయివింగ్‌లో అదుపు తప్పానని చెప్పడంతో పాటు డివైడర్ మరమ్మత్తులకు అయ్యే ఖర్చును కూడా భరిస్తానని పేర్కొనడంతో కేసు నమోదు చేయకుండా పోలీసులు విడిచిపెట్టినట్టు తెలిసింది.

## ఎపిలో ప్రజా పాలన మొదలైంది

**ప్రజలకు అభివృద్ధి,సంక్షేమం అందించే నాయకుడు చంద్రబాబే - సిఎం చంద్రబాబు ఆరోగ్యం బాగులండాలని - పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు - మాజీ మంత్రి,అరకు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు కిడారి శ్రావణ్‌కుమార్**

పాడేరు, జూన్15, ప్రభాతవార్త:



కె తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యం బాగుండాలని గిరిజన ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఆలయంలో మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు కిడారి శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు శనివారం నిర్వహించారు. అనంతరం ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీ మంత్రి శ్రావణ్‌కుమార్ మాట్లాడారు.రాష్ట్రంలో సైకో పాలన పోయిందని ప్రజా పాలన మొదలైందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం అందించి రాష్ట్రం అభివృద్ధి చేసే నాయకుడు ఒక్క చంద్రబాబునాయుడేనని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగులకు తీపి కబురుగా మెగా డిఎస్సీ 16346 పోస్టులు భర్తీకి చంద్రబాబు తొలిసంతకం పెట్టారని అలాగే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు కోసం రెండో సంతకం, అవ్వాతాతలకుపెన్షన్ 4వేలు పెంచుతూ మూడో సంతకం, పేదవారికి కడుపునిండా అన్నంపెట్టాలనే లక్ష్యంతో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు నాల్గవ సంతకం, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కోసం వారిలో నైపుణ్యాన్ని గుర్తించడానికి వీలుగా సికకల్ సెన్సెస్ కోసం ఐదవ సంతకం పెట్టారని రాష్ట్రానికి అన్ని మంచి రోజులే వచ్చాయని మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ అన్నారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి,ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు,అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణరాజు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు తామర్ల సత్యనారాయణ,దారెల సర్పంచ్ పాంగి పాండురంగస్వామి, టిడిపి నాయకులు సురేష్, మురళి, త్రినాథ్, అప్పలరాజు, కిశోర్, లైకోన్, రామారావు, శేషు, సల్లంగి లక్ష్మణరావు, సల్లంగి జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబుకు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు

### - జనసేన అధికార ప్రతినిధి బొంకుల దివ్యలత



పాడేరు, జూన్15, ప్రభాతవార్త:

రాష్ట్రముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారాచంద్రబాబునాయుడుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లకు ప్రత్యేక శుభాకాంక్షలు అభినందనలు తెలియజేస్తున్నామని జనసేన పార్టీ అధికార ప్రతినిధి బొంకుల ధివ్యలత పేర్కొన్నారు.సిఎం చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ల సారధ్యంలో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ది పథంలో నడవనుందన్నారు.అలాగే మంత్రులుగా ప్రమాణం చేసిన వారికి,త్వరలో ఎమ్మెల్యేలుగా ప్రమాణం చేయనున్న ఎమ్మెల్యేలకు జనసేన పార్టీ తరుపున ప్రత్యేక అభినందలను ధివ్యలత తెలియజేసారు.

## మంత్రి సంధ్యారాణిని కలిసిన రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు



పాడేరు, జూన్15, ప్రభాతవార్త:

రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి పదవులు పొందిన గుమ్మడి సంధ్యారాణిని సాలూరు తన స్వగ్రామంలో మర్యాధపూర్వకంగా కలిసి పూల బొకెలను అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించినట్టు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు పేర్కొన్నారు.శనివారం సాలూరు మంత్రి గుమ్మడి సంధ్యారాణి నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేసినట్టు నాగరాజు తెలిపారు.మంత్రి సంధ్యారాణికి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో టిడిపి రాష్ట్ర మహిళా విభాగం ప్రధానకార్యదర్శి బొర్రా విజయరాణి, కుమారి, బాకూరు బాలరాజు, విశ్వనాథం, జగదీష్, బొడ్డేటి వరలక్ష్మి, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజును సత్కరించిన ఎస్టీ కమిషన్ సభ్యురాలు లిల్లీసురేష్



పాడేరు, జూన్15, ప్రభాతవార్త

పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజును రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యురాలు జంపరంగి లిల్లీ,అలాగే వైసిపి సోషల్ మీడియా ఎఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు తెడ బారికి సరేష్‌కుమార్ ఎమ్మెల్యే నివాసంలో మర్యాధపూర్వకంగా శనివారం కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విశ్వేశ్వరరా జుకు శాలువా కప్పి డాక్టర్ బిఆర్ అంబేద్క ర్ చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరి ంచారు. ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరా జు సారధ్యంతో పాడేరు నియోజక వర్గంలో అన్ని రంగాల్లో సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని కమీషన్ సభ్యులు లిల్లీ సురేష్ అభిప్రాయం వ్యక్తం చేసారు.

## 'వర్మథెరపీ'తో వివిధ వ్యాధులు నయం

జగదాంబ, జూన్ 15, ప్రభాతవార్త

ఆయుర్వేదంలో గల వర్మథెరపీతో వివిధ వ్యాధులు నయం చేయవచ్చని శ్రీవర్మ ఆయుర్వేద హాస్పిటల్స్ (చెన్నై) మేనేజింగ్ డైరెక్టర్ గౌతమన్‌కృష్ణమూర్తి తెలిపారు. ఇది మానవ శరీరంలోని ముఖ్యమైన పాయంట్లపై ఆధారపడి ఉంటుందన్నారు. ఆయుర్వేదం అనేది శరీరం, మనస్సు, ఆత్మ సమతుల్యతను కాపాడుకునే లక్ష్యంతో భారతదేశం నుంచి వచ్చిన సంప్రదాయ ఔషధం అన్నారు. ఆయుర్వేదంలోని వివిధ చికిత్సల్లో వర్మథెరపీ ప్రత్యేకంగా నిలుస్తుందన్నారు. ఇది వేల సంవత్సరాలుగా పాటిస్తున్న సంప్రదాయ కిచిత్సా విధానమన్నారు. ఇది తమిళ సిద్ధ వైద్యంలో అంతర్భాగం కలరిపయట్టు అన్నారు. ఈ చికిత్సను అభ్యసించిన వారు ఇది చాలా ప్రయోజనకరంగా ఉన్నట్టు కనుగొన్నారని తెలిపారు.వర్మ చికిత్స ఆధునిక వైద్య పద్ధతులతో అనుసంధానించిబడిందన్నారు. అనేక ఆధునిక కేంద్రాలు వర్మథెరపీని ఉపయోగిస్తున్నాయన్నారు. మానసిక ఆరోగ్య చికిత్సలలో వర్మథెరపీ ప్రయోజనాఉ గుర్తించబడ్డాయన్నారు.

## కొటాక్ జెన్2జెన్ రక్షణ ప్రణాళిక ప్రారంభం

జగదాంబ,జూన్ 15, ప్రభాతవార్త

2024 కోటక్ మహీంద్రా లైఫ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ కొటాక్ లైఫ్ కొత్త రక్షణ ప్రణాళిక కోటక్ జెన్2జెన్ ప్రొటెక్ట్‌ను ప్రారంభించింది. ఇది రెండు తరాలను ఒకే ప్లాన్‌తో కవర్‌చేసే మొదటి ఫీచర్‌ను అందిస్తుంది. ఈ సందర్భంగా కోటక్ మహీంద్రా లైఫ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఎండి మహేస్ బాలసుబ్రమణియన్ మాట్లాడుతూ ఈ ప్రీమియం ప్రయోజనం వంద శాతం హామీతో ఉంటుందన్నారు.కోటక్ జెన్2జెన్‌ప్రొటెక్ట్ పిల్లలకు పూర్తి రిస్క్ కవర్‌ను బదిలీ చేసే సౌలభ్యాన్ని అందిస్తుందన్నారు. తల్లి, తండ్రి ప్రాథమిక జీవిత భీమా 60,65 సంవత్సరాల వయస్సులో ఉన్నప్పు డు..అదనంగా ఈ రిస్క్‌కవర్ అరవై సంవతసరాల వయస్సు వరకు పిల్లలతో ఉంటుందన్నారు.ఇది యాక్సిడెంట్ డెత్ బెనిఫిట్, పర్మినెంట్ డిజబిలిటిబెనిఫిట్, క్రిటికల్ ఇల్‌నెస్ ప్లస్ వంటి సమగ్ర కవరేజిని కూడా అందిస్తుందని తెలిపారు.

## ఒప్పో పరిచయం చేసిన ఫోన్ ఎఫ్27 పీఆర్‌ఓప్లస్ 5జి

విశాఖపట్నం, జూన్ 15, ప్రభాతవార్త

మూడు ఐపీ రేటింగ్‌లను కలిగి ఉన్న పరిశ్రమలో మొదటి స్థానం స్మార్ట్‌ఫోన్ ఆల్‌రౌండ్ వాటర్ ప్రూఫింగ్ కోసం ఐపి 66, ఐపి68, ఐపి 69లు స్మార్ట్ డ్రాప్ రెసిస్టెంట్ సర్టిఫికేషన్ ద్వారా ఒప్పో స్టోర్ మెయిన్‌లైన్ రిటైల్ అవుట్‌లేట్‌లలో 6నెలల వరకు రూ.1199విలువైన ప్రమాదం లిక్విడ్ డ్యామేజ్‌ల నుంచి రక్షణతో అందుబాటులో ఉంటుంది.ఒప్పో ఎఫ్27పిఆర్‌ఓప్లస్ 5జి ఎల్లప్పుడూ ప్రయాణంలో ఉండే వినియోగదారుల అవసరాలను తీరుస్తూ వారితో కొనసాగే మన్నికైన స్మార్ట్‌ఫోన్‌గా వర్షంలేదా సూర్యరశ్మి నుంచి రక్షణ, అల్టిమేట్ మన్నిక దృష్టి స్విస్ ఎస్‌జీఎస్ ప్రీమియమ్ పెర్ఫార్మెన్స్ 5స్టార్ రేటింగ్ ద్వారా మల్టీ యాంగిల్ డ్రాప్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించేందుకు దాని అధిక షాక్, ఫ్రీక్వెన్సీ షాక్ నిరోధకత అంశాలలో ధ్రువీకరించడింది. ఒప్పోఎఫ్ 27పిఆర్‌ఓ స్వెల్ట్ 7.89మిమీ స్లిమ్ ప్రొఫైల్‌తో 177 గ్రాముల బరువు కలిగి ఉంటుంది. దీని స్టెయిన్ రెసిసెంట్ వేగన్ లెదర్ బ్యాక్ అనేది పట్టును సౌకర్యాన్ని పెంచే మరోక డిజైన్ ఎంపిక ఫోన్ రెండు అద్భుతమైన రంగులలో అందుబాటులో ఉంది.వివిధ బ్యాంకుల నుంచి డి క్రెడిట్ డెబిట్ కార్డులపై ఫ్లాట్ 10శాతం తక్షణ క్యాష్‌బ్యాక్ పొందండి షరతులు వర్తిస్తాయి.





## చైన్ మేళా ప్రదర్శన

ఆరిలోవ, జూన్ 15, ప్రభాతవార్త

ఆభరణాల వ్యాపార సంస్థ అయిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, జూన్ 14 నుండి 30వ తేదీ వరకు వైజాగ్, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం షోరూముల్లో చైన్ మేళాను నిర్వహిస్తోం దని నిర్వాహకులు తెలిపారు. ఆభరణాల ప్రియులకు ప్రపంచ స్థాయి ఆభరణాల షాపింగ్ అనుభూతిని ఆస్వాదించేలా, కేవలం 4.9 శాతం నుండి సహేతుకమైన వేల్యూ ఎడిషన్‌తోఏ హాల్మార్క్ చేయబడిన చైన్లు, విస్తృత శ్రేణిలో అందుబాటులో ఉంటాయన్నారు. టైమ్ లెస్ క్లాసిక్స్ నుండి సమకాలీన డిజైన్ల వరకు సున్నితమైన సొగసైన గొలుసులు, ముఖ్యంగా రోజువారీ ధరించే చైన్లు, నల్లపూసలు ఈ మేళాల ప్రదర్శించబడతాయని ప్రతి ఆభరణం పరిపూర్ణంగా రూపొందించబడి, మలబార్ యొక్క అత్యుత్తమ నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తుందన్నారు.

## కాలభైరవస్వామికి విశేష పంచామృతాభిషేకాలు

జగదాంబ,జూన్ 15, ప్రభాతవార్త



జ్యేష్ట శుక్ల అష్టమి సందర్భంగా భానోజీనగర్‌లో వేంచేసిఉన్న శ్రీకాలభైరవ స్వామి వారికి విశేషంగా పంచామృత అభిషేకాలు, అర్చన,దీపాలంకరణ జరిగాయి. ఆ స్వామి అనుగ్రహం భక్తులందరికి ఉండాలని సంకల్పిస్తూ ఈ పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు గోపాజ్యోష్యుల సత్య జగన్నాధశర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కాగితాలలోనే గ్రోత్ - సెంటర్

### మూతదశలో పరిశ్రమలు -రోడ్డున పడ్డ కార్మికులు -కాలుష్యం బారిన సమీప గ్రామాలు -భూములు ఇచ్చి కరువైన ఉపాధి - ఇప్పటికైనా జిల్లాలో పరిశ్రమలకు కదలిక వచ్చేనా - పారిశ్రామిక విధానంతో నిరుద్యోగ నిర్మూలన

బొబ్బిలి, జూన్ 15, ప్రభాతవార్త



పారిశ్రామికంగా ఆభివృద్ధి చెందాలంటే ముందు పాలకల్లో విజన్ తప్పని సరి. గత ప్రభుత్వం పరిశ్రామిక విధానంపై దృషి పెట్టకపోవడంపై అభివృద్ధికి కుంటుపడ్డాదని చెప్పవచ్చు. దానితో నిరుద్యోగ సమస్యతాండ వించింది. ఇకనైనా ప్రభుత్వాలు వీటిపై దృష్టిపెట్టి అటు అబివృద్ధి ఇటు సంపద మెరుగుపరుచు కొవచ్చుఅన్న ఆశతో ఎదురు చూస్తూన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాబునాయుడు కూడా బొబ్బిలి గ్రోత్ సెంటర్ శంకుస్థాపనలో పాలొన్న విషయం విధితమే.... జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి దొరుకుతుందన్న ఆశతో ఏడాదికి రెండుపంటలు పండించిన భూములను ఇచ్చిన రైతుకుటుంభాలకు చివరకు ఇటుభూములు లేక ఆటుతమ బిడ్డలకు ఉపాధిలేక చివరకు నిరాశే మిగిలింది. బొబ్బిలి సమీపంలోని గ్రోత్ సెంటర్ దుస్థితిపై ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కధనం. బొబ్బిలి మండలంలోని మెట్టవలస సమీపంలో నందమూరి తారకరామారావు సిఎంగా ఉన్న కాలంలో ఈగ్రోత్ సెంటర్‌ను స్థాపించారు. 14వందల ఎకరాలు భూమి సేకరించారు. ఇక్కడ పరిశ్రమలు నెలకొల్పి వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్థామని అప్పటి ప్రభుత్వ పెద్దలు హామి ఇచ్చారు. కాని ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను తెచ్చి నైపుణ్యం పేరుతో స్థానికల పొట్టకొడుతున్నారు. ఇప్పటికే విద్యుత్‌బిల్లు పేరుతో అధిక మొత్తం చెల్లించలేమని మూతదిశగా పరిశ్రమలు అడుగులు పడుతున్నాయి. దీనితో వేలాది మంది కార్మికులు ఉపాధి కొల్పోయి రోడ్డును పడ్డారు. ఉన్న పరిశ్రమలు వెలువడుతున్న కాలుష్యంతో ప్రజలు రోగాల బారిన పడు తున్నారు. ఈవిషయం పలుమార్లు పాలకులతోపాటు అధికార్లుకు తెలియజేసిన కంఠశోషసతప్ప వరిగేదేమి లేదు. 117 చిన్న పెద్ద పరిశ్రమలు ఏర్పాటు చేసారు. అందులొ 70 యూనిట్లు వరకు వివిద కారణాలుతో మూత పడ్డాయి. స్థలాలు తీసుకొని పరిశ్రమలు ఏర్పాటు చేయక పోవడంతో వాటిని స్వాదీనం చేసు కొవాడానికి 50 మందికి నోటీసులు జారీచేసారు. 165 ఎకరాలలో జింధాల్ పరిశ్రమల ఏర్పాటు చేస్థామని ప్రభుత్వంతొ గతంలొ సంప్రదింపులు కూడా చేసిన ఫలితం లేకుండా పొయింది. మౌళిక సధుపాయాలుకోసం కోట్లురూపాయులు వెచ్చించారు. తాగునీరు, రోడ్లు, విద్యుత్, తదితర సౌకర్యాలు కల్పించారు. అయితే నాణ్యతా లోపం కారణంగా రోడ్లు మీటరు లోతున గోతులు ఏర్పడ్డాయి. వాహనాలు వాటిలో కూరుకు పోయిన పరిస్థితి ఏర్పడింది. పరిశ్రమలు ఏర్పాటు చేయాడానికి చదరపు మీటరు భూమి ధర 2950 రూపాయులుగా ధరనిర్ణయించారు. ఇది పారిశ్రామిక వేత్తలకు భారం కావడంతో స్థలాలు తీసుకొవడానికి వెనుకంజవేస్తున్నాం దీనివల్ల వందలాది ఎకరాలు నిరుపయోగం ఉండి పోయితప్ప అభివృద్ధి కాన రాలేదు. ఖాళీ భూములులో రైతులు పత్తి, గోగు, మొక్క జొన్న తదితర పంటలు సాగు చేసుకొంటున్నారు. రైతులు వద్ద అధికార్లు తలో పిడికిడి తీసుకొంటున్నారు. పెర్రెఎల్లాయస్ పరిశ్రమలకు ప్రభుత్వం విద్యుత్ చార్జీలు రెండింతలు పెంచడంతో వాటిని భరించలేమని యాజామాణ్యాలు పరిశ్రమలు మూతవేస్తున్నారు. ఇప్పటికే ఇంపెక్స్ మూతపడపడంతో దాదాపు రెండువందలమంది ఉపాది కోల్పోయారు. మరో కొన్ని పరిశ్రమలు మూత దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనితో కార్మికులు ఆందోళన చెందుతున్నారు. ఇక్కడ కార్మిక సంఘాలు ఎక్కవ కావడంతో వారు చేస్తున్న చీటికి మాటికిఆంధోళలను యాజమాన్యలను కలవర పెడుతున్నాయి. పరిశ్రమలలో బన్రధతా ప్రమాణాలు పాటించక పోవడంతో పలుమార్లున్న ప్రమాధాలు జరిగి కార్మికులు ముత్యువాత పడ్డారు. వారు చెప్పిందే వేదంగా లేదంటే మూసిస్థామిన భయపెడుతున్నారు. ఇది కార్మికల వర్గాలలో తీవ్ర అస్రుత్తి నెలకొంది- అప్పటి సిఎం నందమూరితారకరామారావు ఆయయాలు నేరవేరేరోజులు వచ్చాయని అబివృద్ధిన పనులకు కదలికవచ్చిందిని ఏపిఐఐసీ డిప్యూటీ జోనల్‌మేనేజర్ హరిధరరావు మాటాల్లో ఉత్తరాంధ్రాలు చిన్నపరిశ్రమాలో గ్రోత్ సెంటరొకటి గ్రోత్ సెంటర్‌లో అంతర్‌గత రహదారులతోపాటు చేస్తున్న, ప్రధాన రహాదారులతోపాటు స్ట్రీట్‌లైట్లు ఏర్పాటుకు రూ.7కోట్లతొ ప్రతిపాదనలు చేస్తున్నట్లు ఏపీ ఐఐసీ శ్రీకాకుళం డిప్యూటీ జోనల్‌మేనేజర్ బడగల హరిధర రావును అడుగుగా ఆయన ఈవిదంగా తెలియజేసారు. ప్రస్తుతం మైక్రోస్మాల్ ఎంటర్‌న్యూర్స్‌క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎంఎస్ఈసీఈడీపీ) కింద రూ.7కోట్లతొ ప్రతిపాదనలు తయారు చేస్తున్నామని తెలియజేసారు. 5కిలో మీటర్లు పరిదిలోని నాలుగు ప్రధాన రహారులు, అంతర్ గత రహాదారులు, వీది లైట్లుకు ప్రతి పాదనలు చేస్తున్నామన్నారు. వాటితోపాటు మూడు కూడలులల్లో హైమాక్స్ లైట్లు ఏర్పాటుకు ప్రతిపాదించామని అన్నారు. 40శాతం రాష్ట్రప్రభుత్వం, 60శాతం కేంద్రప్రభుత్వాలు అందజేయనున్నుట్లు తెలియజేసారు. 30ఏళ్ళ క్రితం వేసిన రోడ్లు శిధిలా వస్థకు చేరడంతో 50టన్నుల వాహనాలు తిరిగి రోడ్లు ఈదృస్తికి చేరాయి. ఇకనైనా నిరుద్యోగులు భవిత బాగుపడేనా ఆని ఆశిస్తూ..........

## బేబి నాయనకు పలువురు అభినందనలు

బొబ్బిలి, జూన్ 15, ప్రభాతవార్త



బొబ్బిలి ఎమ్మెల్యేగా ఆర్‌విఎస్‌కెకెరంగారావు (బేబి నాయన) ఎన్నికైనందుకు పలువురు అధికార్లు, అబిమానులు, పుష్పగుచ్చాలు అంద జేసి అభినందనలు తెలియజేసారు. శనివారం స్థానిక ధర్బార్ మహాల్లో బొబ్బిలి పోలీస్ స్టేషన్‌కు చెందిన సిబ్బంది ఎస్సైలు మురళీ, లోవరాజు తదితరులు నాయనకు పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేసారు. బొబ్బిలి ప్రోజెక్టు అంగన్‌వాడీ అధికారిని జయలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోళ్లకు శుభాకాంక్షలు తెలిపిన ఐటిడిపి కార్యదర్శి

శృంగవరపుకోట, జూన్ 15, ప్రభాతవార్త



ఎస్.కోట కూటమి ఎమ్మెల్యేగా గెలుపొందిన కోళ్ళ లలితకుమారిని అలాగే ఆమె భర్త కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్‌ను ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి చెక్కా కిరణ్‌కుమార్ శనివారం తన కుటుంబ సభ్యులతో అక్కడ పుకోటలోని కోళ్ల నివాసంలో కలుసుకుని శాలువతోసత్కరించి మెమోంటోను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కిరణ్ ఎస్.కోట టీడీపీ పార్టీకి అండగా మాకు విధేయుడుగా నిరంతరం సేవలు చేస్తూ నా విజయానికి కృషి చేసినందుకు ఆయనకు ఆయన కుటుంబానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అనంతరం కిరణ్ కుటుంబసభ్యులు కోళ్ళనుసత్కరించారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కుటుంబీకులు పాల్గొన్నారు.

## వైస్ ఎంపిపి సుధారాజును కలిసి శుభాకాంక్షలు తెలిపిన వాలంటీర్లు

శృంగవరపుకోట, జూన్ 15, ప్రభాతవార్త



టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మండల వైస్ ఎంపిపి ఇందుకూరి రఘురాజును ఎస్.కోట సచివాలయం 1 వాలంటీర్లు శనివారం బొడ్డవరలోని ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## దటీజ్ చంద్రబాబు నాయుడు : మంత్రి సంధ్యారాణి

సాలూరు, జూన్ 15, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబు పదవి బాధ్యతలు స్వీకరించిన తొలి రోజే ఐదు సంతకాలు పూర్తి చేసి మేనిఫెస్టోలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అందుకే దటీజ్ చంద్రబాబు నాయుడు అని స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పష్టం చేశారు. శనివారం ఉదయం ఆమె నివాసం వద్ద మంత్రి అయిన తర్వాత మొదటి సారిగా విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ సైకో పాలన పోయిందని సైకిల్ పాలన వచ్చిందని సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నారని అన్నారు. అలాగే సాలూరు నియోజకవర్గంలో గిరిజన గ్రామాలలో గిరిజనులకు కనీస మంచినీటి సౌకర్యం లేదని, వైద్యం కోసం డోలీ మోతలు తప్పడం లేదని ఇలాంటి అనేక సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. అంతేకాకుండా పట్టణ మున్సిపాలిటీలో కూడా అనేక సమస్యలు ఉన్నాయని వాటిని కూడా కొలిక్కి తెస్తానన్నారు. అలాగే ఎన్నడూ లేని విధంగా గెలుపుకు కృషి చేసి పార్టీ శ్రేణులకు అత్యధిక మెజారిటీ ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎప్పుడు ఎవరికి ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటానని మంత్రి సంధ్యారాణి భరోసా కల్పించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది చిట్టి, బందాపు సతీష్, గుల్లా వేణు, పి.రమేష్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షం రైతుల హర్షం

వేపాడ, జూన్ 15, ప్రభాతవార్త



వేపాడ మండలంలో శనివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో పలు గ్రామాల్లో చెట్లు, మరి కొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. ఈ వర్షం ఎండిపోతున్న నువ్వు పంటకు బాగా అనుకూలించడమే కాకుండా, అధిక ఉష్ణోగ్రతల నుంచి ఉపశమనం కలిగినందుని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెరువులోకి కూడా నీరు చేరడంతో తొలకరి పంటలు, వరి నారులు వేసేందుకు అనుకూలంగా ఉండబోతుందన్నారు. ముఖ్యంగా రైతులకు అవసరమైన వరి విత్తనాలు దొరకడం లేదని దీనిపై వ్యవసాయశాఖ అధికారులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టిసారించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## రైలు బాంధవుడు సీఎం చంద్రబాబు

గరివిడి, జూన్ 15, ప్రభాతవార్త



రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతు బాంధువుగా నిలుస్తారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు అన్నారు. రైతు సమస్యలు పరిష్కరించడంలో టీడీపీ సర్కార్ ముందుటుందని ఆయన స్పష్టం చేశారు. శనివారం మండలంలోని తాటిగూడలో రాయితీపై వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాయితీ విత్తనాలు రైతులు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. రైతులకు సాగునీరు ప్రజలకు తాగేందుకు నీరు అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా రైతులకు సబ్సిడీ వరి విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి పైల బలరాం, మండల టీడీపీ అధ్యక్షుడు సారిపాక సురేష్, మాజీ సర్పంచ్ శనపతి సన్యాసి, మాజీ ఎఎంసి చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, జనసేన నియోజకవర్గ నాయకులు విసినిగిరి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి వి.టి రామారావు, మండల వ్యవసాయాధికారి శైలజ, మాజీ వైస్ ఎంపిపి బలగం వెంకటరావు పాల్గొన్నారు.

## ఎఫ్‌సిఐ న్యాయ సలహాదారుగా డా.మజ్జి

గరివిడి, జూన్ 15, ప్రభాతవార్త



ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (భారత ఆహార సంస్థ) న్యాయ సలహదారు ప్యానెల్ అడ్వకేట్ గరివిడికి చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది డాక్టర్ మజ్జి సూరిబాబు నియామకం అయ్యారు. ఈ మేరకు భారత ఆహార సంస్థ మద్రాస్ సౌత్‌జోన్ కార్యాలయం అధికారులు నియామకం ఉత్తర్వులు జారీ చేశారు. ఎఫ్‌సిఐ తరపున ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కేసులు డాక్టర్ మజ్జి వాదించనున్నారు. గతంలో తిరుమల తిరుపతి దేవస్థానానికి న్యాయ సలహాదారునిగా కొనసాగిన సూరిబాబు హైకోర్టులో సేవలందించారు. కాగా సూరిబాబు భారత ఆహార సంస్థలో న్యాయ సలహాదారునిగా నియామకం అవడం పట్ల పలువురు ఆయన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## కళాజాత కార్యక్రమం...

బలిజిపేట, జూన్ 15, ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామాల్లో బేటీ బచావో బేటి హటావో కార్యక్రమం నిర్వ హించారు. బర్లి, తుమరాడ బలిజిపేట, పెదపెంకి, పలగర, మిత్తివలస గ్రామా ల్లో బాలికల హక్కులు చట్టం వారికి జరుగుతున్నటువంటి అన్యాయాలపై కళాజాతర కార్యక్రమాన్ని నిర్వహించ డం జరిగింది. బాలికలపై అత్యాచారం బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సులేఖ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు అంగన్వాడీలు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనలో విద్యార్థులకు బంగారు భవిష్యత్

పార్వతీపురం, జూన్ 15, ప్రభాతవార్త



చంద్రబాబు పాలనలో రానున్న రోజులలో రాష్ట్రంలో గల విద్యార్థులందరికీ బంగారు భవిష్యత్ ఉందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. శనివారం పార్వతీపురం మండలం బందులుప్పి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమం జిల్లా విద్యాధికారి పగడాలమ్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే విజయ్‌చంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడతూ గత పాలకుల నిర్వాకం వల్ల రాష్ట్రం 25 ఏళ్ళు వెనుకకు వెళ్ళిందని రాష్ట్ర విభజనతో జరిగిన నష్టం కన్నా ఎక్కువ నష్టం గత పాలనలో జరిగిందని, అటువంటి పరిస్థితులలో 40 ఏళ్ల రాజకీయ అనుభవం గల చంద్రబాబు ఒక్కడే రాష్ట్రాన్ని చక్కదిద్దగలడని నమ్మకంతో ప్రజలు కనివిని ఎరుగని రీతిలో మెజారిటీతో ఆయనకు పరిపాలన అప్పజెప్పారు. ఆయన ఏలుబడిలో రాష్ట్రం పురోగతి సాధిస్తుందని నమ్మకం తమకుందని అన్నారు. అనంతరం విద్యార్థులకు నోట పుస్తకాలు స్కూల్ బ్యాగ్‌లు యూనిఫారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ సామల సింహచలం, మండల పార్టీటనఅధ్యక్షుడు బోను దేవి చంద్రమౌళి, గురజాన చంద్రమౌళి, గొట్టాపు వెంకటనాయుడు, బర్నాల సీతారం హచ్.ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎన్ఎంఎన్ పరీక్షలో సత్తాచాటిన ముక్కాం విద్యార్థిని

భోగాపురం, జూన్ 15, ప్రభాతవార్త



మండలంలోని ముక్కాం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువు తున్న బొడ్డు లక్ష్మి ఇటీవల నిర్వహించిన ఎన్ఎన్ఎంఎస్ 2023-24 విద్యా సంవ త్సరానికి సంబందించిన పరీక్షల్లో ప్రతిభ కనబరిచి సత్తా చాటింది. ఈ పరీక్షల్లో లక్ష్మి ప్రతిభ కనబరిచినందుకు గాను నాలుగు సంవత్సరాలు పాటు ఏడాదికి రూ.12 వేలు చొప్పన ప్రభుత్వం ఉపకార వేతనం అందించనుంది. మారుమూల ప్రాంతమైన ముక్కాం గ్రామ పేద మత్స్యకార కుటుంబానికి చెందిన విద్యార్థిని ర్యాంకు సాధించడం పట్ల పలువురు ప్రశంసించారు. విద్యార్థులు కృషి పట్టుదలతో పాటు ఉపాధ్యాయులు చక్కని తర్ఫీదు ఇవ్వడం ద్వారా దేనికైనా సాధించవచ్చునని విద్యార్థిని నిరూపించింది. ఎన్ఎస్ఎంఎస్‌లో విశేష ప్రతిభ కనబరిచి ర్యాంకు సాధించి స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థిని ప్రదానోపాధ్యాయుడు గేదె నరసింగ రావు, ఉపాధ్యాయులు ఎస్.భవానీ, నళిని, ఎల్.పార్వతి, దేవి, లక్ష్మణరావు, గజపతి, మల్లికార్జున రావు, అనుసూయ్య సూర్యకాంతం, వి.కృష్ణ, లక్ష్మిలతో పాటు ఎంఈఓలు రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్‌లో ఎకరాల్లో వరిసాగు

భోగాపురం, జూన్ 15, ప్రభాతవార్త



మండలంలోని ఈ ఏడాది ఖరీఫ్ సాగు ప్రణాళికను వ్యవసాయ శాఖ రంగం సిద్దం చేసింది. ఈ ఖరీఫ్ సీజన్‌లో 1700 ఎకరాల విస్తీర్ణంలో రైతులు వరిపంటలు సాగు చేస్తారని మండల వ్యవసాయ అధికారి వి.హరికృష్ణ శనివారం తెలిపారు. ఇప్పటి వరకు 30 క్వింటాళ్ళ పచ్చిరొట్ట విత్తనాలు, 54 క్వింటాళ్ళ వేరుశెనగ విత్తనాలను యాభై శాతం రాయితీతో వ్యవసాయశాఖ ద్వారా రైతులకు అందజేయడం జరిగిందన్నారు. వరిసాగు చేసే రైతుల కోసం మండలానికి అవసరమైన సుమారు 536 క్వింటాళ్ళ వరి విత్తనాల కోసం ఇండెంట్ పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ 537 క్వింటాళ్ళలో రైతులకు అవసరమైన ఎంటియు 1121 బిపిటి 5204, ఎంటియు 1224, బిపిటి 3291 రకాల విత్తనాల కోసం ఇండెంట్ పెట్టామని వ్యవసాయాధికారి హరికృష్ణ తెలిపారు.

## పేదలకు తనవంతు సహాయం అందజేస్తాం...

చీపురుపల్లి, జూన్ 15, ప్రభాతవార్త



ప్రతి పేద కుటుంబానికి తనకు తచిన మేరకు సహాయాన్ని అందజేస్తానని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నియోజకవర్గ అద్యక్షుడు ముల్లు రమణ అన్నారు. శనివారం నాడు చీపురపల్లి పట్టణ పరిదిలో రామాంజనేయ కాలనీలో ఇల్లు నిర్మించకుంటున్న లింగాల గణపతి అనే వ్యక్తికి పది సిమెంటు బస్తాలు కొనుగోలు నిమిత్తం 3,500 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ దుర్గా మల్లేశ్వరి సేవా ట్రస్టు ద్వారా ఇప్పటి వరకు తనకు తోచిన సహాయాన్ని్ప్రతి పేద కుటుంబానికి అందజేస్తూ ఉన్నానన్నారు. ప్రత్యేకించి చీపురుపల్లి పట్టణ పరిధిలో రామాంజనేయ కాలనీ ప్రజల బాగోగుల కోసం తనవంతు సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు అర్కే ఎం.యువజన నాయకులు అశోక్ హరిబాబు పసుపురెడ్డి రమణ, చిరంజీవి, గవిడి రామారావు శాంతి పాల్గొన్నారు.

## పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించాలి

చీపురుపల్లి, జూన్ 15, ప్రభాతవార్త




ప్రతి విద్యార్థికి పుస్తక పఠనంపైన ఆసక్తిని పెంపొందించడమే ఆశ యూత్ అసోసియే షన్ లక్ష్యమని యూత్ అధ్యక్షుడు రెడ్డి రమణ అన్నారు. శనివారం నాడు చీపురుపల్లి పట్టణ పరిధిలో రామాంజనేయ కాలనీ పాఠశాల బాలికల ఉన్నత పాఠశాలలో మొబైల్ లైబ్రరీ తో ఆయన పర్యటించారు. ఈ సంచార గ్రంథాలయం ద్వారా విద్యార్థులకు అవసరమైన పుస్తకపఠనంతో పాటు నైతిక వలువలను కూడా పెంపొం దింపజేసి పుస్తకాలను చదివిస్తున్నామన్నారు. విద్యార్థుల చెంతకి ఆయన పుస్తకాలను తీసుకెళ్ళడం ద్వారా వారి ఆసక్తి పెరుగుతుందన్నారు.బీటెక్ చదువుకున్న విద్యార్థులు సైతం పాల్గొని పుస్తక పఠనం పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. హస్య యూత్ సభ్యులతో పాటు పాఠశాల హెచ్‌ఎం కె.గోపి పాల్గొన్నారు.

## పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

## ప్రపంచ వయోవృద్ధుల దుర్వినియోగ అవగాహన దినోత్సవం

పార్వతీపురం, జూన్ 15, ప్రభాతవార్త



స్థానిక బెలగాంలో ఐఆర్‌పిడబ్ల్యుఎ రెడ్‌క్రాస్ సొసైటీ, హెల్ప్‌ఏజ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రపంచ వయోవృద్ధుల దుర్వినియోగ అవగాహన దినోత్సవం స్థానిక పెన్షన్ భవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెలగం జయప్రకాష్, సీనియర్ న్యాయవాది జోగారావు హాజరయ్యారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ వయో వృద్ధులు అశ్రద్ధ చేయరాదని వారి బాగోగులను పిల్లలు చూసుకోవాలన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలతో మంచి సంబంధాలు ఏర్పరచుకోవాలన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలతో మంచి సంబంధాలు ఏర్పరుచుకుని ముందుకు కొనసాగాలని ఈ సందర్భంగా సూచించారు. వయోవృద్ధులకు ఎటువంటి సమస్యలు వచ్చిన ఉచితంగా సలహాలు ఇవ్వడం జరుగుతుందని ఆస్తులు, ఎటువంటి గొడవలు ఉన్న మీరు స్థానిక ఆర్డీఓ ఆఫీసులో సంప్రదించవచ్చని అన్నారు. బెలగం జయప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పిల్లలకి ఇటువంటి కార్యక్రమాలు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం నిరాశ్రయులైన వృద్దులకు దుప్పట్లు పంపినీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి గంటి గౌరునాయుడు, సంస్థ డైరెక్టర్ ప్రకాష్, పెన్షన్ భవన్ సభ్యులు, సీతం ఇంజనీరింగ్ కళాశాల స్టూడెంట్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన ఆర్‌జెడి చిన్మయిదేవి

సాలూరు, జూన్ 15, ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో ఉన్న పలు అంగన్వాడీ కేంద్రాలలో శనివారం గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా జిల్లా రీజనల్ జాయింట్ డైరెక్టర్ జి.చిన్మయి దేవి విజిట్ చేశారు. అందులో భాగంగా 28వార్డు పెదకోమటి పేట, యాతవీధి, రెడ్డిక వీధి, అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ పిల్లలకు సంబంధించి స్టాకు, ఫీడింగ్ రికార్డులు పరిశీలించారు. అలాగే గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ఐదు నుంచి అరేళ్ల నిండిన 19 మంది చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. అంతేకాకుండా తల్లులకు ప్రీస్కూల్ పై వారి పిల్లల భవిష్యత్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ బి.సత్యవతి, సూపర్‌వైజర్ ఎస్.భారతి, అంగన్వాడీలు కలప్పన, భారతి, బుల్లి, ఆయాలు పాల్గొన్నారు.

## స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి...

కురుపాం, జూన్ 15, ప్రభాతవార్త



రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత మొట్టమొదట మెగా డిఎసీన్సపై ముఖ్యమంత్రి సంతకం చేయడం సంతో షమని గిరిజన ప్రాంతంలో స్పెషల్ డిఎస్సీ నొటిఫికేషన్ ఇచ్చి జీవో నెంబర్ 3ని అమ ల్లోకి తీసుకురావాలని జిల్లా గిరిజన సం ఘం డిమాండ్ చేశారు. శనివారం కురుపాం రావాడ సెంట్లో ఉన్న బస్టాప్‌లో విలేకర్లతో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొలక అవినాష్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షుడు మండ రమణ మాట్లాడుతూ మెగా డిఎస్సీని స్వాగతిస్తున్నామని అదే సమయంలో ప్రత్యేక డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని జివో నెంబర్ 3ని వెంటనే అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతంలో ఉన్న ఉద్యోగాలు మొత్తం గిరిజనులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మొత్తం టీచర్ పోస్టులు 39 వేలు ఖాళీలు ఉన్నాయని మొత్తం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలపై మన్యం జిల్లా గిరిజన శాఖమంత్రి గుమ్మిడి సంధ్యారాణి, కురుపాం, పాలకొండ గిరిజన ఎమ్మెల్యే సభ్యులు దృష్టి సారించి పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ఎం.శ్రీనివాసరావు, సన్యాసి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు పాల్గొన్నారు.

## నేడు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రాక...!

విజయనగరం, జూన్ 15, ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్ర సూక్ష్మ, మధ్య, చిన్న తరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్నారై సాధికారిత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈనెల 16వ తేదీ ఆదివారం జిల్లాకు రానున్నారు. మంత్రి పదవి చేపట్టిన తర్వాత తొలిసారిగా జిల్లాకు వస్తున్న ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. మంత్రి శ్రీనివాస్ ఆదివారం ఉదయం పది గంటలకు జిల్లా కేంద్రమైన విజయనగరం చేరుకుంటారు. ముందుగా శ్రీ పైడితల్లి ఆలయానికి వెళ్ళి అమ్మవారిని దర్శించుకుంటారు. పదిన్నర గంటలకు టీడీపీ కార్యాలయంలో జరిగే పాత్రి కేయుల సమా వేశంలో పాల్గొంటారు. ఆ తర్వాత ఆయన తన స్వస్థలమైన గంట్యాడకు వెళ్ళి అక్కడ జరిగే స్థానిక కార్యక్ర మాల్లో పాల్గొంటారు. అక్కడి నుంచి నియోజకవర్గ కేంద్రమైన గజపతినగరం వెళ్ళి అక్కడ జరిగే స్థానిక కార్యక్ర మాల్లో పాల్గొంటారు. అనంతరం తన స్వగృహానికి చేరుకుని మధ్యాహ్నం మూడున్నర గంటల నుంచి జిల్లా పరి షత్ అతిథి గృహంలో సందర్శకులను కలుస్తారు. ఆదివారం రాత్రి ఆయన విజయనగరంలోనే బస చేస్తారు.

## స్పందన పేరు మార్పు...!

విజయనగరం, జూన్ 15, ప్రభాతవార్త ప్రతినిధి

ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ప్రతీ సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమం పేరు మారింది. ఇక నుంచి ఈ కార్యక్రమాన్ని పబ్లిక్ రెడ్రెసెల్ సిస్టమ్‌గా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ నాగలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న బాబు...!

విజయనగరం, జూన్ 15, ప్రభాతవార్త ప్రతినిధి



ఎన్నికల హామీలపై తొలి సంతకాలతో చంద్రబాబు నాయుడి పాలన ప్రారంభమైందని టీడీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. ఏటా డీఎస్సీతో పాటు జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీ ఇచ్చి ఒక పోస్ట్ కూడా ఇవ్వకుండా జగన్ రెడ్డి యువతను మోసం చేశారని నాగార్జున ఆక్షేపించారు.

## ఎమ్మెల్యే తోయక జగదీశ్వరికి శుభాకాంక్షల వెల్లువ

గరుగుబిల్లి, జూన్ 15, ప్రభాతవార్త ప్రతినిధి



ఎమ్మెల్యే తోయక జగదీశ్వరికి తోటపల్లి టెంపుల్ డెవలప్‌మెంటు సేవా ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ధనుం జయరరావు, ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ డి.పారి నాయుడులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మాట్లాడుతూ దేవ స్థానానికి నావంత సహయ సహకారాలు అంది స్తానన్నారు. అభివృద్ధిలో నేను బాగస్వాములు అవు తానన్నారు. ఈ కార్యక్రమంలో టి.దుర్గారావు, కన్వీనర్ శ్రీరామచంద్రమూర్తి, అన్న ప్రసాద్, కమిటీ అధ్యఓఉడు ఎం.ప్రకాష్, కార్యదర్శి రామచంద్రమూర్తి, కోశాధికారి ఎం.పకీరునాయుడు, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజల ప్రభుత్వం ఏర్పడింది : చింత రామకృష్ణ

రామభద్రపురం, జూన్ 15, ప్రభాతవార్త ప్రతినిధి



చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రంలో ప్రజల ప్రభుత్వం ఏర్పడిందని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. శనివారం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రజల ఆస్తులను కబ్జా చేయాలని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం భూ యాజమాన్యం చట్టాన్ని తీసుకొచ్చారని ఆ చట్టాన్ని రద్దు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు దిక్కిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన వెంటనే ఐదు సంతకాలు చేశారని ఈ కార్యక్రమంలో ఒకటి మెగా డిఎస్సీ సంతకం, రెండ వది ల్యాండ్ టైట్లింగ్ రద్దుపై సంతకం, మూడు సంతకం పెన్షన్, అన్నక్యాంటీన్ నాలుగు, స్కిల్ శాన్సర్ ఐదవ సంతకం చేసి చరిత్ర తిరగ రాశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తారాపురం సర్పంచ్ ప్రతినిధి బెవర సీతారాం, తెలుగుదేశం సీనియర్ నాయకులు కనిమెరక వెంకట్‌నాయుడు, నారాయణస్వామి పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

మక్కువ, జూన్ 15, ప్రభాతవార్త ప్రతినిధి



మండలంలోని వెంకట భైరిపురం గ్రామానికి చెందిన మరడ ఈశ్వరరావు (37)కు పది సంవత్సరాల క్రితం వివాహమైంది. ఈయన తాగుడుకు బానిసై భార్య పిల్లలను పట్టించుకోకుండా తాగేందుకు డబ్బులు ఇవ్వమని, ఇవ్వకపోతే చనిపోతానని కుటుంబీకులను బెదిరించేవాడు. ఈ నెల 8వ తేదీన ఉదయం తాగేందుకు డబ్బులు అడుగుగా డబ్బులు ఇవ్వకపోతే చనిపోతానని బెదిరించాడు. దీంతో మృతుడు గడ్డి మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్ళిగా, మృతుడిని మక్కువ పిహెచ్‌సికి తరలించగా మెరుగైన చికిత్స కోసం శ్రీకాకుళం జమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మక్కువ పోలీసులు తెలిపారు. తన భార్య కృష్ణవేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

16-6pg10exHNWMJQEBR.qxd:16-6pg10exHNWMJQEBR.qxd 1/1/02 6:29 AM Page 1



# హోరా హోరీ పోరులో దక్షిణాఫ్రికా హ్యాట్రిక్

## ఆఖరి బంతితో నేపాల్‌పై గెలుపు



**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచ కప్ లీగ్ మ్యాచ్‌లో నేపాల్ జట్టు దక్షిణాఫ్రికాకు చెమటలు పట్టించింది. ఆఖరి బంతి వరకూ నరాలు తెగే ఉత్కంఠ రేపి చివరకు ఒక్క పరుగు తేడాతో దక్షిణాఫ్రికా చేతిలో ఓటమి పాలైంది. అయితే నువ్వా నేనా అన్నట్లుగా పటిష్ట ప్రొటీస్ జట్టుతో విజయం కోసం నేపాల్ జట్టు పోరాటంచేయడం క్రికెట్‌అభిమానుల మనసు గెలుచుకోవడం విశేషం. సెయింట్ విన్సెంట్ వేదికగా శనివారం దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన నేపాల్ తొలుత బౌలింగ్ చేసింది. స్పిన్నర్ కుశాల్ భుర్తేల్ (4/19), పేసర్ దీపేంద్ర సింగ్ (3/21) సంచలన ప్రదర్శన కనపరిచారు. అద్భుత స్పెల్స్‌తో దక్షిణాఫ్రికాను 115 పరుగులకు కట్టడి చేశారు. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో ఓపెనర్ రీజా హెండ్రిక్స్ 49 బంతుల్లో 43 పరులు, 5 ఫోర్లు, ఒక సిక్స్‌తో టాప్ స్కోరర్‌గా నిలవగా, ట్రిస్టన్ స్టబ్స్ 18 బంతుల్లో 27 పరుగులు, 2 ఫోర్లు, ఒక సిక్స్‌తో నాటౌట్‌గా రాణించాడు. వీరితో పాటు, క్వింటెన్ డి కాక్ 11 బంతుల్లో 10 పరుగులు, అడెమ్ మర్క్రమ్ 22 బంతుల్లో 15 పరుగులు చేయగా, హెన్రిచ్ క్లాసిన్ 3 పరుగులు, డివిడ్ మిల్లర్ 7 పరుగులు చేయడంతో నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 115 పరుగులు చేసింది. ఇక లక్ష్య ఛేదనకు దిగిన నేపాల్‌ను దక్షిణాఫ్రికా స్పిన్నరన తబ్రేజ్ షంసీ ఆదిలోనే దెబ్బకొట్టినా, ఓపెనర్ ఆసిఫ్ షేక్ 49 బంతుల్లో 42 పరుగులతో పట్టుదలగా నిలబడ్డాడు. అతడికి తోడుగా అనిల్ సా 27 పరుగులతో జట్టు స్కోర్‌ను పెంచాడు. అయితే మిగిలిన బ్యాటర్ల నుండి వీరికి సహకారం అంద లేదు.

కుశాల్ భుర్తేల్ 21 బంతుల్లో 13 పరుగులు, ధీపేంద్ర సింగ్ 11 బంతుల్లోన 6 పరుగులు, గుల్షన్ జా 6బంతుల్లో 6పరుగులు, సోంపెల్ కామి 4 బంతుల్లో 8 పరుగులకే పరిమితం కావడంతో నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి నేపాల్ 114పరుగులు మాత్రమే చేయగలిగి విజయా నికి ఒక్క పరుగుదూరంలో నిలిచిపోయింది. ఇక నేపాల్ టాపార్డర్‌ను కుప్పకూల్చిన తబ్రేజ్ షంసీ (4/19) ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలవగా, కెప్టెన్ ఐడెన్ మార్క్రమ్ ఒకవికెట్ తనఖాతాలో వేసుకున్నాడు.



## టి 20లో తొలిసారి న్యూజిలాండ్ గెలుపు

### 40 పరుగులకే ఉగాండా ఆలౌట్

**న్యూఢిల్లీ:** టి 20 వరల్డ్ కప్-2024, షెడ్యూల్ 9 టోర్నీలో ఎట్టకేలకు న్యూజిలాండ్ బోణీ కొట్టింది. ఉగండాను ఓడించి తొలి గెలుపు నమోదు చేసింది. టి20 హిస్టరీలోనే తొలి సారి కేవలం 40 పరుగులు చేసిన టీమ్‌గా ఉగండా నిలిచింది. ట్రినిడాడ్ వేదికగా శనివారం టాస్ గెలిచిన న్యూజిలాండ్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. పేసర్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ టీమ్ సౌతీ (3/4), ట్రెంట్ బౌల్డ్ (2/7), లాకీ ఫెర్గూసన్ (1/9), స్పిన్నర్లు మిచెల్ సాంట్నర్ (2/8), రచిన్ రవీంద్ర (2/9) ఆకాశమే హద్దుగా చెలరేగారు. దీంతో ఉగండా 18.4 ఓవర్లలో కేవలం 40 పరుగులే చేసి ఆలౌట్ అయింది. ఉగండా ఇన్నింగ్‌లో టాప్ స్కోర్ 11గా నమోదైంది. ఉగండా జట్టులో కెన్నెత్ వైశ్వా 18 బంతుల్లో 11 పరుగులు, 2 ఫోర్లు కొట్టగా, రోనాక్ పటేల్ 20 బంతుల్లో కేవలం 2 పరుగులు, రియాజెత్ అలీ షా 13 బంతుల్లో 2 పరుగులు, బ్రియాన్ మాసాబ 20 బంతుల్లో 3 పరుగులు, ఫ్రెడ్ అచెలమ్ 13 బంతుల్లో 9 పరుగులు, కాస్మస్ క్యావుటా 6 బంతుల్లో 1 పరుగు చేసి స్కోరు పెంచడంలో ఘోరంగా విఫలమయ్యారు. దీంతో ఉగండా 18.4 ఓవర్లలో కేవలం 40 పరుగులే చేసి ఆలౌట్ అయింది. ఇక అత్యంత స్వల్ప లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ 5.2 ఓవర్లలో పని పూర్తి చేసింది. ఓపెనర్ ఫిన్ అలెన్ 17 బంతుల్లో కేవలం 9 పరుగులే చేసి అవుట్ అయ్యాడు.

మరో ఓపెనర్ డెవాన్ కాన్వే 15 బంతుల్లో 22 పరుగులు, 4 ఫోర్లు చేయగా, రచిన్ రవీంద్ర 1 పరుగుతో కలిసి ఇరువురూ నాటౌట్‌తో అజేయంగా నిలిచి న్యూజిలాండ్ విజయాన్ని ఖరారు చేశాడు. ఫలితంగా వికెట్ నష్టానికి 41 పరుగులు చేసిన న్యూజిలాండ్ వరల్డ్ కప్-2024లో పాయింట్ల ఖాతాను తెరచింది. తదుపరి ఈ నెల 17వ తేదీన పపువా న్యూగినియాతో న్యూజిలాండ్ జట్టు తలపడనుంది. కాగా ఈ మెగా టోర్నీలో ఆఫ్ఘనిస్థాన్, వెస్టిండీస్, ఉగండా, పపువా న్యూగినియాతో కలిసి గ్రూప్ సిలో ఉన్న న్యూజిలాండ్ తొలి రెండు మ్యాచ్‌లలో పరాజయం పాలైంది. మొదట ఆఫ్ఘనిస్థాన్ చేతిలో 84 పరుగుల తేడాతో చిత్తుగా ఓడిన కేన్ విలియమ్సన్ నేతృత్వంలోని కివీస్ జట్టు, తదుపరి వెస్టిండీస్ చేతిలో 13 పరుగుల తేడాతోనూ పరాజయం పాలైంది. ఈ క్రమంలో న్యూజిలాండ్‌కు సూపర్-8 అవకాశాలు సంక్లిష్టమయ్యాయి. ఇదే సమయంలో ఆఫ్ఘనిస్థాన్, వెస్టిండీస్ వరుస విజయాలతో రాణించి సూపర్-8కు బెర్తును ఖరారు చేసుకోవడంతో న్యూజిలాండ్ కథ ముగిసి పోయింది. ఈక్రమంలో మిగిలిన రెండునామమాత్రపు మ్యాచ్‌లో విజయం సాధించాలనే పట్టుదలగాఉన్న న్యూజిలాండ్ తాజాగా శనివారంనాటి మ్యాచ్‌లో పసికూన ఉగండాపై ప్రతాపం చూపించింది.

## న్యూజిలాండ్‌కు షాక్ ఇచ్చిన స్టార్ పేసర్ ట్రెంట్



**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్ స్టార్ పేసర్ ట్రెంట్ బోల్ట్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న టి20 వరల్డ్ కప్ తన కెరీర్‌లో చివరిదని ప్రకటించాడు. ఉగండాపై అద్భుత బౌలింగ్‌తో ఆకట్టుకున్న ఈ లెఫ్టార్మ్ పేసర్ శని వారం జరిగిన మ్యాచ్ అనంతరం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తన నిర్ణయాన్ని అధికారికంగా తెలియచేశాడు. ఈ వరల్డ్ కప్‌లో న్యూజిలాండ్‌కు ఒక మ్యాచ్ మిగిలిఉంది. జూన్ 17న పపువా న్యూగునియాతో జరగనున్న ఈ మ్యాచ్‌లో బోల్ట్ ప్రపంచ కప్ కెరీర్‌లో చివరిదని స్పష్టం చేశాడు. కాగా వరల్డ్ కప్-2024లో కివీస్ జట్టు వరుసగా ఓడిపోతున్నా బోల్ట్ మాత్రం అద్భుత ప్రదర్శన చేస్తున్నాడు. ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ 7 వికెట్లు తీసి సత్తా చాటాడు. ఉగండాపై శనివారం జరిగిన మ్యాచ్‌లోనూ తొలి ఓవర్లోనే 2 వికెట్లు తీసి ప్రత్యర్థి జట్టు పతనాన్ని శాసించాడు. మొత్తం నాలుగు ఓవర్ల స్పెల్ వేసిన అతడు 7 పరుగులిచ్చి 2 వికెట్లు తీసుకున్నాడు. అంతకు ముందు వెస్టిండీస్‌పై జరిగిన మ్యాచ్‌లో 4 ఓవర్లలో 16 పరుగులిచ్చి 3 వికెట్లు తీసుకున్నాడు. ఇక 2011లో బోల్ట్ న్యూజిలాండ్ తరపున అరగేట్రం చేశాడు. దశాబ్ద కాలంగా కివీస్ జట్టులో కీలక బౌలర్‌గా రాణించాడు. కివీస్ తరపున తొలిసారి 2014లో 34 ఏళ్ల ఫాస్ట్ బౌలర్ వరల్డ్ కప్ ఎంట్రీ ఇచ్చాడు. ఇప్పటి వరకూ 5 టీ 20 వరల్డ్ కప్‌లో బోల్ట్ కివీస్ తరపున ఆడాడు. తన కెరీర్‌లో 60 టి 20 మ్యాచ్‌ల్లో 81 వికెట్లు పడగొట్టాడు.

## ఆస్ట్రేలియా ఓపెన్‌లో ముగిసిన భారత్ షట్లర్ల పోరాటం



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్ ఛాంపియన్ షిప్‌లో ఇండియన్ షట్లర్ల పోరాటం ముగిసింది. సిడ్నీలో జరిగిన మెన్స్ సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో ఐదో సీడ్ హెచ్‌ఎస్ ప్రణయ్ 19-21, 13-21తో రెండో సీడ్ జపాన్‌కు చెందిన కొడాయ్ నరోకా చేతిలో ఓడాడు. మరో మ్యాచ్‌లో సమీర్ వర్మ 12-21, 13-21తో చైనీస్ తైపీకి చెందిన లిన్ చున్ యి చేతిలో పరాజయం చెందాడు. ఇక విమెన్స్ సింగిల్స్‌లో ఆకర్షి కశ్యప్ 17-21, 12-21తో చైనీస్ తైపీకి చెందిన పాయ్ యు పో చేతిలో కంగుతిన్నది. మిక్స్‌డ్ డబుల్స్‌లో సుమిత్-సిక్కిరెడ్డి 12-21, 14-21తో చైనాకు చెందిన జెన్ బాంగ్-వీ యా జిన్ చేతిలో ఓడారు.

## క్వాలిఫైయింగ్‌లో భారత్ మహిళల ఆర్చరీకి నిరాశ

### ర్యాంకింగ్స్ ద్వారా పారిస్ ఒలింపిక్స్‌కు అవకాశం



**న్యూఢిల్లీ:** టాప్-4లో నిలిచి దర్జాగా పారిస్ ఒలింపిక్స్ క్రీడలకు అర్హత సాధించాలనుకున్న భారత్ మహిళల ఆర్చరీ జట్టుకు తీవ్ర నిరాశ ఎదురైంది. టర్కీలోని అంటాల్యాలో జరిగిన చివరి క్వాలిఫయింగ్ టోర్నీలో దీపిక కుమారి, అంకిత భక్త్, భజన్ కౌర్‌లతో కూడిన భారత్ మహిళల రికర్వ్ జట్టు రెండో రౌండ్‌లోనే వెనుదిరిగింది. భారత్ జట్టు 3-5 (51-51, 55-52, 53-54, 52-54)తో వెరోనికా, అనస్తాసియా, ఒలాలతో కూడిన ఉక్రెయిన్ జట్టు చేతిలో ఓటమి పాలయింది. ఈ డోర్నీలో సెమీ ఫైనల్‌కు చేరిన చైనా, చైనీస్ తైపీ, మలేసియా, బ్రిటన్ జట్టు ఒలింపిక్స్‌కు అర్హత సాధించాయి. క్వాలిఫయింగ్ టోర్నీలో ఓడినప్పటికీ భరత్ జట్టుకు వరల్డ్ ర్యాంకింగ్ ద్వారా పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత పొందే చివరి అవకాశం మిగిలింది. కాగా ప్రపంచ కప్ స్టేజ్-3 టోర్నీ ముగిశాక ఈ నెల 24న ప్రపంచ ర్యాంకింగ్స్ విడుదల కానున్నాయి. ఇప్పటికే ఒలింపిక్స్‌కు అర్హత పొందని రెండు ఉత్తమ ర్యాంక్ జట్టుకు పారిస్ బెర్త్‌లు ఖరారవుతాయి. ఇప్పటి వరకూ ఫ్రాన్స్, జర్మనీ, కొరియా, మెక్సికో, నెదర్లాండ్స్, అమెరికా, చైనా, మలేసియా, చైనీస్ తైపీ, బ్రిటన్ జట్లు పారిస్ ఒలింపిక్స్‌కు అర్హ సాధించాయి. చివరి రెండు బెర్త్‌లను వరల్డ్ ర్యాంకింగ్స్ ద్వారా ఖరారు చేస్తారు.

## వాణిజ్యం

## సెంట్రల్ బ్యాంకుకు రూ.1.45 కోట్ల జరిమానా

**న్యూఢిల్లీ, జూన్ 15:** దేశంలోని బ్యాంకింగ్ సంస్థల పనితీరులోని లోపాలను రిజర్వ్ బ్యాంకు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే ఉంది. తదనుగుణంగా క్రమశిక్షణా చర్యల్లో భాగంగా తాజాగా సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, సోనాలీ బ్యాంకులకు పెద్ద ఎదురు దెబ్బ తిన్నాయి. సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియాపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కఠిన చర్యలు తీసుకుంది. 'అప్పులు అండ్ అడ్వాన్సులు', 'కస్టమర్ ప్రొటెక్షన్'కు సంబంధించిన నిబంధనలు పాటించడంలో వైఫల్యం చెందినందుకు సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియాపై ఆర్‌బిఐ ఏకంగా రూ.1.45 కోట్లను జరిమానాగా విధించింది. చట్టపరమైన ఆర్‌బిఐ తనిఖీల్లో గుర్తించిన తప్పిదాలు నిజమేనిన రుజువయ్యాయి. ప్రభుత్వ రంగానికి చెందిన సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా సూచ నలను పాటించడంలో విఫల మైనందుకు దానిపై ఎందుకు జరిమానా విధించకూడదో వివ రించాలని కోరుతూ ఆర్‌బిఐ నోటీసు జారీచేసింది. బ్యాంకు ఇచ్చిన సమాధానాన్ని పరిశీ లించిన ఆర్‌బిఐ బ్యాంకుపై వచ్చిన ఆరోపణలు నిజమేనని తేల్చింది. ప్రభుత్వం నుంచి సబ్సిడీగా పొందిన మొత్తానికి బదులుగా బ్యాంకు ఒక కంపెనీకి వర్కింగ్ కేపిటల్ డిమాండ్ రుణాన్ని మంజూరు చేసింది. దీనితో పాటు, కొన్ని అనధికార ఎలక్ట్రానిక్ లావాదేవీల్లో బ్యాంకు ఖాతాదారుల ఖాతాల్లోకి చేరిన మొత్తాన్ని నిర్ణీత గడువులోగా జమ చేయలేకపోయినట్లు సెంట్రల్ బ్యాంకు గుర్తించింది. మరో ప్రకటనలో కెవైసి ఆదేశాలు, 2016 తో సహా కొన్ని నిబంధనలను పాటించనందుకు సోనాలి బ్యాంకు పిఎన్‌సిపై రూ.96.4 లక్షల జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. రెండు కేసుల్లో విధించిన జరిమానాలు రెగ్యులేటరీ సమ్మతి లోపాలపై ఆధారపడి ఉన్నాయని, సంస్థలు తమ కస్టమర్లతో కుదుర్చుకున్నది ఏదైనా లావాదేవీ లేదా ఒప్పందం చెల్లుబాటుపై తీర్పు ఇవ్వడానికి ఉద్దేశించినవి కాదని రిజర్వ్ బ్యాంకు పేర్కొంది.




## 'అప్పులు మేమే తీరుస్తాం':అంబుజా సిమెంట్స్

**ముంబై, జూన్ 15:** తెలుగురాష్ట్రాలకు చెందిన పెన్నా సిమెంట్‌కు ఉన్న రూ.3 వేల కోట్ల అప్పును తామే తీరుస్తామని అదానీ గ్రూప్ ఆధ్వర్యంలోని అంబుజా సిమెంట్స్ తెలిపింది. ఇటీవల పెన్నా సిమెంట్‌ను రూ.10,422 కోట్లతో కొనుగోలు చేయనున్నట్లు అంబుజా ప్రకటిం చింది. దాంతో కంపెనీ ఇతర సంస్థలకు బకాయిపడిన రుణాలను కూడా తీరుస్తామని అంబుజా సిమెంట్స్ హామీ ఇచ్చింది. పెన్నా సిమెంట్స్‌లోని 100 శాతం వాటాను అదానీగ్రూప్‌లో భాగంగా ఉన్న అంబుజా సిమెంట్స్ రూ.10,422 కోట్లకు కొనుగోలు చేస్తున్నట్లు ఇటీవల స్టాక్ ఎక్ఛేంజీలకు తెలియ చేసింది. మరో3-4నెలల్లో ఈ డీల్ పూర్త వుతుందని, ఆ తర్వాత పెన్నాకు ఉన్న రుణాన్ని చెల్లించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అంబుజా వద్ద ఇప్పటికే రూ.15,676 కోట్ల మిగులు నిల్వలున్నాయి. పెన్నా అప్పులను ఈ మిగులు నుంచి చెల్లించే అవకాశంఉందని మార్కెట్ వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. పెన్నా రుణంపై వడ్డీ వ్యయాలను తగ్గించడంతో పాటు, క్రెడిట్ రేటింగ్‌ను 'బిబిబి' నుంచి 'ఎఎ'గా మార్చేందుకు ఇది సహాయపడుతుందని అంబుజా అంచనా వేస్తుంది. సిమెంట్‌తో పాటు క్లింకర్, గ్రైండింగ్, ప్యాకేజింగ్, విద్యుత్ రంగాల్లో అదానీ గ్రూప్ విస్తరించింది. ప్రస్తుతం పెన్నా సిమెంట్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, రాజస్థాన్‌లో ఉన్న అయిదు సిమెంట్‌యూనిట్లతో కలిపి యేడాది కి 14 మిలియన్ టన్నుల సిమెంట్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. పెన్నా సిమెంట్ కొనుగోలుతో అదానీ గ్రూప్ దేశవ్యాప్త సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం 89 మిలియన్ టన్నుల సామర్థ్యానికి చేరింది. ఈ ఒప్పందం ద్వారా దక్షిణ భారత దేశంలో ప్రస్తుతం రెండు శాతంగా ఉన్న మార్కెట్ వాటా 8 శాతానికి చేరుకుంటుందని, ఇదే సమయంలో శ్రీలంకలో పెన్నా సిమెంట్‌కు ఉన్న స్థానిక అనుబంధ కంపెనీ ద్వారా ఆ దేశంలో కూడా అడుగు పెట్టే అవకాశం కలుగుతుందని అదానీ గ్రూప్ ఇటీవల విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.




## సరెండర్ విలువ పెంచిన ఐఆర్‌డిఎఐ..

**ముంబై, 15:** అనేక రివ్యూల తర్వాత ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎఐ) ఎట్టకేలకు జీవితవ బీమా పాలసీల సరెండర్ విలువపై కొత్త నిబంధనలను విడుదల చేసింది. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా డిసెంబర్ 2023 డ్రాఫ్ట్‌లో పాలసీదారులకు అధిక సరెండర్ విలువలను ప్రతిపాదించింది. పాలసీని సరెండర్ చేయడం అంటే టర్మ్ ముగిసేలోపు పాలసీని పూర్తిగా ఉపసంహరించుకోవడం లేదా రద్దుచేయడం, సరెండర్ చేసిన తర్వాత చెల్లించే సరెండర్ విలువ గ్యారెంటీడ్ సరెండర్ వాల్యూ లేదా స్పెషల్ సరెండర్ వాల్యూ కంటే ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం పాలసీదారులు తమ పాలసీలను టర్మ్‌లో ఎప్పుడైనా సరెండర్ చేయవచ్చు. రెండు సంవత్సరాల పూర్తి ప్రీమియంలు చెల్లించినట్లయితే, ఈ వ్యవధికి ముందు సరెండర్ చేయడం వల్ల ఎటువంటి వాపసు లేకుండా భారీ ఖర్చులు ఉంటాయి. ఒక పూర్తి సంవత్సరం ప్రీమియం అందిన మొదటి పాలసీ సంవత్సరం పూర్తయిన తర్వాత లెక్కించబడిన ఎస్ఎస్‌వి చెల్లించపడుతుంది అని పేర్కొంది. పాలసీదారులకు ఇది శుభవార్త అని చెప్పుకోవచ్చు. ప్రస్తుత నిబంధనల ప్రకారం బీమాదారులు అన్ని ఆకస్మిక పరిస్థితులు, చెల్లింపు-భవిష్యత్ ప్రయోజనాలు, ఆర్జిత/నిర్ధారిత ప్రయోజనాలపై, ఇప్పటికే ఏవైనా మనుగడ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని, చెల్లించిన మొత్తం ప్రస్తుత విలువకు ఎస్ఎస్‌వి కనీసం సమానంగా ఉండేలా చూసుకోవాలి. ఈ లెక్కల కోసం ఉపయోగించే వడ్డీరేటు 10 సంవత్సరం జి-సెకన్‌లతో పాటు 50 బేసిస్ పాయింట్‌ల స్ప్రెడ్‌లో ప్రస్తుత రాబడిని మించకూడదు.




## ఎటిఎం లావాదేవీలు మరింత భారం

**ముంబై, జూన్ 15:** ఏటిఎం లావాదేవీలు మరింత భారం కానున్నాయి. వినియోగదారులు నగదు లావాదేవీలపై త్వరలో అధిక చెల్లింపులు చేయాల్సి రావొచ్చు. దీనికి సంబంధించి కాన్ఫెడరేషన్ ఆఫ్ ఎటిఎం ఇండస్ట్రీ సెంట్రల్ బ్యాంకుతో పాటు ఎన్‌పిసిఐని సంప్రదించింది. నెలవారీ ఉచితంగా అనుమతించిన వాటిని మించి చేసే నగదు, నగదు రహిత ఏటిఎం లావాదేవీలపై ఛార్జీలు పెంచుకునేందుకు అవకాశమివ్వాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ)లను సిఎటిఎంఐ సంప్రదించినట్లు తెలుస్తోంది. ఇంటర్‌ఛేంజ్ ఫీజులు పెరిగిన నేపథ్యంలోనే సాధారణ ఖర్చులకుగానూ ఛార్జీలు పెంచుకునేందుకు అనుమతివ్వాలని కోరినట్లు సమాచారం. ప్రతి లావాదేవీకి ఎటిఎం విత్‌డ్రా రుసుమును గరిష్టంగా రూ.23కు పెంచాలని సిఎటిఎంఐ భావిస్తోంది. ఇదివరకు 2021లో ఇంటర్ ఛేంజ్ ఫీజును రూ.15 నుంచి రూ.17కి పెంచారు. ఈ ఛార్జీలు గరిష్ట పరిమితిని రూ.21గా నిర్ణయించారు. ప్రస్తుతం బ్యాంకులు సేవింగ్స్ ఖాతా వినియోగదారులకు మెట్రో నగరాల్లో ప్రతి నెల కనీసం ఐదు ఉచిత లావాదేవీలను అందిస్తున్నాయి. ఇతర బ్యాంకు ఏటిఎంలలో మూడు లావాదేవీలు ఉచితంగా ఉన్నాయి. ఒక కస్టమర్ ఉచిత లావాదేవీల నెలవారీ పరిమితి దాటితే బ్యాంకులు రుసుమును వసూలు చేస్తాయి. ఇప్పటి వరకు పరిమితి దాటిన తర్వాత చేసే ప్రతి లావాదేవీకి బ్యాంకు అదనంగా రూ.21 ఛార్జీని వసూలు చేస్తోంది.



## మాజీ ఉద్యోగులకు మస్క్ హెచ్చరిక!

**వాషింగ్టన్, జూన్ 15:** ప్రపంచ కుబేరుల్లో ఒకరైన ఎలాన్ మస్క్ తన నిర్ణయాలు, వ్యాఖ్యలతో వార్తల్లో నిలుస్తుంటారు. తాజాగా ఆయన ఎక్స్ మాజీ ఉద్యోగులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఉద్యో గుల్ని తొలగించిన సమయంలో చెల్లించాల్సిన దాని కంటే అధిక మొత్తం ఇచ్చామని, దానిని వారు వెంటనే తిరిగి ఇచ్చేయాలన్నారు. 2022లో సోషల్ మీడియా సంస్థ ట్విట్టర్‌ను ఎలాన్‌మస్క్ కొనుగోలు చేశారు. ఆ తర్వాత దాని పేరును ఎక్స్‌గా మార్చారు. అలాగే దాదాపు 80శాతం మంది సిబ్బందిని తొలగించారు. ఆ సమయంలో వారికి పరిహారం చెల్లించారు. అయితే ఆస్ట్రేలియాలోని కొందరు ఉద్యోగులకు చెల్లించాల్సిన దాని కంటే ఎక్కువ ముట్టిందని ఎక్స్ వెల్లడించింది. కరెన్సీ కన్వర్షన్, షేర్ల మదింపు సమయంలో జరిగిన పొరపాట్లు ఈ పరిస్థితికి దారితీశాయని తెలిపింది. వారు చెల్లించాల్సిన మొత్తం 1500 డాలర్ల నుంచి 70వేల డాలర్ల వరకు ఉండొచ్చని తెలుస్తోంది. అలాగే ఆరుగురు మాజీలకు లీగల్ నోటీసులు అందినట్లు వెల్లడించింది. కొద్దినెలల క్రితం ఈ పరిహారం విషయంలో ఆ సంస్థ మాజీ ఉన్నతోద్యోగులు తీవ్ర ఆరోపణలు చేసిన విషయం విదితమే. తమకు పెద్ద మొత్తంలో పరిహారం చెల్లించాల్సి ఉందని కోర్టులో దావావేశారు. తమబకాయిలను ఎగ్గొట్టడానికి మస్క్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సంస్థతో ఉన్న ఒప్పందం ప్రకారం, ఒకయేడాది వేతనంతో పాటు తమకిచ్చిన స్టాక్ అవార్డులకు విలువకట్టి ఇవ్వాల్సిఉందని పేర్కొన్న విషయం విదితమే.



## హ్యుండాయ్ రూ.25 వేల కోట్ల సమీకరణ

**సియోల్, జూన్ 15:** దక్షిణ కొరియాకు చెందిన ఆటో మొబైల్ దిగ్గజ సంస్థ హ్యుండాయ్ కీలక నిర్ణయం తీసుకుంది. తన భారత విభాగాన్ని పబ్లిక్ ఇష్యూకు తీసుకురానున్నట్లు ప్రకటించింది. భారత దేశంలోనే అతిపెద్ద ఐపిఒగా హ్యుండాయ్ అవతరించనుంది. ఇదిలా ఉండగా, సుమారు రెండు దశాబ్దాల తర్వాత స్టాక్ మార్కెట్లోకి వస్తున్న తొలి వాహన కంపెనీగా హ్యుండాయ్ నిలవనుంది. హ్యుండాయ్ తన భారత విభాగానికి సంబంధించి కనీసం రూ.25వేల కోట్ల సమీకరణ చేపట్టడమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. దీనికి సంబంధించి త్వరలోనే మార్కెట్ నియంత్రణాధికార సంస్థ సెబి వద్ద ముసాయిదా పత్రాలను దాఖలు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా జపాన్‌కు చెందిన ప్రముఖ వాహన దిగ్గజం మారుతి సుజుకి ఎక్ఛేంజీల్లో నమోదైన విషయం విదితమే. కాగా ఓలా ఎలక్ట్రిక్ ఐపిఒకు సెబి నుంచి ఈ వారం మొదట్లో అనుమతులు దక్కాయి. హ్యుండాయ్ ఐపిఒకి వెళ్లే ముందు విస్తరణను పెంచే ఉద్దేశంతో ఉంది. 2025 నాటికి హ్యుండాయ్ తన వార్షిక ఉత్పత్తిని 10 లక్షల యూనిట్లకు పెంచుతుందని కంపెనీ పేర్కొంది. ఎలక్ట్రిక్ వాహనాల తయారీపై కంపెనీ దృష్టిసారిస్తున్నట్లు తెలుస్తోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.